



# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 9 | సంచిక : 5 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | గురువారం 25 సెప్టెంబర్ 2025 | పేజీలు : 12 | వెల : 2/-




# ప్రతిపక్ష పాత్రలో అధికార పక్షం

- ప్రభుత్వంపై సొంత పార్టీ సభ్యులే ఆరోపణలు
- యూరియా కొరత, రోడ్ల దుస్థితిపై నిలదీసిన సభ్యులు
- అసెంబ్లీలో ప్రభుత్వాన్ని ఇరుకున పడేస్తున్న అధికార పార్టీ ఎమ్మెల్యేలు
- తనకే రక్షణ లేదంటున్న బీజేపీ ఎమ్మెల్యే
- కూటమిలో పార్టీల మధ్య సమన్వయ లోపం
- అసెంబ్లీ సమావేశాల సాక్షిగా ఒకరిపై ఒకరు ఆరోపణలు

**అమరావతి, విశ్వం వాయిస్, బ్యూరో చీఫ్ (షేక్ కాలీషావలి):**

ప్రతిపక్షం లేని అసెంబ్లీ అందవిహీనంగా కనిపిస్తోంది. ప్రతిపక్షాల ప్రశ్నలు, అధికార పక్షం వివరణలు.., ఆరోపణలు, ప్రత్యారోపణలు.. సవాళ్లు, ప్రతిసవాళ్లు, పోడియం ముట్టడిలు, వాకౌట్‌లు, మీడియా పాయింట్ వద్ద వివరణలు.. ఇలా అసెంబ్లీ సమావేశాలంటే ప్రజల్లో ప్రత్యేకమైన ఆసక్తి ఉండేది. వాదోపవాదనలతో, ఆధారాలతో కూడిన కౌంటర్లతో ఇరుకున పడేసే సందర్భాలు చూసి నాయకుల గొప్పతనాన్ని ప్రజలు తెలుసుకునేవారు. అసెంబ్లీ సమావేశాల్లో తమ వాక్చాతుర్యంతో ఎంతోమంది గొప్ప నాయకులుగా ఎదిగిన వారున్నారు. వారంటే ప్రజల్లో ప్రత్యేకమైన క్రేజ్ ఉండేది. కానీ ఏడాదిగా జరుగుతున్న ఏపీ అసెంబ్లీ సమావేశాలు చూస్తే నిస్తేజంగా కనిపిస్తున్నాయి. 164 మంది సభ్యుల బలం ఉన్న అధికారపక్షాన్ని చూసి తమకెలాగూ మైకు దొరకదని, దొరికినా చేసేదేమీ ఉండదని భావించి ఏకంగా సమావేశాలకే డుమ్మా కొట్టేసింది. కానీ కొందరు అధికార పార్టీ ఎమ్మెల్యేలే స్వపక్షంలో విపక్షంగా మారి మరీ మంత్రులపై (ప్రభుత్వంపై) ఆరోపణలు ఎక్కుపెడుతున్నారు. వాస్తవానికి ఇదొక మంచి పరిణామం. కానీ ప్రతిపక్ష వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆరోపణలనే అధికార పార్టీ ఎమ్మెల్యేలు సభలో ఏకరువు పెడుతుంటే ప్రభుత్వం ఇరుకున పడుతోంది. ఒకపక్క ప్రతిపక్ష వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ.. యూరియా బ్లాక్ మార్కెటింగ్, రాష్ట్రంలో ఘోరంగా ఉన్న రోడ్ల దుస్థితి, కూటమి నాయకుల అవినీతి తదితర అంశాలపై తీవ్రమైన ఆరోపణలు చేస్తున్న నేపథ్యంలో.. అధికార పార్టీ సభ్యుల నుంచి కూడా ఇంచుమించు అవే ఆరోపణలు రావడం ఆశ్చర్యకరంగా ఉంది. ఒకపక్క వైయస్సార్సీపీ ఆరోపణలను అవాస్తవాలని అధికార పార్టీ కొట్టిపారేస్తున్నప్పుడు వాటినే అధికార పార్టీ సభ్యులు కూడా చేయడం వల్ల కూటమి ప్రభుత్వం డిఫెన్స్‌లో పడిపోయింది. కొందరైతే ఇది దీన్ని టీడీపీ, జనసేన పార్టీల మధ్య అంతర్యుద్ధానికి సంకేతమని అభివర్ణిస్తున్నారు. జనసేన మంత్రులను ఉద్దేశించి ఎమ్మెల్యేలు బోండా ఉమ, గోరంట్ల - మిగతా 2లో





## ఉప్పాడ మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి కమిటీ

**అసెంబ్లీ సమావేశాల తర్వాత నేనే వెళ్లి చర్చిస్తా**

**ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ వెల్లడి**

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

'ఉప్పాడ మత్స్యకారుల సమస్యలు పరిష్కరించేందుకు అధికారులతో చర్చలు జరుపుతున్నాను. శాసనసభ సమావేశాలు జరుగుతున్నందున స్వయంగా వారితో చర్చించలేకపోతున్నాను. వారు ప్రస్తావిస్తున్న ప్రతి సమస్యకు పరిష్కారం వెదకాలని అధికారులను ఆదేశించాను. ఈ అంశాలపై ఓ కమిటీ ఏర్పాటు చేస్తాను' అని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 'మందుల పరిశ్రమల ప్రభావం మత్స్యకారుల ఉపాధిపై పడుతుందన్న వారి సమస్యలు నా దృష్టికి వచ్చాయి. వారి కుటుంబాల కష్టాలు అర్థం - మిగతా 2లో

# సినిమా చూపిస్తా

## డిజిటల్ బుక్‌తో ప్రతీకారం తీర్చుకుందాం

- చంద్రబాబు సర్కార్‌పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత
- కూటమి నేతలు, అధికారులు సప్త సముద్రాల అవతల ఉన్నా వదిలిపెట్టేది లేదు
- ప్రభుత్వంపై 15 నెలల్లోనే తీవ్ర అసంతృప్తి
- మేం అధికారంలోకి వస్తే పార్టీ క్యాడర్ ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు: జగన్
- వైసీపీ సమావేశంలో డిజిటల్ బుక్ ఆవిష్కరణ



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

డిసెంబర్ 15 నాటికి పార్టీ నిర్మాణం పూర్తి చేయాలని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు. బుధవారం.. వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల సమన్వయకర్తలు, పార్లమెంటు నియోజకవర్గాల పరిశీలకులు, జిల్లా పార్టీ అధ్యక్షులతో పాటు, పార్టీ రీజినల్ కో-ఆర్డినేటర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ ఏమన్నారంటే.. ఆయన మాటల్లోనే.. మామూలుగా ఏ ప్రభుత్వానికైనా ఐదేళ్ల పాలన చేయడానికి ప్రజలు అధికారం ఇస్తారు. ఎవరికేదైనా మినహాయింపు ఉంటుందంటే, ప్రజలకు మంచి పనులు చేసినందు వల్ల, మ్యానిఫెస్టోను పక్కాగా అమలు చేసినందువల్ల మనకు ఉంటుందనుకున్నాం. - మిగతా 2లో



## సింగిల్ మార్కెట్లపై ఆధారపడటం తగ్గించాలి

- "పెరుగుతున్న అనిశ్చితులు, ప్రపంచ పరిస్థితులు ఆందోళన కలిగిస్తున్న సమయంలో మనం సమావేశం అయ్యాం
- ముఖ్యంగా గ్లోబల్ సౌత్ దేశాలు అనేక సవాళ్లు ఎదుర్కొంటున్నాయి
- సింగిల్ మార్కెట్, ఒకే సరఫరాదారుపై ఆధారపడటం తగ్గించుకోవాలి
- భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ కీలక వ్యాఖ్యల

6

## భగ్గుమన్న లద్దాఖ్



- నలుగురి మృతి
- 70 మందికి పైగా గాయాలు
- లేహ్‌లో బీజేపీ ఆఫీసు దగ్ధం
- సెక్రటేరియట్ భవనానికి నిప్పు
- పోలీసులపై రాళ్లు రువ్విన ఆందోళనకారులు
- వాంగ్‌చుక్ నిరసన విరమణ
- ఆయన రెచ్చగొట్టడం వల్లే హింస.. కేంద్రం ఆరోపణ



# కొత్త టీచర్లు వచ్చేస్తున్నారు

- 15,941 మందికి నేడేనియామక పత్రాలు.. అమరావతి సభలో అందజేత
- కొత్త టీచర్లలో సగం మంది మహిళలు
- టాపర్లుగా నిలిచిన 16 మంది సహా.. 22 మందికి పత్రాలు ఇవ్వనున్న సీఎం
- తక్కినవారికి అందించనున్న అధికారులు.. పాల్గొననున్న పవన్ కల్యాణ్, లోకేశ్
- హాజరవనున్న ఎమ్మెల్యేలు, నేతలు... 34 వేల మంది కోసం ప్రాంగణం సిద్ధం
- 47 ఉద్యోగాలకు 10 నోటిఫికేషన్లు.. వేర్వేరు శాఖల్లో భర్తీకి ఏపీపీఎస్సీ రెడీ

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

టీచర్ ఉద్యోగం కోసం కళ్లు కాయలు కాసేలా ఎదురుచూసిన వారి కల నెరవేరే వేళయింది. 15,941 మంది ఉపాధ్యాయులుగా గురువారం నియామక పత్రాలు అందుకోబోతున్నారు. ఇటీవల మెగా డీఎస్సీ ఫలితాలు ప్రకటించిన ప్రభుత్వం.. ఎంపికైనవారందరికీ అమరావతిలో అపాయింట్‌మెంట్ ఆర్డర్లు అందజేయనుంది. అతిత్వరలోనే వీరంతా ప్రభుత్వ బడుల్లో ఉపాధ్యాయ వృత్తి చేపట్టబోతున్నారు. దీనికోసం అమరావతిలో సచివాలయం పక్కనే భారీగా ఏర్పాట్లు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ చేతుల మీదుగా నియామక పత్రాల పంపిణీ జరుగుతుంది. సబ్జెక్టుల వారీగా రాష్ట్రస్థాయిలో టాపర్లుగా నిలిచిన 16మంది సహా 22 మందికి నియామక పత్రాలు అందజేస్తారు. మిగిలిన వారికి అదే ప్రాంగణంలోఅధికారులు పత్రాలు ఇస్తారు. - మిగతా 2లో

## భారీగా మావోయిస్టుల లొంగుబాటు



- ఛత్తీస్‌గఢ్ దంతెవాడ జిల్లా ఎస్పి గౌరవ్ రాయ్ ఎదుట లొంగిపోయిన 71 మంది మావోయిస్టులు
- వీరిలో 50 మంది పురుషులు, 21 మంది మహిళలు
- అందులో 30 మందిపై రూ.64 లక్షల రివార్డు

6

# సినిమా చూపిస్తా

-మొదటిపేజీ తరువాయి

ఆ దిశలో మార్పు ఉంటుందని కూడా ఆశించాం. కానీ, మనకే పరిస్థితి ఆ రేంజ్‌లో రివర్స్ అయినప్పుడు, చంద్రబాబు మాదిరిగా మోసాలు చేస్తూ, అబద్ధాలు చెబుతున్న వ్యక్తికి తప్పనిసరిగా ప్రజలు బుద్ధి చెబుతారు. కాలం చాలా వేగంగా తిరుగుతోంది. ఈ ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు. మామూలుగా ఐదేళ్లు అంటే, చివరి ఏడాది ఎలక్షనీరింగ్ కింద తీసేస్తే నాలుగేళ్లు ఉంటుందనుకోవచ్చు. నాలుగేళ్లలో దాదాపు రెండేళ్లు పూర్తయ్యాయి. కళ్లు మూసితెరిచే లోగా మరో రెండేళ్లు పూర్తవుతాయి. ఇప్పటికే ఈ ప్రభుత్వం మీద ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత కనిపిస్తోంది. మామూలుగా రెండేళ్ల తర్వాత పరిపాలన ఎలా ఉందనేది చూస్తే ప్రజల్లో ఈ తరహా వ్యతిరేకత కనిపించేది. కానీ చంద్రబాబు ప్రభుత్వం మీద ఇప్పటికే తీవ్రమైన వ్యతిరేకత కనిపిస్తోంది. ఇది ప్రతి ఇంట్లోనూ, ప్రతి గ్రామంలోనూ కనిపిస్తున్న విషయమే.

**సంపద ఎవరికి సృష్టిస్తున్నారు?:**

ఈ పెద్దమనిషి ఎన్నికలప్పుడు ఏం చెప్పి వచ్చాడు? వచ్చాక ఏం చేస్తున్నాడు? అనేది చూస్తే, ఈ మనిషి అప్పట్లో పదే పదే చెప్పిన మాటలు.. సంపద సృష్టిస్తానని చెప్పడం. ఇంకా సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ మాత్రమే కాదు, జగన్ చేసినవన్నీ కూడా చేస్తూ.. ఇంకా ఎక్కువే ఇస్తానన్నాడు. ఎన్నికలప్పుడు ప్రతి మీటింగ్‌లో అదే చెప్పాడు. కానీ, ఈ పెద్దమనిషి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఈరోజు పరిస్థితి ఏంటని చూస్తే.. సంపద సృష్టించడం అంటే, కేవలం తనకు, తన మనుషులకే సంపద సృష్టించడం అని. అదే తేటతెల్లం అయింది. అసలు రాష్ట్రానికి సంపద సృష్టించడం దేవుడెరుగు.. స్కామ్‌లు చేస్తూ ఉన్న సంపద ఆవిరి చేస్తున్న పరిస్థితి. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ ఇస్తానన్న పెద్ద మనిషి వాటి సంగతి దేవుడెరుగు.. అంతకు ముందు మన ప్రభుత్వంలో అమలు చేసిన స్కీములు కూడా పూర్తిగా రద్దయ్యి పోయి, సూపర్ సిక్స్ సూపర్ సెవెన్ పూర్తిగా గాలికెగిరిపోయిన పరిస్థితి స్పష్టంగా కనిపిస్తోంది.

**ప్రభుత్వం అనేది ఎలా ఉండాలి?:**

ఒక ప్రభుత్వం నడుస్తూ ఉందంటే ఎవరైనా ఏమేం ఆశిస్తారు? ఆ ప్రభుత్వ కనీస బాధ్యతలు ఏవి అంటే.. ఆ ప్రభుత్వం విద్యాపరంగా మంచి విద్యావ్యవస్థను ఇస్తుందని అనుకుంటాం. వైద్యపరంగా ప్రతి పేదవాడికి మంచి చేస్తుందని, ఒక మంచి వైద్య వ్యవస్థ రాష్ట్రంలో ఉంటుందని అనుకుంటాం. రైతుకు అండగా, దండగా ఉంటుందనుకుంటాం. అలాగే ఒక ప్రభుత్వం ఏర్పడితే లా అండ్ ఆర్డర్ బ్రహ్మాండంగా పని చేయాలని, అది కూడా ఎలాంటి వివక్ష లేకుండా కొనసాగాలని, అలాంటి పరిస్థితి ప్రభుత్వంలో ఉంటుందని ఎవరైనా ఆశిస్తారు. ఓట్లు వేసినప్పుడు ఎవరైనా ఇవన్నీ కోరుకుంటారు. కానీ ఇప్పుడు విద్య, వైద్యం, వ్యవసాయం, లా అండ్ ఆర్డర్.. ఇలా ఏది తీసుకున్నా, కనిపించేది తిరోగమనమే.

**'ఈ ప్రభుత్వం మాకొద్దు బాబోయ్'..!:**

ఇప్పుడు రాష్ట్రంలో పరిస్థితులు ఎలా ఉన్నాయంటే ఏ విద్యార్థిని కదిలించినా, ఏ నిరుద్యోగిని కదలించినా, ఏ యువకుడిని కదిలించినా, ఏ మహిళను కదిలించినా చివరికి ఏ ప్రభుత్వ ఉద్యోగిని కదిలించినా కూడా ఈ ప్రభుత్వం గురించి వారు చెప్పేది ఏమిటో తెలుసా?.. 'ఈ ప్రభుత్వం మాకొద్దు బాబోయ్' అని ప్రతి నోటా వినిపిస్తోంది. ఇది నిజంగా వాస్తవం. ఈరోజు రాష్ట్రంలో 16 నెలల కాలంలోనే ఇంత తక్కువ వ్యవధిలోనే ఇంతగా ప్రజల్లో వ్యతిరేకత మూటగట్టుకున్న పరిస్థితులు గతంలో మనం ఎప్పుడూ చూసుండం. కానీ ఇప్పుడు కనిపిస్తోంది.

**పథకాలు మాయమైపోయాయి:**

ఈమధ్య ఈ పెద్ద మనిషి ఒక అడ్వర్టైజ్‌మెంట్ ఇచ్చాడు. అనంతపురంలో విజయోత్సవ సభ అని పెట్టబోతున్నప్పుడు ఆ ప్రకటన ఇచ్చాడు. సూపర్‌సిక్స్ సూపర్‌హిట్ అంటూ అనంతపురంలో విజయోత్సవ సభ అని ఒకటి ఈ మధ్యే చేశారు. అప్పుడు ఇలా ఈ మాదిరిగా వాళ్ల పాంప్లెట్ పేపర్‌లో అడ్వర్టైజ్‌మెంట్ ఇచ్చారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అని హెడ్డింగ్ పెట్టారు. అప్పుడు మనం ఏమనుకుంటాం.. అందులో చెప్పినవన్నీ అమలు చేశామని అనుకుంటాం కదా?. కానీ ఆ అడ్వర్టైజ్‌మెంట్‌లో ఏముంది? అంతకు ముందు ఎన్నికలప్పుడు ఇచ్చిన అడ్వర్టైజ్‌మెంట్‌లో ఏముందో చూడాలంటూ.. (ఆ రెండు అడ్వర్కెటజ్‌మెంట్స్ పీపీటీలో చూపారు) రెండింటిలో తేడా చూస్తే.. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ అంశాలు మారిపోయాయి. ఎన్నికలప్పడు యువతకు నెలకు రూ.3 వేల నిరుద్యోగ భృతి అన్నారు. అది మొన్నటి అడ్వర్కెటజ్‌మెంట్‌లో కనిపించలేదు. అలాగే ఎన్నికలప్పుడు ప్రతి మహిళకు ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ.1500, ఏడాదికి రూ.18 వేలు ఇస్తామన్నారు. కానీ, తాజాగా ఇచ్చిన అడ్వర్కెటజ్‌మెంట్‌లో అవి కనిపించలేదు. ఇంకా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తామన్న హామీ కూడా కనిపించలేదు.

ఏ స్థాయిలో వీరి మోసం ఉందంటే, వీరు చెప్పే అబద్ధాలు ఎలా ఉన్నాయంటే.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు 16 నెలల తర్వాత కూడా అమలు చేయకపోయినా, సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ చేసేశామంటూ.. వాటికి సంబంధించి ఎన్నికల ముందు ఇచ్చిన అడ్వర్టైజ్‌మెంట్స్‌లోని అంశాలను మార్చివేశారు. బలవంతపు విజయోత్సవాలు జరిపించేసి.. అన్నీ చేసేశాం అంటూ గోబెల్స్ ప్రచారం చేశారు. బహుశా ఈ స్థాయిలో మోసం చేసే వారు ప్రపంచ చరిత్రలో చాలా తక్కువగా ఉంటారేమో?. ఇంకా చెప్పాలంటే ఇలాంటోడు ప్రపంచ చరిత్రలో మరొకరు ఉండరు.

**ఇంటింటికీ బాండ్లు. సంతకాలతో ప్రతిజ్ఞలు:**

సూపర్‌సిక్స్, సూపర్‌సెవెన్ అంటూ, నిరుద్యోగులకు నెలకు రూ.3 వేల భృతి చొప్పున ఏడాదికి రూ.36 వేలు ఇస్తామని ప్రతి ఇంటికీ బాండ్లు పంపించారు. అవి ఎలా ఉన్నాయంటే.. బాండ్లకు సంబంధించి ప్రతి ఫోన్‌కు ఓటీపీ వస్తుంది. దాన్ని ఎంటర్ చేస్తే అది ఓపెన్ అవుతుంది. అందులో మీకు ఆడబిడ్డ నిధి కింద ఇంత, తల్లికి వందనం కింద ఇంత, అన్నదాత సుఖీభవ కింద రూ.20 వేలు, యువగళం (నిరుద్యోగ భృతి) కింద నెలకు రూ.3 వేలు, ఏడాదికి రూ.36 వేల చొప్పున.. ఆ కుటుంబానికి ఏటా ఎంత మొత్తం ఎంత మొత్తం ఇస్తామంటూ బాండ్లు ఇచ్చారు.

**ఇంకా సంతకాలతో పంపించిన ప్రతిజ్ఞా పత్రంలో ఏమన్నారంటే..**

'చంద్రబాబునాయుడు అనే నేను అధికారంలోకి వచ్చాక, భవిష్యత్ గ్యారెంటీలోని హామీలను మన రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయిన తర్వాత త్రికరణ శుద్ధితో నెరవేరుస్తానని, ఎలాంటి వివక్ష లేకుండా, నిబంధనలు విధించకుండా అమలు చేయడంతో పాటు, మన రాష్ట్ర అభివృద్ధికి పునరంకితమవుతానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. 2024, జూన్ నుంచి ఈ మొత్తం మీ అకౌంట్‌లో జమ చేయబడుతుంది'.. అంటూ చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ ఫోటోలు, వారి సంతకాలతో కూడిన ప్రతిజ్ఞా పత్రాలు ఇంటింటికీ పంపించారు. ఇంకా ఏకంగా చెక్కు రాసినట్టుగా రాసేయడం.. 'ఇదిగో అమ్మ మీ ఇంట్లో ఇద్దరున్నారు. మీ ఇంట్లో ఒక చదువుకున్న పిల్లాడు ఉన్నాడు. వాడికి నిరుద్యోగ భృతి కింద ఏటా రూ.36 వేలు, మీ ఇంట్లో రైతు ఉన్నారు. ఆయనకు అన్నదాత సుఖీభవ కింద ఏటా రూ.20 వేలు, ఆడబిడ్డ నిధి కింద ఏటా రూ.18 వేలు ఇస్తామని చెప్పారు. రాష్ట్ర ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని త్రికరణ శుద్ధితో ప్రమాణం చేస్తున్నాం' అని చెప్పారు. ఇంకా 2024లో టీడీపీ, జనసేన సంయుక్త కూటమి అధికారంలోకి రావడంతోనే మేమిద్దరం భవిష్యత్ గ్యారెంటీలోని వాగ్ధానాలను అమలు చేయడంతో పాటు, మన రాష్ట్ర అభివృద్ధి, పురోగతికి పరస్పర సహకారంతో సమన్వయంతో పని చేస్తామంటూ బాండ్లు ఇచ్చారు.

**కానీ.. వాస్తవంగా ఏం చేశారు?:**

అలా బాండ్లు, ప్రతిజ్ఞా పత్రాలతో ప్రజలను నమ్మించిన వారి మోసాలు అధికారంలోకి వచ్చాక ఏ స్థాయిలో ఉన్నాయంటే, సూపర్ సిక్స్ సూపర్ సెవెన్‌లో ఉన్న హామీలు అమలు చేయలేదు. కొన్నింటిని ఏదైనా కొద్దో గొప్పో అమలు చేసినా, వాటిని కూడా అందరికీ ఇవ్వకుండా కొద్ది మందికి మాత్రమే ఇచ్చారు. అది కూడా ఎన్నికల్లో చెప్పినంత ఇవ్వలేదు.

పీఎం కిసాన్‌తో సంబంధం లేకుండా అన్నదాత సుఖీభవ కింద ఏటా రూ.20 వేలు ఇస్తామని ఎన్నికల ముందు చెప్పారు. ఆ తర్వాత పీఎం కిసాన్‌తో కలిపే రూ.20 వేలు ఇస్తామన్నారు. మొదటి ఏడాది ఎగుర కొట్టారు. ఆ తర్వాత రెండేళ్లకు కలిపి రూ.40 వేలు ఇవ్వాల్సి ఉండగా, ఈ పెద్దమనిషి ఇచ్చింది రూ.5 వేలు మాత్రమే. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు అన్నారు. రెండేళ్లకు కలిపి ఆరు సిలిండర్లకు ఇచ్చింది ఒక్కటే. అది కూడా కొందరికి మాత్రమే ఇచ్చారు. రాష్ట్రంలో ఎక్కడికైనా బస్సు ప్రయాణం ఫ్రీ అన్నారు. కానీ అది కొన్ని బస్సులకే పరిమితం చేశారు.

మనం ఇచ్చిన అమ్మ ఒడి పేరు మార్చి తల్లికి వందనం అన్నారు. ఒక ఇంట్లో ఎంత మంది పిల్లలుంటే అందరికీ రూ.15 వేల చొప్పున ఇస్తామన్నారు. చివరికి 30 లక్షల మంది పిల్లలకు కట్ చేశారు. రూ.15 వేలు ఇస్తానన్నది కాస్తా రూ.13 వేలు చేశారు. అదీ పూర్తిగా ఇవ్వలేదు. కొందరికి రూ.10 వేలు, ఇంకొందరికి రూ.9 వేలు, మరి కొందరికి రూ.8 వేలు మాత్రమే ఇచ్చారు.

ఇలా ప్రతి అడుగులోనూ మోసం కనిపిస్తోంది. ప్రతి అడుగులోనూ అబద్ధమే కనిపిస్తోంది చంద్రబాబు నాయుడిగారి పాలనలో.

**రైతులకు అంతులేని కష్టాలు:**

ఈ పెద్ద మనిషి హయాంలో అన్ని వ్యవస్థలూ నీరుగారిపోయిన పరిస్థితి కనిపిస్తోంది. రైతులు ఎంత దారుణ పరిస్థితుల్లో ఉన్నారంటే, ఏ పంటకు గిట్టుబాటు ధర దక్కడం లేదు. యూరియా కోసం రైతులు క్యూలైన్లలో నిలబడాల్సిన పరిస్థితి. అయినా యూరియా దొరకని దుస్థితి. రైతన్నకు ఉచిత పంటల బీమా ఎగిరిపోయిన పరిస్థితి. కనీసం క్రాప్ ఇన్సూరెన్స్ డబ్బులు కూడా పోయిన సంవత్సరం ఈ ప్రభుత్వం కట్టలేదు. నేను అడుగుతా ఉన్నా. మనం ఉన్నప్పుడు గడిచిన ఐదేళ్లలో ఏనాడన్నా ఇలాంటి పరిస్థితి రైతు చూశాడా?. యూరియా దొరక లేదని ఏనాడన్నా ఐదేళ్లలో ఒక్కసారైనా రైతు క్యూలైన్లలో నిలబడిన పరిస్థితులు ఉన్నాయా? ఆశ్చర్యం కలిగించే విషయాలు ఇవన్నీ కూడా. యూరియా దొరక్క ఈరోజు రైతుల పరిస్థితి ఇంత దారుణంగా ఎందుకు ఉందంటే దళారీలతో ఈ ప్రభుత్వం చేతులు కలిపినందువల్లనే. దళారీలతో వీళ్లే చేతులు కలిపి ప్రైవేటుకి కోటా పెంచేశారు. ఆర్బీకేలను నిర్వీర్యం చేశారు. ఈ%–%క్రాప్ అనేది కనపడకుండా పోయింది. ఇక పనిలో పని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (ప్యాక్స్)కు వచ్చే సరుకును వీళ్ల కార్యకర్తలు ఎత్తడం మొదలుపెట్టారు. ఇంకా ఆర్బీకేలు లేవు. ఈ%–%క్రాప్ లేదు. మరోవైపు ప్రైవేటుకి యూరియా కోటా పెంచేశారు. దాంతో మార్కెట్‌లో యూరియా లేదు. వాళ్లు బ్లాక్ చేసేశారు. రేట్లు పెంచేశారు. రూ.266 ఉండే యూరియా బస్తాకు మరో రూ.200 ఎక్కువ ఇస్తే తప్ప యూరియా దొరకని పరిస్థితిలో ఇప్పుడు రైతుల బతుకులు దిగజారిన పరిస్థితి కనిపిస్తోంది.

**అదే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో..:**

మన ప్రభుత్వంలో ప్రతి పంటకు గిట్టుబాటు ధరలు రావడమే కాకుండా, రైతుకు ఆర్బీకేల ద్వారా, ఈ%–%క్రాప్ ద్వారా మద్దతు ధర కన్నా రూపాయి తక్కువ ఇచ్చిన పరిస్థితి ఎక్కడా లేదు. గరిష్ట చిల్లర ధర (ఎమ్మెస్పీ) కన్నా ఎక్కువ ఇచ్చాం. ఇంకా జీఎల్టీ (గన్నీ బ్యాగ్స్, లేబర్, ట్రాన్స్‌ఫోర్టేషన్) కింద అదనంగా ఎకరాకు దాదాపు రూ.10 వేలు ఇచ్చిన పరిస్థితులు మన ప్రభుత్వంలో కనిపించాయి.

**ఈ ధాన్యం ప్రజలు తినరట! అందుకే గిట్టుబాటు ధర రావడం లేదట!:**

కానీ, ఈరోజు చంద్రబాబునాయుడు వచ్చేసరికి పరిస్థితి మారింది. ధాన్యానికి ఎందుకు గిట్టుబాటు ధరలు దొరకడం లేదు అని అడిగితే, ఈ ప్రభుత్వం ఏం చేస్తా ఉందని అడిగితే ఈ పెద్దమనిషి చంద్రబాబునాయుడు అంటాడు రైతులు పండించిన ధాన్యం తినే పరిస్థితుల్లో ప్రజలు లేరని ఆయన ఇప్పుడు చెప్తాడు. ఈ ధాన్యమంతా కూడా ఇథనాల్ (లిక్కర్‌లో వినియోగించే) తయారు చేసే దానికి వాడతారని ఈయన అంటున్నాడు. అంటే దానర్థం ఏంటి. రాబోయే రోజుల్లో కూడా ధాన్యం సేకరణలో నా విధానం ఇదేనని చెబుతున్నట్టేగా. ధాన్యం పండించిన రైతుకి ఇంకెప్పుడూ గిట్టుబాటు ధర రాదు. మీరంతా పండించడం మానేయండి అని చెబుతున్నాడు.

పోనీ ధాన్యం పరిస్థితి గురించి ఇలా చెబుతున్నాడనే అనుకుందాం. ఆయనొచ్చాక రైతు పండించిన ఏ పంటకు గిట్టుబాటు ధర వచ్చింది చంద్రబాబూ అని అడుగుతూ ఉన్నా. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక రైతు పండించిన ఏ పంటకైనా గిట్టుబాటు ధర ఉందా అని అడుగుతున్నా. కందులు, మినుములు, పెసలు, సజ్జలు, మిర్చి, పొగాకు, ఉల్లి, అరటి, టమాటో, కోకో, చీనీ, మామిడి.. ఇలా ఏ పంట తీసుకున్నా కూడా ఏ ఒక్క పంటకైనా ఈరోజు గిట్టుబాటు ధర లభిస్తోందా? అని అడుగుతున్నా. ఏ పంటకూ కనీస ధర రావడం లేదు. కారణం.. దగ్గరుండి ఆర్బీకే వ్యవస్థను నిర్వీర్యం చేసి, ఈ%–%క్రాప్‌ను నిర్వీర్యం చేయడమే.

**నాడు రూ.7 వేల కోట్లతో కొనుగోలు:**

నాడు మన ప్రభుత్వం సీఎం%–%యాప్ ఏర్పాటు చేసి ఆర్బీకే స్థాయిలో మనం జాయింట్ కలెక్టర్లను, మార్క్‌ఫెడ్ జాయింట్ ఎండీకి ప్రొక్యూర్‌మెంట్ బాధ్యతలు అప్పగించి, ఆర్బీకేల్లో పోస్టర్లు పెట్టి ఫలాన పంటకు ఈ రేటుకు అమ్మే పరిస్థితి ఉంటే వెంటనే మనకు నోటిఫికేషన్ వస్తుంది. మన ప్రభుత్వంలో ఎప్పటికప్పుడు జోక్యం చేసుకుంటూ రూ.7,800 కోట్లు ఖర్చు చేసి కొనుగోలులో కాంపిటీషన్ క్రియేట్ చేసి రైతులకు తోడుగా నిలిచాం. ఇలాంటి పరిస్థితులు ప్రస్తుతం లేకపోవడంతో రాష్ట్రంలో ఏ పంటకు కూడా ఇవాళ గిట్టుబాటు ధర రాని పరిస్థితి నెలకొంది.

## అమరావతిలో వైకాపా కుట్రలతో జరిగిన విధ్వంసాన్ని సరిచేస్తున్నాం

అమరావతి



రాజధాని నిర్మాణ పనుల్లో ప్రస్తుతం 10 వేల మంది కార్మికులు పని చేస్తున్నారని పురపాలక శాఖ మంత్రి నారాయణ తెలిపారు. భాజపా ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు శాసనభలో అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. అమరావతిలో సీఆర్డీఏ నుంచి 21 పనులు, ఏడీసీ నుంచి 64 పనులు జరుగుతున్నట్లు తెలిపారు. వైకాపా ప్రభుత్వం రాజధానిని నిర్వీర్యం చేసి మూడు ముక్కలాట ఆడిందని.. దీంతో అమరావతిలో అడవిలా పెరిగిన చెట్లను తొలగించేందుకు రూ.30 కోట్లు ఖర్చు పెట్టాల్సి వచ్చిందన్నారు. రాజధానిలో ట్రంక్ రోడ్లు, లే అవుట్ రోడ్లు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, జడ్జీల బంగ్లాలు, అధికారులు, ఉద్యోగుల నివాసాల నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయన్నారు. మార్చి 31 నాటికి 3,500 ఫ్లాట్ల నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. 2019కి ముందు పనులు చేసిన కొందరు కాంట్రాక్టర్లకు బిల్లులు రాకపోవడంపై ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ప్రశ్నించారు. పెద్ద కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తున్న ప్రభుత్వం.. చిన్న కాంట్రాక్టర్ల విషయంలో తేడా ఎందుకు చూపుతోందని అడిగారు. గతంలో పనులు చేపట్టిన కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపును పరిశీలిస్తున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు.

"అమరావతిలో వైకాపా కుట్రల వల్ల జరిగిన విధ్వంసాన్ని సరిచేస్తున్నాం. గతంలో పనులు చేసిన కొందరు కాంట్రాక్టర్లు ఇప్పుడు ముందుకు రాలేదు. మళ్లీ టెండర్లు పిలవాల్సి వచ్చింది. హడ్కో, ప్రపంచ బ్యాంకు ద్వారా రాజధాని నిర్మాణానికి రుణాలు తీసుకున్నాం. పనులు ప్రణాళికబద్ధంగా జరుగుతున్నాయి. పనులు పూర్తయ్యాక ప్రధానిని పిలిచి ప్రారంభోత్సవం చేస్తాం. ఆమదాలవలసలో అమృత్–2లో భాగంగా అక్రమాలు జరిగింది నిజమే. కట్ట నిర్మాణ పనులతో పాటు మరికొన్నింటి విషయంలో నిధుల దుర్వినియోగం జరిగింది. కమిటీ నివేదిక వచ్చింది.. దాని ప్రకారం చర్యలు తీసుకుంటాం." అని నారాయణ తెలిపారు

## ప్రతిపక్ష పాత్రలో అధికార పక్షం

-మొదటిపేజీ తరువాయి

బుచ్చయ్య చౌదరి చేసిన ఆరోపణలు తెలుగుదేశం పార్టీ సభ్యుల దెబ్బకి జనసేన ఇబ్బంది పడుతుందన్న సంకేతాలను పంపుతోందని చెబుతున్నారు.

**రోడ్లు వేయాలంటున్న జనసేన ఎమ్మెల్యే బొలిశెట్టి**

అసెంబ్లీ సమావేశాల సాక్షిగా కూటమి ప్రభుత్వ పరువును జనసేన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ తీసిపడేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక, రాష్ట్రమంతా రోడ్లు వేశామని, మరమ్మతులు చేశామని గొప్పలు చెప్పుకుంటున్న తరుణంలో ఆ ప్రచారమంతా ఉత్తుత్తిదే అన్నట్టుగా తాడేపల్లిగూడెం జనసేన ఎమ్మెల్యే బొలిశెట్టి తన అమాయకత్వంతో బయటపెట్టారు. అసెంబ్లీ సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా, సంక్షేమం అందిస్తున్నామన్నారు. అయితే మౌలిక సదుపాయాల్ని కూడా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై వుందన్నారు. రోడ్లను బాగు చేసుకోకపోతే ఇబ్బంది పడతామన్నారు. రోడ్లను వేయకపోతే ప్రజలు వ్యతిరేకమవుతారన్నారు. తన నియోజకవర్గానికి రూ.10 కోట్లు మంజూరు చేసినట్టు ఆయన సభలో చెప్పారు.

అయితే రోడ్డు వేయడానికి కాంట్రాక్టర్ ససేమిరా అంటున్నట్టు ఆయన వాపోయారు. పాత బిల్లులు ఇస్తేనే కొత్తగా రోడ్డు పనులు చేస్తామని, లేదంటే కుదరదని కాంట్రాక్టర్ తేల్చి చెప్పాడన్నారు. ఒత్తిడి చేస్తే ఆత్మహత్య చేసుకుంటామని హెచ్చరించే పరిస్థితిలో ఉన్నారని ఆయన అన్నారు. దయచేసిఎంతోకొంత బిల్లులు చేస్తే, రోడ్లు వేస్తే, బయట తిరిగే పరిస్థితి వుంటుందని ప్రభుత్వాన్ని ఆయన వేడుకోవడం గమనార్హం. ఇంటింటికి తిరిగే క్రమంలో%ఔ% మీరు రోడ్లు , డ్రైన్లు వేస్తారని ఓట్లు వేశామని, పాత పద్ధతిలోనే మీరున్నారని, సంక్షేమం వాళ్లు కూడా చేశారు కదా అనే ప్రశ్నలు ఎదురవుతున్నట్టు అసెంబ్లీ సాక్షిగా నిజాల్ని ఆయన బయట పెట్టారు. దీంతో కూటమి సభ్యులు నోరెళ్లబెట్టే పరిస్థితి.

**తనపై కుట్రలు చేస్తున్నారని బీజేపీ ఎమ్మెల్యే ఆవేదన**

కూటమి ఎమ్మెల్యే అయిన తనను కూటమికే చెందిన పొరుగు ఎమ్మెల్యే రాజకీయంగా దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నారంటూ ఎచ్చెర్ల బీజేపీ ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం శాసనసభలో జీరో అవర్ సందర్భంగా తన దుస్థితిని చెప్పుకునే అవకాశం దొరికిందన్నారు. వైయస్సార్‌సీపీ నాయకులతో ఎంతైనా పోరాటం చేయొచ్చు గానీ, సొంత కూటమికే చెందిన తనపక్క నియోజవర్గ ఎమ్మెల్యే కుట్రకు కొమ్ముకాస్తుంటే ఎమ్మెల్యేగా ఎవరికి చెప్పుకోవాలని సభలో ప్రశ్నించారు. 10 రోజులుగా తనపై తీవ్ర ఆరోపణలతో పత్రికలు, టీవీల్లో వార్తలు రాయిస్తూ తీవ్ర అవమానానికి గురి చేస్తున్నారని మండిపడ్డారు. 'గతంలో క్వారీలు తీసుకున్న వారికి రూ.కోట్లు జరిమానాలు విధించారు. కానీ మళ్లీ కాంట్రాక్టులు ఇస్తున్నారు. నా దగ్గర ఆధారాలతో సహా ఉన్నాయి. ప్రజా సమస్యలపై నా పని నేను చేస్తుంటే వ్యాపారాలు చేసుకోవడం కోసం నన్ను బలి చేయడం చాలా తప్పు' అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

**యూరియా కొరతపై ఎమ్మెల్యేలు రఘురామిరెడ్డి, బొజ్జల సుధీర్‌రెడ్డి**

గత నెలరోజులుగా రాష్ట్రంలో తీవ్రమైన యూరియా కొరత ఉందని, గ్రోమోర్ సెంటర్ల వద్ద భారీ క్యూలైన్లు దీనికి నిదర్శనమని వైయస్సార్సీపీ ఆరోపిస్తోంది. ఉదయం నుంచి సాయంత్రం వరకు క్యూ లైన్లలో నిలబడినా కనీసం ఒక బస్తా యూరియా కూడా దక్కడం లేదని చెబుతున్నారు. ఆధార్ కార్డుకి కాకుండా పొలం పాస్ బుక్ ఆధారంగా యూరియా పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. టీడీపీ నాయకులే దగ్గరుండి యూరియాను బ్లాక్ మార్కెట్‌కి తరలించి కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని, సీఎం చంద్రబాబు, మంత్రి అచ్చెన్నాయుడు నియోజకవర్గాల్లో కూడా ఈ కొరత ఉందని రైతులు క్యూలైన్లలో నిలబడిన ఫొటోలు చూపించి ప్రతిపక్ష నేత వైయస్ జగన్ ఆరోపించారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా తీవ్రస్థాయిలో మండిపడితే రైతులకు కూడా రాజకీయాలు అంటగడతారా అంటూ వైయస్సార్సీపీ కౌంటర్ ఇచ్చింది. అసలు యూరియా కొరతన్నదే లేకపోయినా వైయస్సార్సీపీ మాత్రం విషప్రచారం చేస్తుందని టీడీపీ చెబుతూ వస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో తెలుగుదేశం ఎమ్మెల్యేలు బొజ్జల సుధీర్ రెడ్డి యూరియా కొరత నిజమే కానీ త్వరలోనే స్టాకు తెప్పించి రైతులను ఆదుకున్నామని చెప్పారు. కాకపోతే కాంప్లెక్స్ ఎరువులు కొంటే కానీ యూరియా ఇవ్వకుండా వేధిస్తున్నారని చెప్పాడు. తన నియోజకవర్గం ప్రొద్దుటూరులో యూరియా దొరకడం లేదని, ఉదయం నుంచి సాయంత్రం వరకు క్యూలైన్లలో నిలబడినా ఫలితం ఉండటం లేదని సీనియర్ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి చెప్పారు. కేసీ కెనాల్ కింద నాట్లు వేసుకుని రైతులు యూరియా కోసం ఎదురుచూస్తుంటే ఒక్క బస్తా కూడా దొరకడం లేదని అసెంబ్లీ సాక్షిగా చెప్పడం కూటమి ప్రభుత్వాన్ని ఇరుకున పడేసింది. బ్లాక్ మార్కెట్లో ఎక్కువ ధరకు అమ్ముతూ రైతులను ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు.

**పవన్ అందుబాటులో ఉండడం లేదన్న బొండా ఉమ**

అసెంబ్లీలో టీడీపీ విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు ఝలక్ ఇచ్చారు. కూటమి ప్రభుత్వంలో కీలక భాగస్వామి అయిన జనసేన పార్టీ అధ్యక్షుడిపైనే అధికార పార్టీ ఎమ్మెల్యేనే సంచలన ఆరోపణలు చేయడంతో మీడియా, సోషల్ మీడియాల్లో ఆ ఎపిసోడ్ వైరల్ అవుతోంది. నిన్నఅసెంబ్లీలో బొండా ఉమ వ్యాఖ్యలతో ఒక్కసారిగా వేడి రాజుకుంది. పవన్ కల్యాణ్ ను ఉద్దేశించి బొండా ఉమా ఏమన్నారంటే.. "అసలు రాష్ట్రంలో కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) ఉందా? లేదా? అందులోని సభ్య కార్యదర్శి ఎక్కడా పనిచేస్తున్నట్లు కనిపించడం లేదు. ఏదైనా పనిమీద వెళితే డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేరు చెబుతున్నారు. ఆయన ఆఫీసు నుంచి చెప్పాలంటున్నారు. ఆయన్ను కలుద్దామంటే అందుబాటులో ఉండడంలేదన్నారు. పవన్ కలవట్లేదని పీసీబీ చైర్మన్ డైరెక్టుగా చెబుతున్నారు. పీసీబీ చైర్మన్ కృష్ణయ్య రాంకీ పరిశ్రమను పరిశీలించారు. విశాఖలో ఫార్మా కంపెనీలు వ్యర్థాలను సముద్రంలోకి వదులుతున్నాయి. సీఎం ఆదేశించినా పీసీబీ చర్యలు తీసుకోలేదు. పీసీబీ విజయవాడలో ఉన్నా కూడా పట్టించుకోవడం లేదు. డిప్యూటీ సీఎంను కోరుతున్నాం.. సీసీబీని కొంచెం పనిచేసే విధంగా మందలించాలి. ఏదైనా వినతిని చైర్మన్ వద్దకు తీసుకువెళితే ఇలాంటివి చాలామంది ఎమ్మెల్యేలు తెచ్చారని మాట్లాడుతున్నారు. అది సరికాదు.. పెద్ద పెద్ద చేపలను పట్టుకోండి. పెద్దలను ఎందుకు వదిలేశారు చెప్పండి." అని బొండా ఉమ వ్యాఖ్యలు చేశారు. పెద్దవాటిని వదిలేసి చిన్న చిన్న కంపెనీలకు వందల కారణాలు చూపుతూ ఎన్వోటీ ఒప్పుకోలేదని డిప్యూటీ సీఎం అంగీకరించలేదని వాళ్ల పేర్లు ఉపయోగిస్తున్నారంటూ ఆరోపించారు.

## ఉప్పాడ మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి కమిటీ

-మొదటిపేజీ తరువాయి

చేసుకోగలను. అందుకే కాలుష్య నియంత్రణ మండలి, పరిశ్రమలు, మత్స్యశాఖ, రెవెన్యూ ఉన్నతాధికారులతో సహా కాకినాడ జిల్లా కలెక్టర్‌తో ఓ కమిటీ ఏర్పాటు చేస్తాం. ఇందులో మత్స్యకార ప్రతినిధులకు, స్థానిక నాయకులకు చోటు కల్పిస్తాం' అని పవన్‌కల్యాణ్ వెల్లడించారు. ఈ కమిటీ జీవనోపాధి మెరుగుదల సహా తీర ప్రాంతాల్లో మౌలిక సౌకర్యాల కల్పన, నష్టపరిహారం మదింపుపై దృష్టి పెడుతుందన్నారు. వారి సిఫార్సులతో చర్యలు తీసుకుంటామని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. మరణించిన 18 మంది మత్స్యకారులకు చెందిన వారి కుటుంబాలకు బీమా చెల్లింపులు, దెబ్బతిన్న పడవలకు నష్టపరిహారం అందించే అంశాలపై అధికారులతో చర్చించినట్లు తెలిపారు. వీరి సమస్యలు ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్తానని, శాసనసభ సమావేశాల అనంతరం స్వయంగా వారితో సమావేశమవుతానని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ హామీ మేరకు ఉప్పాడలో మత్స్యకారులు రెండురోజులుగా చేపట్టిన నిరసనను బుధవారం సాయంత్రం తాత్కాలికంగా విరమించారు.

## కొత్త టీచర్లు వచ్చేస్తున్నారు

-మొదటిపేజీ తరువాయి

కొత్త టీచర్లు వారితోపాటు మరొక కుటుంబసభ్యుడిని తీసుకొచ్చే అవకాశం కల్పించారు. దీంతో మొత్తంగా 34వేల మంది సభా ప్రాంగణంలో ఉంటారు. టీచర్లకు జిల్లాలవారీగా వేర్వేరుగా గ్యాలరీలు ఏర్పాటుచేశారు. అక్కడే ఆ జిల్లా ఎమ్మెల్యేలు కూడా కూర్చునేలా ఏర్పాట్లు చేస్తున్నారు. రాయలసీమ వైపు నుంచి వచ్చేవారికి గుంటూరులో, ఉత్తరాంధ్ర వైపు నుంచి వచ్చేవారికి విజయవాడలో బస ఏర్పాటుచేశారు.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి

డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

గురువారం 25 సెప్టెంబర్ 2025




www.viswam voice.com

## ప్రజలకు ప్రాణాంతకంగా ఉన్న పేపర్ మిల్లును తక్షణమే మూసివేయాలి

- మిల్లు కాలుష్యం నుంచి నగర ప్రజలను కాపాడండి
- కాలుష్య కారక పేపర్ మిల్ ను తక్షణం తరలించాలి..
- కరపత్రం విడుదల చేసిన బర్రే ఆనంద్ కుమార్



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** కాలుష్య కారక పేపర్ మిల్ నుంచి రాజమండ్రిని రక్షించుకునేందుకు నగర పౌరులంతా కలిసి రావాలని, కదిలి రావాలని కోరుతూ "స్వతంత్ర జనతా పార్టీ (రిపబ్లిక్)" అధ్యక్షులు బర్రే ఆనంద్ కుమార్ కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛమైన నీరు తాగే హక్కు, స్వచ్ఛమైన గాలి పీల్చే హక్కు మనకు ఉందని తెలిపారు. కానీ ఆ హక్కులను కాలరాస్తూ క్యాన్సర్ వంటి రోగాలతో చావాలని నిర్దేశించే విధంగా రాజమండ్రి నగర నడిబొడ్డులో ఉన్న పేపర్ మిల్లును రాజమండ్రి నుంచి తరలించాలని ఐదు లక్షల మంది ప్రజల ప్రాణాలను సంరక్షించాలని పోరాడుదామని పిలుపునిచ్చారు. రెండు మూడు వేల ఉద్యోగాలు కల్పించబడ్డాయని ఆలోచిస్తున్నారే తప్ప ఐదు లక్షల మంది ప్రజల ప్రాణాలు హరించబడుతు న్నాయన్న విషయాన్ని ఈ నేతలు ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు. రాజమండ్రి ప్రజలకు ప్రాణాంతకంగా ఉన్న పేపర్ మిల్లును తక్షణమే మూసివేయాలని 2015 సంవత్సరంలోనే క్లోజర్ ఆర్డర్ ని విడుదల చేసిన నాటి కాలుష్య నియంత్రణ బోర్డు (%ూతీఐవతీ అశీ.617/ూఖాజదీ/ఖీ-ూ%/2015-2261) ఇప్పుడు ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు. ఈ నిర్ణయాన్ని చేస్తారు వెనక్కి తీసుకోవడానికి కారణమైన స్వార్థపూరిత ప్రజా ప్రతినిధులు ఎవరు ? అవినీతి అధికారులు ఎవరు అని నిలదీశారు. లక్షలాదిమంది ప్రజలకు అందించే తాగునీటి పంపిణీ కేంద్రానికి అత్యంత సమీపంలోనే గోదావరి నదిలోకి అత్యంత విషపూరిత వ్యర్థాలను వదులుతున్న పేపర్ మిల్లు చారిత్రాత్మక రాజమండ్రి నగరానికి కొత్తగా వచ్చేవారికి ప్రకృతి అందాలతో కన్నా దుర్వాసనలతో స్వాగతం పలుకుతున్నామని ప్రజలు గ్రహించాలన్నారు. ప్రమాదకర స్థాయిలో ఉన్న నీటి కాలుష్యం, వాయు కాలుష్యం వల్లనే రాజమండ్రిలో క్యాన్సర్ బాధితుల సంఖ్య విపరీతంగా పెరుగుతుందనీ ఆరోపించారు. కాలుష్య కారక పేపర్ మిల్ వ్యర్థ జలాలను గోదావరిలో కలపరాదని సముద్రంలో మాత్రమే కలపాలని ఆదేశిస్తూ కాలుష్య నియంత్రణ బోర్డు ఇచ్చిన ఆర్డర్ ను అమలు చేయకపోయినా, చర్యలు తీసుకోకుండా అడ్డుపడుతున్న ప్రజా ద్రోహులు ఎవరు ? (%ూతీఐవతీ అశీ. 617/ూఖాజదీ/ఖీ -ూ%/2015-2705) అనే ప్రశ్నలు కరపత్రం ద్వారా లేవనెత్తారు. "స్వతంత్ర జనతా పార్టీ (రిపబ్లిక్)" ప్రజలను చైతన్యవంతులను చేస్తూ ప్రజా పోరాటాలతోనే రాజమండ్రి రక్షించుకునే ప్రయత్నం చేయబోతుందని తెలిపారు. రాజ్యాంగబద్ధంగా ప్రాథమిక హక్కులలో భాగమైన జీవించే హక్కు కోసం చేసే ఈ పోరాటంలో రాజమండ్రి పౌరులంతా కదిలి రావాలని కలిసి రావాలని కోరుకుంటూ బర్రే ఆనంద్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాకి శాంతి స్వరూప్, పెంటపాటి రామకృష్ణ, విజయరాజు, ఇజ్జిన రాంబాబు పాల్గొన్నారు.

### రాజమండ్రిలో మొదలైన 'ఓజీ' హీట్

చిత్రాన్ని వీక్షించేందుకు తరలి వచ్చిన ప్రముఖులు

అనుశ్రీ థియేటర్ వద్ద అభిమానుల సందడి, తీన్మార్ మోత,బాణాసంచా వెలుగులు








**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** జనసేన అధినేత పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన 'ఓజీ' సినిమా సందడి రాజమండ్రిలో మొదలైంది. రాత్రి 9 గంటలకే అభిమానులు థియేటర్ల వద్ద కిక్కిరిసిపోయారు. తమ అభిమాన నటుడి చిత్రం విజయవంతం కావాలని పెద్దఎత్తున బాణసంచా కాల్చారు. నుదుటిపై 'ఓజీ' పేరు ఉన్న రిబ్బన్లు కట్టుకుని 'పవర్ స్టార్ జిందాబాద్' అంటూ నినాదాలు చేశారు. ఈ సందడితో అనుశ్రీ థియేటర్ పరిసరాలు పండగ వాతావరణాన్ని తలపించాయి.
జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నటించిన 'ఓజీ' సినిమాను వీక్షించడానికి ప్రముఖులు థియేటర్లకు తరలివచ్చారు. రాజమండ్రిలోని అనుశ్రీ థియేటర్కు నగర ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి,జనసేన రాజమండ్రి అర్బన్ ఇన్చార్జి అత్తి సత్యనారాయణ,తెదేపా శ్రేణులు,జనసేన నాయకులు,వీరమహిళలు భారీగా వచ్చారు. అభిమానుల సమక్షంలో సినిమా చూసేందుకు వారు రావడంతో ఫ్యాన్స్లో ఉత్సాహం మరింత పెరిగింది. అభిమానులకు ఆరాధ్య దైవమైన పవన్ కల్యాణ్ "%ూ+%" చిత్రం తూర్పుగోదావరి జిల్లాలోని 144 థియేటర్లలో రేపు హౌస్ ఫుల్ అయిపోయాయని జనసేన రాజమండ్రి అర్బన్ ఇన్చార్జ్ అత్తి సత్యనారాయణ అన్నారు. వరల్డ్ వైడ్ అన్ని థియేటర్లు ఫుల్ అయ్యాయన్నారు. చిత్రం నభూతో నా భవిష్యత్తు అన్నట్లు ఉండబోతుందని బుధవారం రాత్రి మీడియా కు చెప్పారు. మూడేళ్ళ నుండి ఈ సినిమా కోసం అభిమానులు ఎదురుచూ స్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన వీర మహిళలు,జనసేన నాయకులు, జన సైనికులు, పాల్గొన్నారు.

### కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన సిపిఓ ఎం మురళీకృష్ణ



**అమలాపురం, జిల్లా ప్రతినిధి విశ్వం వాయిస్ న్యూస్ సెప్టెంబర్ 24:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆర్థిక గణాంక శాఖ అధికారి కార్యాలయం (సిపిఓ) లో సహాయ సంచాలకులుగా పనిచేస్తున్న ఎం మురళీ కృష్ణ పదోన్నతి పొంది జిల్లా ఉపసంచాలకులు (సిపి ఓ)గా బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వారిని ఆయన చాంబర్ నందు మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అం దజేశారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ ఎం మురళీకృష్ణను అభి నందించి సమర్థ వంతంగా విధులు నిర్వ హిస్తూ శాఖ పరంగా జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకుని రావాలని అభిలాషించారు.

### ముమ్మిడివరం పోలీసు స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ రాహుల్ మీనా




**ముమ్మిడివరం విశ్వం వాయిస్ న్యూస్ సెప్టెంబర్ 24** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా బుధవారం నాడు ముమ్మిడివరం పోలీస్ స్టేషన్లో క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తూ పోలీస్ స్టేషన్ ను సందర్శిస్తూ సిబ్బందికి సూచనలు జారి చేస్తున్న జిల్లా ఎస్పి. శాంతి భద్రతల విషయంలో రాజిపడేది లేదని, సిబ్బంది అప్రమత్తతో విధులు నిర్వర్తించాలని, ముందస్తు సమాచారాన్ని సేకరించి ఎప్పటికప్పుడు తెలియజేయాలని ఆదేశాలు జారీచేయడమైనది.

## వర్ణ వ్యవస్థ ప్రక్షాళన కు వేసిన తొలి అడుగే " సత్యశోధక్ సమాజ్ "

నిమ్న జాతి ప్రజల రక్షణకు నిరంతరం పోరాటం చేసిన మహాత్మ పూలే..

సత్యశోధక్ సమాజ్ సంస్థ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వారోత్సవాలు

ఎంబీసి సంఘ అధ్యక్షులు యాట్ల ఆద్వర్యంలో కార్యక్రమాలు



**రామచంద్రపురం నియోజకవర్గం, ద్రాక్షారామ, విశ్వంవాయిస్ న్యూస్:** అగ్రవర్ణాల అహంకారం లో నలిగిపోతున్న, అణగారిన వర్గాలకు చెందిన ప్రజల పక్షాన న్యాయ పోరాటానికి నాంది పలుకుతూ, మనుషులంతా ఒక్కటేననే నినాదం తో, నాటి సంఘ సంస్కర్త, మహాత్మా జ్యోతిరావు పూలే 1873 సెప్టెంబర్ 24న ఏర్పాటు చేసిన సత్యశోధక్ సమాజ్ సంస్థ ఆవిర్భావ వేడుకలలో భాగంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, రామచంద్రపురం నియోజకవర్గం, ద్రాక్షారామంలో నియోజకవర్గ ఎం.బీ.సి సంఘ అధ్యక్షులు యాట్ల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వారోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా పి.డి.ఎస్.యు రాష్ట్ర సహకార కార్యదర్శి బి.సిద్ధూ, సీ.ఐ.టి.యు జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల బలరాం, ప్రజా సమస్యల పోరాట నాయకుడు ఎర్రంశెట్టి రామరాజు, బీఎస్పీ జిల్లా నాయకులు కొల్లపు కామేశ్వరరావు, వేమవరపు రాంబాబు లు పాల్గొన్నారు. తొలుత ద్రాక్షారామ మసీదు సెంటర్ లో ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే, ఆయన భార్య సావిత్రీబాయి పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగాఎం.బీ.సి సంఘ అధ్యక్షులు యాట్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ మహిళలకు విద్య, సాంఘిక హక్కులు కల్పించడం కోసం మహాత్మా జ్యోతిరావు పూలే కుల వ్యవస్థకు వ్యతిరేకంగా సత్యశోధక్ సమాజ్ సంస్థను స్థాపించారని దానికి గానూ సెప్టెంబర్ 24 నుండి 30 వరకూ వారోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. సత్యశోధక్ సమాజ్ సంస్థ ను స్థాపించి నేటికి 152 సంవత్సరాలు గడిచాయని మహనీయులు ఆశయాలను ముందుకు తీసుకెళ్ళడమే తమ లక్ష్యమని, వాటి కోసం నిరంతరం పాటు పడుతామని ఆయన తెలిపారు. అనంతరం ముఖ్య వక్తలు మాట్లాడుతూ సత్యశోధక్ సమాజ్ సంస్థ యొక్క ప్రధాన లక్ష్యాలలో మొదటిది శూద్రులను ఉన్నత కులాల దోపిడీ, చిత్రహింసల నుండి రక్షించడమేనని గుర్తుచేశారు. నాటి అగ్రవర్ణాల ప్రజలు కుల వివక్షతో మనుషుల మధ్య భయంకరమైన దూరం పెంచారని, ముఖ్యంగా శూద్రులను జంతువులు కన్నా హీనంగా చూసేవారని, ముడ్డికి తాటాకు కట్టి వారి పాద ముద్రలను వారి చేతే తుడిపిస్తూ, మూతికి ముంతను కట్టి వారి ఉమ్మును వారి చేతే మోయించి, రాక్షస జులుం ప్రదర్శించారని తెలిపారు. ఇటువంటి సంఘటనలు చూసి చలించిపోయిన జ్యోతిరావు పూలే కులాలు వేరైనా,మతాలు వేరైనా మనుషులంతా ఒక్కటేననే భావంతో వర్ణ వ్యవస్థకు వ్యతిరేకంగా సత్యశోధక్ సమాజ్ సంస్థ ను స్థాపించారని తెలిపుతూ, ఉన్నతంగా ఆలోచించి కష్టపడిన మహనీయుల త్యాగాలను మర్చిపోకూడదని వివరించారు. ఈ కార్యక్రమంలో కొట్టువాడ హరిబాబు, సత్తి శివారెడ్డి, ఎం.డి అలీఖాన్, కరిపోతు నవీన్, మేడిశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### ది ప్రీసిమ్ ప్రీమియర్ క్లబ్ ను ప్రారంభించిన సినీ దర్శకుడు సుకుమార్

ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్,నగర ప్రముఖుల హాజరు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రముఖ సినీ దర్శకుడు సుకుమార్ బుధవారం రాజమండ్రిలో సందడి చేశారు. స్థానిక ఏ.వి అప్పారావు రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ది ప్రీసిమ్ కొత్త జిమ్,పూల్, స్టీమ్,కేఫ్, బాడీ రెహాబ్ ఎక్స్ క్లూజివ్ ప్రీమియర్ క్లబ్ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయనను చూసి అభిమానులు, నగర ప్రజలు సెల్ఫీలు తీసుకునేందుకు ఆసక్తి చూపారు. ఇటీవల అల్లు అర్జున్ తో సుకుమార్ తీసిన 'పుష్ప-2' చిత్రం రికార్డులను సృష్టించిన సంగతి తెలిసిందే. సుకుమార్ మాట్లాడుతూ ఈ వ్యాపారం సంస్థ అధినేత మాకు అత్యంత సన్నిహితులు,వీరి వ్యాపారం ఇంకా అభివృద్ధి చెందాలని,యజమానిని అభినందించారు. ఈ ప్రారంభోత్సవంలో నగర శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్,నగర ప్రముఖులు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు.


### జాయింట్ పార్లమెంటరీ కమిటీ సమావేశంలో పాల్గొన్న ఎంపీ హరీష్ బాలయోగి



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** న్యూఢిల్లీలోని పార్లమెంట్ అనెక్స్‌లో జరిగిన ఒక దేశం, ఒక ఎన్నిక, పై జాయింట్ పార్లమెంటరీ కమిటీ సమావేశానికి అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ బాలయోగి హాజరయ్యారు.

### అసంపూర్తి కళ్యాణ మండపం పూర్తి చేసేందుకు కృషి చేస్తాం

సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం



**విశ్వం వాయిస్ న్యూస్ కాజులూరు** ఏళ్ల తరబడి అసంపూర్తిగా ఉన్న శెట్టిబలిజ కళ్యాణ మండపాన్ని పూర్తి చేసి త్వరలోనే వినియోగంలోకి తెచ్చేందుకు చర్యలు చెప్పడతామని రాష్ట్ర కార్మిక శాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం హామీ ఇచ్చారు. కాజులూరు మండలం దుగ్గుదూరు గ్రామంలో ప్రారంభోత్సవానికి నోచుకోకుండా అసంపూర్ణంగా నిలిచిపోయిన శెట్టిబలిజ కమ్యూనిటీ హాల్ ని బుధవారం ఆయన పరిశీలించారు. ఈ మేరకు కమ్యూనిటీ హాల్ అభివృద్ధి పనులకు సత్యం పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్థానిక శెట్టిబలిజ నాయకులు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే దొమ్మేటి వెంకటేశ్వర్లు హయాంలో నిర్మాణం చేపట్టిన కమ్యూనిటీ హాల్ తర్వాత క్రమంలో నిధుల కొరతతో అసంపూర్ణంగానే మిగిలిపోయిందని సత్యం వద్ద వాపోయారు. ప్రజల విజ్ఞప్తికి స్పందించిన వాసంశెట్టి సత్యం తక్షణమే కమ్యూనిటీ హాల్ పెండింగ్ పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. సంబంధిత భవనానికి ఎదుటి వైపు పెండింగ్ టైల్స్ వర్క్ తో పాటు బయట టాయిలెట్స్ నిర్మాణానికి చర్యలు చేపట్టెందుకు కార్యాచరణ చేపట్టారు. అదేవిదంగా బిల్డింగ్ పైన వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేసి పూర్తి స్థాయిలో ప్లంబింగ్ వర్క్ పూర్తి చేయిస్తామని స్పష్టం చేశారు. వీటితో పాటు ఫంక్షన్ హాల్ కి అవసరమైన ఎలక్ట్రికల్ వర్క్ మొత్తం చేయిస్తామని హామీ ఇచ్చారు. ఒక నెలరోజుల్లోగా ఈ కల్యాణమండపానికి అవసరమైన అన్ని పనులు పూర్తి చేసి కల్యాణమండపాన్ని వినియోగంలోకి తెచ్చే విధంగా చర్యలు చెప్పడతామని వాసంశెట్టి సత్యం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులువీరవెంకట సత్యనారాయణ ( పెద్ద), కుడిపూడి గోవిందరావు (కొండ), డీసీ లకాని కృష్ణచైతన్య, స్థానిక సర్పంచ్ పోతు వెంకటలక్ష్మి, జ్యోతి కుమార్, బీజేపీ నాయకులు దూడల శంకర్ నారాయణ, టీడీపీ క్లస్టర్ కోఆర్డినేటర్ వనుం వీరబ్రహ్మం, చందాల వివి సత్యనారాయణ, మాజీ సర్పంచ్ కట్టా అప్పారావు, మాజీ ఎంపీటీసీ దంగేటి అరుణ్ కుమార్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### అసెంబ్లీలో గళమెత్తిన ఎమ్మెల్యే వేగుళ్ళ...

నియోజకవర్గంలో అసంతృప్తిగా ఉన్న రోడ్లను పూర్తి చేయాలి...

ఇండోర్ అవుట్ డోర్ స్టేడియంలు నిర్మించాలి...



**మండపేట టౌన్... విశ్వంవాయిస్ న్యూస్...** శాసనసభ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు మండపేట నియోజకవర్గంలోని ఉన్న సమస్యలపై అభివృద్ధి చేయాల్సిన పనులు పై తమ సరళి లో గళం విప్పారు. మండపేట నియోజకవర్గంలోని రోడ్ల పరిస్థితి దారుణంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్ అండ్ బీ రోడ్ల దగ్గరనుంచి పంచాయతీ రోడ్ల వరకూ అన్ని దెబ్బతిన్నాయని సభ దృష్టికి తీసుకువచ్చారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఆర్ అండ్ బీ అధికారులు భారీగా నిధులు ఖర్చు చేసి మరమ్మతులు చేసినప్పటికీ, పల్లపు ప్రాంతం కావడంతో వర్షాల వల్ల రోడ్లు మళ్లీ దెబ్బతిన్నాయని వివరించారు. వెంటనే రోడ్ల పునర్నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం నియోజకవర్గంలో యువత, విద్యార్థులు సౌకర్యవంతమైన వాతావరణంలో ఆటలు ఆడటానికి సరిపడే క్రీడా ప్రాంగణాలు లేవని మండపేట పట్టణంలో ఇండోర్, అవుట్‌డోర్ స్టేడియంలు లేవన్నారు. అసెంబ్లీలో సీఎం చంద్రబాబు నాయుడు ప్రజల ఆరోగ్యం కోసం చక్కగా వివరించారన్నారు. కానీ సుమారు మూడున్నర లక్షల జనాభా ఉన్న మండపేట నియోజకవర్గంలో ఎటువంటి సౌకర్యాలు లేవన్నారు. నియోజకవర్గ ప్రధాన కేంద్రం మండపేటలో ఇండోర్ అవుట్ డోర్ స్టేడియంలో, అలాగే రాయవరం మండల కేంద్రం రాయవరంలో ఒకటి, కపిలేశ్వరపురం మండలం ప్రధాన కేంద్రం కపిలేశ్వరపురంలో ఒక స్టేడియం ఏర్పాటు చేయాలని అభ్యర్థించారు. కాగా ఆర్నెళ్ల క్రితం ఇదే అంశాన్ని ప్రస్తావించడం జరిగిందన్నారు. జీరో అవర్లో తాను అడిగిన ప్రశ్నలకు ఎటువంటి సమాధానం రాలేదని పేర్కొన్నారు. కనీసం నోటీసు తీసుకున్నట్లు మంత్రులు చెప్పడం లేదని కూడా సభ దృష్టికి తెచ్చారు.

### అన్నపూర్ణ దేవి అవతారంలో మూడవరోజు

పెద్దమ్మ భక్తులకు దర్శనం..



**మండపేట టౌన్... విశ్వంవాయిస్ న్యూస్...** మండపేట ఏడిద రోడ్డులో పెద్దమ్మ తల్లి ఆలయంలో మూడవ రోజు బుధవారం పెద్దమ్మ తల్లి అన్నపూర్ణ దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. అర్చకులు శ్రీకంఠం శివ మల్లేశ్వర శర్మ ఆద్వర్యంలో అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ వాలిన వీరబాబు పర్యవేక్షణలో భవానీలు భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. ఆలయం కమిటీ సభ్యులు కేతిన శ్రీనివాస్,మండిపూడి చంద్రశేఖర్, చల్లా శివరాం, అడ్డాల సత్తిబాబు,భవానీ లు పాల్గొన్నారు.

### ముమ్మిడివరం పోలీసు స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్ పి



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం పోలీసు స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రాహుల్ మీనా ఐ పి ఎస్, క్షేత్రస్థాయిలో పర్యటనలు చేస్తూ పోలీస్ స్టేషన్ ను సందర్శిస్తూ సిబ్బందికి సూచనలు జారి చేస్తున్న జిల్లా ఎస్పి. శాంతి భద్రతల విషయంలో రాజిపడేది లేదని, సిబ్బంది అప్రమత్తతో విధులు నిర్వర్తించాలని, ముందస్తు సమాచారాన్ని సేకరించి ఎప్పటికప్పుడు తెలియజేయాలని ఆదేశాలు జారీచేయడమైనది.

# ఎడిటర్ వాయిస్

## ప్రజాస్వామ్యం పేరు మీద అవినీతి

కట్టు బొట్టులో నేపాల్, భారత్ ఒకటేనని మన ప్రధాని అంటున్నారు. అట్లే అక్కడ ఇక్కడ పాలకుల అవినీతిలో, యువత నిరుద్యోగంలో కూడా ఒకటేనా? 187 ప్రపంచ దేశాలలో అవినీతిలో నేపాల్ 107వ స్థానంలో ఉండగా భారత్‌ది 96వ స్థానం. మానవ వనరుల అభివృద్ధిలో నేపాల్ 145వది కాగా, భారత్ 130వది. భారత్‌లో ఒక శాతం సంపన్నుల చేతిలో 40 శాతం పైగా దేశ సంపద ఉండగా, నేపాల్‌లో పది శాతం సంపన్నుల చేతిలో 40 శాతం పైగా ఆ దేశ సంపద ఉన్నది. మన దేశంలో గాని నేపాల్‌లో గాని ఆర్థికవృద్ధి జరిగింది గాని ఆర్థికాభివృద్ధిలో లేదు. అందరినీ కలుపుకొని పోయేదే ఆర్థికాభివృద్ధి. 25 శాతం యువత అటు నేపాల్‌లో ఇటు భారత్‌లో నిరుద్యోగ నిస్పృహలతో కుటుంబాలకు భారంగా మారిన వారే. చదువుకున్న యువత నిరుద్యోగం ఇంకా ఎక్కువ. నిరుద్యోగుల్లో 60 శాతం వరకు చదువుకున్నవారే. బీటెక్ లాంటి కోర్సు చేసిన వారి నిరుద్యోగిత రేటు 2025 లో 83% వరకు ఉన్నదని, ఉన్న ఉద్యోగాలు కూడా ఎప్పుడు పోతాయో అని సందేహాలు ఉన్నాయి. వారే నిరాశ నిస్పృహలతో పని పాట లేకుండా ఉంటే ఈ దేశానికి దిక్కెవరు? పాలకులు నిరుద్యోగ యువతను నిర్లక్ష్యం చేస్తున్నందున యువత జాతి నిర్మాణంలో భాగస్వాములు కాలేకపోతున్నారు. అటు ఆర్థికాభివృద్ధికి ఇటు సామాజిక భద్రతకు నష్టం వాటిల్లేది యువతలో అశాంతి హెచ్చరిల్లడం వల్లే కదా.. దేశంలో పాలకులు వ్యవహరించే తీరు వలన కోట్ల కొలది యువతీ యువకులు నిరాశ నిస్పృహలతో నీరసించి పోతున్నారు. దీనివల్ల కుటుంబం, సమాజం, దేశం అశాంతికి గురి కాబడుతుంది. యువతలో నూతన ఉత్సాహం నింపి జీవితం పట్ల ఆశలు రేకెత్తించి అలాంటి విధాన కార్యక్రమాలు రూపొందించి చేపడితే పాలకులు త్రికరణ శుద్ధిగా యువతీ యువకులను అధునాతన ప్రపంచంలో మమేకం చేయగలిగితే శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో కాలాన్ని మించిన వేగంతో యువత పరిగెత్తగలదు. చదివిన చదువుకు సరైన ఉద్యోగం దొరకక కనీస సంపాదనకు సైతం నోచుకోక దుర్భర పరిస్థితిలో మన యువత ఉండటం శోచనీయం. డిగ్రీ పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి వ్యవసాయ కూలీలుగా పనిచేస్తున్న వైనం పాల కులు ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థం కావడం లేదు. సాంకేతిక పరిజ్ఞానం చాలా వేగంగా అభివృద్ధి చెందడం, జాబ్ మార్కెట్ కూడా సాంకేతిక విద్య అభివృద్ధి చెందడం వలన యువతకు అనుకూలమైన కావలసిన నైపుణ్యాలను కల్పించగలిగితే సాంకేతిక సాధికారికతో దేశం మెరిసిపోతుంది. ఎందుకంటే ఇంజనీరింగ్ పట్టభద్రులు కూడా సగానికి పైగా నిరుద్యోగులుగా ఉన్నారు. ప్రపంచంలో అత్యంత అల్ప స్థాయిలో సాంకేతిక నైపుణ్యాలను కలిగిన దేశం మనది. మొత్తం శ్రామి కులలో కేవలం 4.69% మాత్రమే ఎంతో కొంత నైపుణ్యం కలిగి ఉన్నారు. మొత్తం శ్రామికుల విషయానికి వస్తే చైనాలో 24%, అమెరికాలో 52%, యునైటెడ్ కింగ్డమ్ 68%, జర్మనీలో 75%, జపాన్‌లో 80%, సౌత్ కొరియాలో 96% శ్రామికులు పూర్తి నైపుణ్యాలతో ఆర్థిక అభివృద్ధికి ఆయా దేశాలలో సహాయపడుతున్నారు. మన దేశం లో మాత్రమే అత్యంత తక్కువ స్థాయిలో నైపుణ్యం కలిగిన శ్రామికులు ఉన్నారు. కాబట్టి మన దేశంలో శ్రామికుల నైపుణ్య శాతం పెంచాలి. ముఖ్యంగా యువత సాంకేతిక నైపుణ్యాన్ని పెంచగలిగితే దేశా భివృద్ధి వేగంగా జరుగుతుంది. నేపాల్‌లో 2008లో రాచరిక వ్యవస్థను కూలదోసి కమ్యూనిస్టులు అని చెప్పుకునే ప్రజాస్వామ్యవాదులు నేపాల్‌లో ప్రభుత్వాన్ని స్థాపించారు. 2008 నుంచి 18 సంవత్సరాల్లో అక్కడ 15 ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. ఈ ప్రభుత్వాలు బహిరంగంగానే అవినీతికి బంధుప్రీతికి పాల్పడుతున్నాయని ఆరోపణలు వచ్చాయి. ప్రభుత్వాల పాలన పట్ల ప్రజలు విసిగిపోయి పాలకులను గద్దె దించేందుకు పోరాడారు. 2025లో మాజీ రాజు నేపాల్ అంతటా పర్యటించారు. ఆయన సభలకు పెద్ద ఎత్తున యువత హాజరయ్యారు. నేపాల్ రాచరిక వ్యవస్థను పారదోలి అవినీతి ప్రభుత్వాలను స్థాపించామని ప్రజల్లో ఆలోచన మొదలైంది. ముఖ్యంగా యువత నేపాల్ ప్రభుత్వాన్ని కోలదోయడంలో యువతకూ ఆ దేశ సైన్యాన్ని ఎదుర్కొన్నారు. రాజకీయ వేత్తలను తరిమికొట్టారు. వారి ఆగ్రహానికి తట్టుకోలేక ప్రధాని కేపీ శర్మ ఓలి, ఆయన మంత్రివర్గ సహచరులు నేపాల్ విడిచి పారిపోయారు.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# మానవవాద సిద్ధాంత కర్త



కొందరు మరణించేవరకు జీవిస్తారు, కొందరు మరణించిన తర్వాత కూడా జీవిస్తారు. రెండవ కోవకు చెందిన వారు పండిత దీనదయాళ్ ఉపాధ్యాయ. అతి సామాన్య కుటుంబం లో జన్మించి అసామాన్య వ్యక్తిగా ఎదిగారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ మాజీ అధ్యక్షుడు, భారతీయ జనసంఘ్ మాజీ అధ్యక్షుడు, భారతీయ జనతా పార్టీ హైందవ రాష్ట్రం సిద్ధాంతకర్త దీనదయాళ్ ఉపాధ్యాయ. పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ 1916 సెప్టెంబర్ 25న ఉత్తర ప్రదేశ్ లోని మధుర దగ్గర 'నగ్ల చంద్రభాన్' అనే గ్రామంలో జన్మించారు. చిన్నతనంలోనే తల్లి, తండ్రి మరణించిన దీనదయాళ్ జీ మేనమామ ఇంటిలో పెరిగారు. 1925 ప్రాథమిక విద్యకు శ్రీకారం చుట్టిన దయాళ్ కాన్పూర్‌లో బి.ఎ, చదువు తున్నప్పుడు ఆర్ఎస్ఎస్‌తో పరిచయం ఏర్పడింది. 1937లో మొదటి కొద్దిమంది స్వయం సేవకులలో ఒకరిగా చేరి ప్రాదేశిక సహ ప్రచారక్ స్థాయికి ఎదిగారు. అప్పటి నుండి ఆయన జీవిత విధానం, గమ్యం మారిపోయింది. సంఘ్‌లో పనిచేస్తూనే బి.ఎ, డిగ్రీ, ఉపాధ్యాయ శిక్షణ ఎం.ఎ, ప్రథమ సంవత్సరం పూర్తిచేశారు. సంఘ్ విస్తరణకు పూర్తి సమయం ఇచ్చేందుకు చదువుకు స్వస్తి పలికారు. ఉత్తర ప్రదేశ్‌లోని లఖంపూర్ ప్రాంతానికి ప్రచారకులుగా నియుక్తులైన కొద్ది సంవత్సరాల లోనే ఆ ప్రాంతంలో సంఘ్ కార్యక్రమాలను వికసింప జేశారు. అది గమనించిన సంఘ్ పెద్దలు వారిని ఉత్తరప్రదేశ్ ప్రాంత సహ ప్రచారకులుగా నియమించారు. ఆయన అసామాన్యమైన ప్రతిభా పాటవాలు అందరినీ ఆకట్టుకున్నాయి. సంఘ్ కార్యక్రమాలు చూస్తూనే పత్రికారంగంపై దృష్టి సారించి రాష్ట్ర ధర్మ ప్రకాశన్ అనే సంస్థ ఏర్పాటు చేశారు. ఆ ప్రకాశన్ ద్వారా "రాష్ట్ర ధర్మ", అనే ఒక మాస పత్రిక, "పాంచజన్య" అనే వారపత్రిక, "స్వదేశ్" అనే దిన పత్రిక ప్రారంభించారు. ఆ పత్రికలు దీనదయాళ్ జీ కార్యదీక్షకు ప్రతీకలుగా నిలిచాయి. 1952లో భారతీయ జన సంఘ్ లో చేరి ఉపాధ్యక్షులుగా నియమితుడైనారు. 1967లో జన సంఘ్ అధ్యక్ష పదవి చేపట్టేవరకు ఆ పదవిలో కొన సాగారు. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ మరణించాక, పార్టీ బాధ్యతలు భుజాన వేసుకొని విజయ పథంలో నడిపించారు. అలాగే ఆర్.ఎస్.ఎస్ వారపత్రిక పాంచజన్య, లక్నో దినపత్రిక 'స్వదేశ్'లకు సంపాదకులుగా వ్యవహరించారు. భారతీయ జనతా పార్టీ హైందవ రాష్ట్రం సిద్ధాంతానికి పునాదిగా చెప్పబడే ఏకాత్మతా మానవతా వాదం, శంకరాచార్య జీవిత చరిత్ర వంటి పుస్తకాలు, హిందీలో 'చంద్రగుప్త మౌర్య' నాటకం, మరాఠీ నుండి ఆర్.ఎస్.ఎస్ వ్యవస్థాపకులు డా. హెడ్గేవార్ జీవిత చరిత్ర అనువాదం వంటి పలు రచనలు చేశారు. భారతీయ జనసంఘ్‌కు సిద్ధాంతాలు ఉన్నాయని వివరించే క్రమంలో "ఏకాత్మతా మానవతా వాదం" అనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. అట్టడుగున పడివున్న మానవుడు ఐహిక సుఖంతో వర్ధిల్లి, ఆధ్యాత్మిక దృష్టితో మానవసేవ చేయడమే సరైన జీవిత విధానమని అందులో వాదించారు. గాంధీజీని కాల్చి చంపిన నేరాన్ని హిందూ మహాసభతో పాటు ఆర్ఎస్ఎస్ పై కూడా మోపిన నేపథ్యంలో, ఆనాటి ప్రధాని నెహ్రూజీ సంఘ్‌ను నిషేధించారు. ఆ నిషేధాన్ని తొలగించాలంటూ జరిగిన ఉద్యమానికి ఉత్తర ప్రదేశ్‌లో దీనదయాళ్ జీ నిర్వహించిన పాత్ర గణనీయమైంది. ఈ హత్యానేరంలో సంఘ్ పాత్ర లేదని దీనదయాళ్ జీ పాంచజన్యలో స్పష్టం చేస్తూ ప్రభుత్వ అణచివేత విధానాలకు వ్యతిరేకంగా రాసిన రాతలకు ఆనాటి ప్రభుత్వం పాంచజన్యను నిషేధించింది. దానికి బదులుగా "హిమాలయ" అనే మరో వార పత్రికను ప్రారంభించి తన కలంతో నాటి ప్రభుత్వానికి కలవరం పుట్టించారు. ఈలోగా గాంధీజీ హత్యా నేరంలో ఆర్ఎస్ఎస్ పాత్ర లేదని భారత అత్యున్నత న్యాయస్థానం తీర్పునిచ్చింది. జాతి, జాతీయత, భారతీయ సంస్కృతి, ధర్మం మొదలైన విషయాలపై ఆయనలోని అభిప్రాయాలు, మౌలిక సిద్ధాంతాలు తదితరాలపై ఆయన రచనా వ్యాసంగం కొనసాగింది. నాటి సామాజిక, ఆర్థిక, రాజకీయ విధానాలు, భారతీయ తత్వజ్ఞాన సారాన్ని దేశ కాల మాన పరిస్థితులకు అనుగుణంగా అన్వయించి సామ్రాట్, చంద్రగుప్త, జగద్గురు శంకరాచార్య అనే చారిత్రక నవలలను కూడా దయాళ్‌జీ రాశారు. 1951లో డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ ప్రధాని నెహ్రూ విధానాలకు నిరసనగా కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేసి బయటికి వచ్చారు. ఆనాడు దేశవ్యాప్తంగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రధానమంత్రి నెహ్రూ అనుసరిస్తున్న, ముస్లిం సంతుష్టీ కరణ, హిందూ ధర్మ వ్యతిరేక విధానాలను ఎదుర్కొనడానికి, భారతీయ సంస్కృతి సభ్యులతో, జాతీయ భావాలతో కూడుకున్న రాజకీయ పార్టీని స్థాపించాలనే ఉద్దేశంతో ఆనాటి ఆర్ఎస్ఎస్ సర్ సంఘ్ చాలక్ గురూజీ సహాయాన్ని అర్థించారు. ఆయన కోరిక ప్రకారంగా పండిత దీనదయాళ్ ఉపాధ్యాయ, అటల్ జీ, జగన్నాధరావు జీ, సుందర్ సింగ్ భాండారి లాంటి మరి కొందరు యువకులను అప్పగించారు. డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ 1951 అక్టోబరు 21న ఏర్పాటు చేసిన జనసంఘ్ పార్టీకి ప్రధాన కార్యదర్శిగా దీనదయాళ్ జీ ఎన్నికైనారు. పార్టీ స్థాపించిన మూడు మాసాలకే 1952లో జరిగిన జనరల్ ఎన్నికలలో పోటీ చేసిన నాలుగు జాతీయ రాజకీయ పార్టీలలో ఒకటిగా జనసంఘ్ ఎన్నికల కమిషన్ గుర్తింపు పొందింది. తన ఉనికిని సాధారణ ఎన్నికలలో రుజువు చేసుకో గలిగింది. దీనికి శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ నాయకత్వంతో పాటు దీనదయాళ్ జీ సమన్వయ కౌశలం కూడా తోడైంది. శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ మరణం తర్వాత జనసంఘ్ నామరూపాలు లేకుండా పోతుందని ఆశించిన వారి ఆలోచనలను తలకిందులు చేస్తూ పార్టీని దేశ వ్యాప్తంగా పటిష్ఠ పరచిన ఘనత దీనదయాళ్‌జీకి ఆయన సహచరులకు దక్కుతుంది. భారతీయ జనసంఘ్‌కు సిద్ధాంతాలు లేవన్నవారికి సవాలు విసురుతూ, ఏకాత్మతా మానవతా వాదం అనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. అట్టడుగున పడివున్న మానవుడు ఐహిక సుఖంతో వర్ధిల్లి, ఆధ్యాత్మిక దృష్టితో మానవసేవ చేయడమే సరైన జీవిత విధానమని అందులో వాదించాడు. భారతీయ జనసంఘ్ అఖిల భారత కార్యదర్శిగా ఎక్కువ కాలం పనిచేసిన దీనదయాళ్‌జీ కార్యకర్తల హృదయాలను మలిచి వారి మనస్సులలో అతి స్థిర స్థానాన్ని చూరగొన్నారు. సుఖమంటే ఏమిటో తెలియక కష్టాలనే చవిచూస్తూ దేశ సేవ నిమగ్నమై దానినే జీవన కార్యంగా స్వీకరించాడు. జనసంఘ్‌లో చేరినప్పటి నుంచి మహారథియై పార్టీకి సారథ్యం వహించి, దేశ రాజకీయాలలో జనసంఘ్‌కు ప్రత్యేక స్థానాన్ని కల్పించడంలో కృతకృత్యులై 1967లో పార్టీ అఖిల భారత అధ్యక్షుడు కాగలిగారు. కాలికట్‌లో జరిగిన అఖిల భారత జనసంఘ్ మహాసభలో భారత దర్శనాన్ని ప్రదర్శింపచేసి విశేష కీర్తి నార్జించారు. ఆ కీర్తియే జనసంఘ్ సిద్ధాంత వ్యతిరేకుల కినుకకు కారణమైంది. రాజకీయాలకు చిత్త శుద్ధి గల నేత బలి అయినారు. ఉత్తర ప్రదేశ్‌లోని మొగల్ సరాయి రైల్వే స్టేషన్‌లో 1968 ఫిబ్రవరి 11న రైలు పట్టాల వద్ద శవమై కనిపించారు. డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ మరణం మాదిరిగానే దీనదయాళ్‌జీ మరణం కూడా పలు అనుమానాలకు దారితీసింది.

# బ్రిటిష్ ఇండియాలో తొలి తరం వైద్యురాలు



రుక్మాబాయి రావత్ (నవంబర్ 22, 1864 – సెప్టెంబర్ 25, 1955) బ్రిటీష్ ఇండియాలో తొలి మహిళా వైద్యులలో ఒకరు. కాదంబినీ గంగూలీ, ఆనందీబాయి జోషిలు 1886లో వైద్యశాస్త్రంలో డిగ్రీ పొందిన తొలి భారతీయ మహిళలు కాగా కాదంబినీ గంగూలీ మాత్రం ప్రాక్టీసు చేపట్టింది. తద్వారా రుక్మాబాయి వైద్యవృత్తిని అవలంబించిన రెండవ మహిళగా పేరు పొందింది. చారిత్రాత్మకమైన "ఏజ్ ఆఫ్ కన్సెంట్ చట్టం 1891" ఏర్పడటానికి రుక్మాబాయి ముఖ్య కారణం. రుక్మాబాయి మహారాష్ట్రకు చెందిన ఒక వడ్రంగి కుటుంబంలో జనార్ధన్ పాండురంగ్, జయంతిబాయి దంపతులకు జన్మించింది. రుక్మా బాయికి ఎనిమిదేళ్ల వయసులో తండ్రి మరణించాడు. జయంతి బాయి తన ఆస్తినంతటిని రుక్మాబాయి పేరుమీదకు మార్పించింది. ఆమెకు 11 యేళ్ల వయసులో తల్లి ఆమెను 19 యేళ్ల దాదాజి భికాజీకి ఇచ్చి వివాహం జరిపించింది. జయంతి బాయి డా.సఖారాం అర్జున్ ను వివాహం చేసుకుంది. కానీ రుక్మాబాయి వారితో పాటు జీవిస్తూ ఫ్రీ మిషన్ చర్చ్ లైబ్రరీ పుస్తకాలను చదువుతూ విద్యను గడించింది. రుక్మాబాయి, ఆమె తల్లి ప్రార్థనా సమాజం, ఆర్య మహిళా సమాజం సభలకు వారం వారం హాజరయ్యే వారు. దాదాజి తల్లి మరణించిన తర్వాత అతడు తన మేనమామ వద్ద పెరిగాడు. అక్కడ వాతావరణం కారణంగా దాదాజీ సోమరి పోతుగా, దుర్మార్గుడిగా తయారయ్యాడు. రుక్మాబాయి తన 12వ యేట తన భర్త దాదాజీ వద్దకు వెళ్లడానికి తిరస్కరించింది. ఆమె పెంపుడు తండ్రి డా.సఖారాం అర్జున్ ఆమె నిర్ణయానికి మద్దతుగా నిలిచాడు. దానితో దాదాజీ కోర్టును ఆశ్రయించాడు. పేనీ, గిల్బర్ట్, సయానీ మొదలైన వకీళ్ల ద్వారా రుక్మాబాయి దాదాజీతో కలిసి జీవించక పోవడానికి కల కారణాలను కోర్టుకు తెలిపింది. "వివాహ హక్కుల పూర్వస్థితి" ని కోరుతూ కోర్టులో దాదాజీ భికాజీ వేసిన భికాజి వర్సస్ రుక్మాబాయి కేసుపై 1885లో రాబర్ట్ హిల్ పిన్హే అనే న్యాయమూర్తి తీర్పు వెలువరిస్తూ వివాహ హక్కులపై పూర్వపు ఇంగ్లీషు తీర్పులు అక్కడ వర్తించవని, అవి పరిణతి చెందిన వయోజనులకు మాత్రమే ఉద్దేశించినవని, ప్రస్తుత కేసులో రుక్మాబాయికి నిస్సహాయ స్థితిలో బాల్యంలో వివాహం అయ్యిందనీ, ఇటువంటి కేసులపై ఇంతకు ముందు హిందూ చట్టాలలో తీర్పు వెలువడ లేదని పేర్కొంటూ కేసును కొట్టివేశాడు. 1886లో ఈ కేసు పునర్విచారణకు వచ్చినప్పుడు జె.డి.ఇన్వెరారిటి, తెలాంగ్ మొదలైన లాయర్లు రుక్మాబాయి పక్షాన వాదించారు. ఈ కేసుపై సమాజంలో రుక్మాబాయిని సమర్థిస్తూ, వ్యతిరేకిస్తూ అనేక చర్చలు జరిగాయి. కొందరు హిందువులు చట్టం హిందూ ఆచార వ్యవహారాలను గౌరవించడం లేదని ఆందోళనకు దిగారు. పిన్హే తీర్పుపై నేటివ్ ఒపీనియన్, మరాఠా అనే పత్రికలు తీవ్ర వ్యతిరేకతను వ్యక్తపరుస్తూ దాదాజీ పక్షాన నిలిచాయి. ఈ సమయంలోనే టైమ్స్ ఆఫ్ ఇండియాలో ఒక భారతీయ మహిళ అనే కలం పేరుతో వరుసగా రుక్మాబాయి వ్రాసిన వ్యాసాలు ప్రజలలో కదలికను తెచ్చింది. ఈ కేసులో 1887, మార్చి 4వ తేదీన జస్టిస్ ఫరాన్ తీర్పు చెబుతూ రుక్మా బాయిని భర్తతో కలిసి ఉండాలని లేదా 6 నెలలు కారాగారంలో ఉండాలని ఆదేశించాడు. రుక్మాబాయి ధైర్యంగా ఈ తీర్పును అంగీకరించే కంటే గరిష్టంగా శిక్షను అనుభవించ డానికి సిద్ధంగా ఉన్నానని బదులు ఇచ్చింది. బాలగంగాధర్ తిలక్ తన "కేసరి" పత్రికలో రుక్మాబాయి తిరుగుబాటు ఇంగ్లీషు చదువుల ప్రభావమని పేర్కొన్నాడు. హిందూ మతం ప్రమాదంలో పడి పోయిందని వ్యాఖ్యానించాడు. మాక్స్ ముల్లర్ ఈ విషయంలో తన అభిప్రాయం చెప్తూ ఈ సమస్యకు న్యాయ పరమైన తీర్పులు సమాధానం కాజాలవని, రుక్మాబాయి విద్యాబుద్ధులే ఆమెను ఆమె కోరిన రీతిలో తీర్పు చెప్పే న్యాయాధి కారిగా మారుస్తుందని అభిప్రాయ పడ్డాడు. 1888లో దాదాజీతో 2000 రూపాయలు చెల్లించి తెగతెంపులు చేసుకునే విధంగా అంగీకారం కుదిరింది. ఆ తరువాత రుక్మాబాయి ఇంగ్లాండులో చదువు కోవడానికి బయలు దేరింది. కామా హాస్పెటల్‌కు చెందిన డా.ఎడిత్ పెచె రుక్మాబాయిని చదువు కోవడానికి ప్రోత్సహించాడు. కావలసిన ధనాన్ని సమకూర్చాడు. ఆమె 1889లో ఇంగ్లాండు వెళ్లి అక్కడి "లండన్ స్కూల్ ఆఫ్ మెడిసిన్ ఫర్ వుమెన్"లో విద్యనభ్యసించింది. అక్కడ ఆమె చదువుకు పలువురు ఆర్థికంగా అండగా నిలిచారు. 1918లో ఆమె వుమెన్స్ మెడికల్ సర్వీస్‌లో చేరే అవకాశాన్ని తిరస్కరించి రాజ్‌కోట్ లోని స్టేట్ హాస్పిటల్ ఫర్ వుమెన్‌లో చేరింది. ఆమె ముఖ్య వైద్య అధికారిణిగా 35 సంవత్సరాలు పని చేసి బొంబాయిలో 1930లో పదవీ విరమణ చేసింది. తరువాత కూడా ఆమె సంఘ సంస్కరణలను కొనసాగించింది. "పరదా, దాని నిషేధానికి ఆవశ్యకత" అనే కరపత్రాన్ని ప్రచురించింది. 2016లో ఆమె జీవితచరిత్ర ఆధారంగా "రుక్మాబాయి భీమరావ్ రావత్" అనే మరాఠీ సినిమా వెలువడింది. అనంత్ మహదేవన్ ఆ సినిమా దర్శకుడు కాగా తనిషా చటర్జీ ముఖ్య భూమికను నిర్వహించింది.

## యూరియా కొరత వెనుక వాస్తవాలు

తెలంగాణ రాష్ట్రంలో యూరియా పంపిణీపై ప్రతికూల వార్తలను ఈ మధ్య సోషల్ మీడియాలో, వార్తా పత్రికలలో కోకొల్లలుగా చూస్తున్నాం. ఒక వికలాంగ రైతు యూరియా కోసం క్యూలైన్‌లో నిలబడి తీవ్రంగా గాయపడిన సంఘటన మహబూబాబా ద్ జిల్లాలో జరిగింది. ఈ ఘటనను తీవ్రంగా పరిగణించిన రాష్ట్ర మానవ హక్కుల సంఘం ఇందుకు కారణమైన జిల్లా యంత్రాంగంపై చట్టరిత్యా చర్యలు తీసుకోవడానికై ఎఫ్ఐఆర్‌ను నమోదు చేయాలని ఆదేశించింది. రాష్ట్రంలో యూరియా పంపిణీని పరిశీలిస్తే వాస్తవంగా కొరత ఉందా? లేదా కృత్రిమంగా సృష్టించబడిందా? అన్న అనుమానాలు కలుగకమానవు. రాష్ట్రానికి కావాల్సిన యూరియా ఎంత అవసరం అనేది రాష్ట్ర వ్యవసాయశాఖ సీజన్‌ల వారిగా గత నాలుగు సంవత్సరాలలోని సరఫరా, పంపిణీల ఆధారంగా లెక్కించి, ఈ సీజన్‌కు ఎంత అవసరమో నిర్ధారిస్తుంది. ప్రతినెలలో ఈ అంచనాల వివరాలు రాష్ట్ర అధికారులు కేంద్ర మినిస్ట్రీ ఆఫ్ కెమికల్స్ అండ్ ఫెర్టిలైజర్ శాఖకు తెలియపరుస్తారు. ఈ వివరాలను కేంద్ర మంత్రిత్వశాఖ పరిగణనలోకి తీసుకుని తదనుగుణంగా చర్యలు చేపడుతుంది. అధికారుల అంచనాల ప్రకారం 2025 వానాకాల సీజన్ అంటే ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు 9లక్షల 80వేల టన్నుల యూరియా అవసరమని ప్రణాళికలు తయారు చేసుకున్నారు. దీనిని రాష్టవ్యాప్తంగా 2020–24 సంవత్సరాలలో వాడబడిన మొత్తం యూరియా నుంచి యావరేజ్‌గా లెక్కించి రూపొందించారు. ఈ సీజన్‌లో పంపిణీ జరిగిన యూరియాను పరిశీలిస్తే సెప్టెంబర్ మొదటి వారం వరకే దాదాపు 8లక్షల 33వేల టన్నుల పంపిణీ పూర్తి అయ్యింది. గత సంవత్సరంతో పోలిస్తే, ఈ సీజన్‌లో ఇప్పటికే పంపిణీ చేయబడిన యూరియా 85 శాతం దాటింది. కేవలం 10–15 శాతం పంపిణీ తేడా ఉంది. అయితే అప్పటికే రాష్ట్ర ప్రభుత్వం యూరియా కొరత తలెత్తుతుందనే ముందస్తు ఆలోచనతో కేంద్రం నుండి సెప్టెంబర్ మాసం కోటాతో పాటు అదనంగా యురియా కావాలని అడగడం జరిగింది. నిజానికి ఈ కొద్ది యూరియా కొరత రాష్ట్రాన్ని ఇంతలా వేధించదు. కాబట్టి దీని వెనకాల ఉన్న నిగూఢ అంశాలను కూడా మనం అర్థం చేసుకోవాలి. రాష్ట్రంలో రైతులకు యూరియా అందటం లేదనే వార్తలు ఆగస్టు మొదటి వారంలో ప్రారంభమైనవి. అప్పుడే కలెక్టర్లు సరైన రీతిలో స్పందించుంటే బాగుండేది. కానీ యూరియా పంపిణీలపై అప్పటికే జరుగుతున్న దుష్ప్రచారాన్ని అడ్డుకోవడంలో జిల్లా స్థాయి అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారు. అలాగే ప్రైవేటు డిస్ట్రిబ్యూటర్‌లకు కేటాయించిన 40శాతం యూరియాను సొసైటీలకు మళ్లించి ఉంటే రైతులకు కొంత ఊరట లభించేది. ప్రైవేటు డిస్ట్రిబ్యూటర్‌లకు కేటాయించిన యూరియా కేవలం పెద్ద రైతుల చేతుల్లోకి వెళ్లింది.



# ఈతకోట గ్రామంలోని శ్రీకనకదుర్గమ్మవారిని దర్శించుకున్న వాడపల్లి వెంకన్న దేవస్థానం నూతన చైర్మన్ ముదునూరి వెంకటరాజు.

ఆలయ మర్యాదలతో ఆయనకు ఘన స్వాగతం పలికిన ఆలయ కమిటీ సభ్యులు.

ఎన్డియే కూటమి నాయకులు.

గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆశీర్వదించిన అర్చకులు.



**విశ్వం వాయిస్ న్యూస్** రావులపాలెం. శ్రీ కనకదుర్గమ్మ వారిని దర్శించుకున్న ముదునూరి మండలం పరిధిలోని ఈతకోట గ్రామంలో జాతీయ రహదారి కొత్త సెంటర్ నందు కొలువై ఉన్న శ్రీకనకదుర్గమ్మవారిని కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన ప్రముఖ పుణ్యక్షేత్రం వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామివారి దేవస్థానం నూతన చైర్మన్ ముదునూరి వెంకటరాజు బుధవారం నాడు దర్శించుకున్నారు వాడపల్లి దేవస్థానంకు ఇటీవల నూతన చైర్మన్ నియమితులైన ఆయన దసరా మహెూత్సవాలను పురస్కరించుకుని ఈతకోట దుర్గమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి దుర్గామాత. దుర్గాదేవి అమ్మవార్లను దర్శించుకున్నారు వెంకటరాజు కు అమ్మవారి ఆలయ కమిటీ చైర్మన్ వెలుగట్ల రామకృష్ణ కమిటీ సభ్యులు.ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికి పూలమాల వేసి దుస్సాలతో సత్కరించారు.ఆలయ అర్చకులు ఖండవిల్లి నారాయణాచార్యులు (నాని) ఆయన గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి హారతులిచ్చి అమ్మవారి ఆశీర్వాదం అందజేశారు ఎన్డియే కూటమి నాయకులు గ్రామ పెద్దలు ఆయనకు స్వాగతం పలికారు దర్శనం అనంతరం ముదునూరి వెంకటరాజు మాట్లాడుతూ అమ్మవారి నవరాత్రుల సందర్భంగా ఈతకోట గ్రామంలోని దుర్గమ్మవారిని దర్శించుకోవడం జరిగిందన్నారు.భక్తుల అనుకున్న పనులు నెరవేర్చే తల్లీగా అమ్మవారు ప్రసిద్ధి చెందారన్నారు 7 శనివారాల వెంకన్నగా వాడపల్లి దేవస్థానం ప్రసిద్ధిగాంచిందని 9 శుక్రవారాలతో ఈతకోట శ్రీ కనకదుర్గమ్మవారి ఆలయం ప్రసిద్ధి చెందిందని ఆయన తెలిపారు కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా భక్తుల యొక్క విశ్వాసంతో అమ్మవార్ల దర్శనం కోసం వివిధ ప్రాంతాల నుండి భక్తులు విచ్చేసి అమ్మవార్లను దర్శించుకుంటున్నారు వాడపల్లికి వచ్చే భక్తులు శుక్రవారం సాయంత్రం వేళ ఇక్కడ అమ్మవారిని దర్శించుకుని బస చేసి వెంకన్న దర్శనానికి వస్తున్నారన్నారు ఆ తల్లీ జగన్మాత ఆశీస్సులు వెంకన్నస్వామి అనుగ్రహం ప్రజలందరికి ఉండాలని గ్రామాలు అభివృద్ధి చెందుతు దేశం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని దర్శించుకున్నానని ఆయన అన్నారు.ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో శ్రీదేవి నవరాత్రుల మహెూత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నారని భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేసి సేవల్ని అందిస్తున్నారన్నారు ఈ కార్యక్రమంలో బీజేపీ కొత్తపేట అసెంబ్లీ కో కన్వీనర్ గండ్రోతు వీరగోవిందరావు. మండల తెలుగు రైతు అధ్యక్షులు యర్రంశెట్టి నాగేశ్వరరావు (బుజ్జి ). తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు మిరియాల రాము. జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు యర్రంశెట్టి రాంమోహన్ రావు(రాము ).సాయిబాబా ఆలయ కమిటీ మాజీ చైర్మన్ కడలి గోపి.ప్రజాసేవకుడు.వివి వినాయక్ సేవా యూత్ సర్కిల్ అధ్యక్షులు గండ్రోతు దుర్గాసురేష్. తదితరులు పాల్గొన్నారు.

# అరటి తయారీ యూనిట్లు స్థాపించి జీవనోపాదులు మెరుగుపరచాలి

**కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్**





**అమలాపురం , జిల్లా ప్రతినిధి విశ్వం వాయిస్ న్యూస్ సెప్టెంబర్ 24** అరటి ఫైబర్ యూనిట్లు స్థాపించి పర్యావరణ అనుకూల ఉత్పత్తులు తయారీ ద్వారా స్థానిక ప్రజానీకానికి జీవనో పాదులు మెరుగుపరచా లని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఉద్యాన, పరిశ్రమల కేంద్రం అధికా రులను ఆదేశించారు బుధవారం జిల్లా కలెక్టర్ రాజమహేంద్రవరంలో అరటి నార ఉత్పత్తుల తయారీ యూనిట్‌ను సందర్శించి, అరటి నార ఆధారిత చేతివృత్తి ఉత్పత్తుల తయారీ ప్రక్రియను స్వయంగా ఉద్యాన అధికారి బి.వి. రమణ తో కలిసి పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఉద్యాన అధికారి రమణ ప్రాజెక్టు గురించి జిల్లా కలెక్టర్ వారికి వివరిస్తూ రావులపాలెం మండలంలో అరటి నార సేకరణ జరుగు తోందని సేకరించిన నార ద్వారా రాజమహేంద్ర వరంలో చేతివృత్తి ఉత్ప త్తుల తయారీ జరుగుతోం దన్నారు. స్థానికంగా అరటి సాగు అవుతున్న రావులపా లెం ప్రాంతంలో అరటి నార ఉత్పత్తి ద్వారా రైతులకు అదనపు ఆదాయాన్ని పెంచడంతో పాటు గ్రామీణ స్థాయిలో చిన్న చిన్న కుటీర పరిశ్రమల ఏర్పాటుతో ఉపాధి అవకాశాలను సృష్టించే అవకాశాలను అరటి ఫైబర్ పరిశ్రమ సృష్టించగలదన్నారు కోనసీమ జిల్లాలో సుమారు 24వేల ఎకరాలలో అరటి సాగు జరుగుతోందని. ఒక ఎకరం అరటి సాగు నుండి సుమారు 800%-%1,000 అరటి బొందలు లభిస్తాయ న్నారు ఇవి ఒక్కో చెట్టుకు సుమారు 200 గ్రాముల అరటి నారా మరియు 10 కిలోల వ్యర్థాన్ని ఉత్పత్తి చేస్తాయని. దీని ద్వారా ఒక ఎకరానికి సుమారు 160%-% 200 కిలోల అరటి నారా సేకరించవచ్చునన్నారు. ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం కిలో నారా ధర సుమారు రూ. 200/- ఉండటంతో, రైతులకు ఒక ఎకరానికి రూ. 32, వేల నుండి రూ. 40వేల వరకు అదనపు ఆదాయం లభి స్తుందన్నారు.అదనంగా, ఒక ఎకరం నుండి లభించే 8%-%10 టన్నుల వ్యర్థాన్ని పశువుల ఎరువుతో కలిపి నాణ్యమైన వర్మీకంపోస్ట్ తయారు చేయవచ్చున న్నారు.పొటాష్ అధికంగా ఉండే ఈ వర్మీ కంపోస్ట్ తయారీ సేంద్రీయ వ్యవ సాయానికి అత్యంత ఉపయోగకరంగా ఉంటుం దన్నారు. రైతులు ఈ వర్మీకంపోస్ట్‌ను తమ సొంత పొలాలలో ఉపయోగించ డం ద్వారా సాగు లో పెట్టు బడి ఖర్చులను తగ్గించుకోవచ్చునన్నారు. లేదా దానిని విక్రయించడం ద్వారా రూ.50 వేల వరకు అదనపు ఆదాయం పొంద వచ్చునన్నారు.ఈ విధంగా, అరటి బొందలను విలువ ఆధారిత ఉత్పత్తులుగా మార్చడం ద్వారా కోనసీమ జిల్లా రైతులకు గణనీయ మైన ఆర్థిక లాభాలను ఆర్జించడమే కాకుండా గ్రామీణ స్థాయిలో అనేకమందికి ఉపాధి అవకాశాలు గణనీయంగా లభిస్తాయన్నారు. ఈ సందర్శన సందర్భంగా జిల్లా కలెక్టర్ రావులపాలెంలో అరటి నార సేకరణలో మరియు రాజమహేంద్ర వరంలో చేతివృత్తి ఉత్ప త్తుల తయారీలో నిమగ్న మైన యూనిట్ స్థాపకు రాలు కృష్ణవేణి సంప్రదించి వారి ప్రయత్నాలను జిల్లా కలెక్టర్ ప్రశంసించారు. ఈ రకమైన ఆవిష్కరణలను విస్తరించడం ద్వారా రైతులు మరియు గ్రామీణ కళాకారులను సాధికార పరచాలని జిల్లా కలెక్టర్ తెలిపారు ఈ నారలను టెక్స్‌టైల్స్, చేతివృత్తి ఉత్పత్తులు, తాడులు, బ్రష్‌లు, కుషన్‌లు వంటి వివిధ ఉత్పత్తుల తయారీకి ఉపయోగపడుతున్నాయన్నారు. ఈ పర్యావరణ హిత ప్రక్రియకు కనీస యంత్రాలు కనీస నైపుణ్యం కలిగిన కార్మికులు అవస రమన్నారు, ఈ యూనిట్లు కోనసీమ లోని గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో కుటీర పరిశ్రమలకు అనువైనవ న్నారు, రైతులకు అదనపు ఆదాయం, సుస్థిరమైన గ్రామీ ణాభివృద్ధిని ప్రోత్స హిస్తుందన్నారు.అరటి నార సేకరణ యొక్క ప్రయోజనా లు తెలుపుతూ జనపనార కంటే 1.5 రెట్లు ఎక్కువ బలం కలిగినదని,వ్యర్థాలు లేని పర్యావరణ అనుకూల ప్రక్రియనీ కనీస యంత్రాలు కొద్దిపాటి నైపుణ్యం కలిగిన కార్మికులు అవసరమన్నారు జీవ అవక్షేపణ ఉత్పత్తుల తయారీ.వ్యవసాయ జీవ వ్యర్థాల తయారీ,అధిక ఎగుమతి సామర్థ్యం కలి గిన కుటీర పరిశ్రమలకు అనువైనదన్నారు.తక్కువ పెట్టుబడి, త్వరిత లాభాలు కలిగి ఉన్న పరిశ్రమన్నారు అరటి నార గ్రేడ్ లు అనువ ర్తనాలు,మృదువైన నార తో సింథటిక్ టెక్నాలజీతో కలిపి కలిపి అలంకారం వస్తువు లు బట్టలు హ్యాంగింగ్స్ టేబుల్ మ్యాట్లు, లేడీస్ బ్యాగ్స్, ఫ్లవర్ వేసెస్, పిల్లల టోపీలు, లాంప్ షేడ్స్ తయారు చేయవచ్చున ముతక నారతో కార్పెట్లు, డోర్ మ్యాట్స్, సున్నం/క్లీనింగ్ బ్రష్‌లు, కుషన్ తయారు చేయవచ్చున న్నారు

# వాడి వేడి గా సర్వ సభ్య సమావేశం....
# సభ నుండి వాకౌట్ చేసిన ఎంపీటీసీలు





**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్:** అల్లవరం మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం అల్లవరం మండల పరిషత్ అధ్యక్షుడు ఇళ్ల శేషగిరిరావు అధ్యక్షతన బుధవారం సమావేశం జరిగింది. ఈ సమావేశం లో శేషారావు ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పై సమీక్ష సమావేశం నిర్వహించారు.డిపార్ట్మెంట్ లు వారిగా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పై వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు మాత్రమే తమ శాఖల వివరాలు వివరించారు. అల్లవరం మండలం లో వ్యవసాయ అధికారి కె విజయ్ మాట్లాడుతూ యూరియా, ఎరువులు అన్ని అందుబాటులో ఉన్నాయి అని అన్నారు. పీఎం కిసాన్,అన్నదాత సుఖీభవ ద్వారా మండలం మొత్తానికి 4,661 మందికి 3.23 లక్షలు లబ్ధి చేకూరిందని అన్నారు. తహసీల్దార్ మాట్లాడుతూ 15 వేల స్మార్ట్ రేషన్ కార్డు లు మండలం వ్యాప్తం గా పంపిణీ చేశామని అన్నారు.ఎవరికైనా ఎటువంటి ప్రాబ్లెమ్ ఉన్నా తప్పులు ఉన్న సరిచేసుకోవడానికి అవకాశం ప్రభుత్వం ఇస్తుంది అప్పుడు అందరూ ఆ అవకాశాన్ని ఉపయోగించుకుని సరిచేసుకోవచ్చు అని ఆయన తెలిపారు.ఎంపీటీసీ లకు గౌరవ వేతనం రావడం లేదని సభ మద్యలోనే ప్రభుత్వం తీరు పై ఎంపీటీసీ సబ్యులు లు మండి పడ్డారు. తక్షణమే ఎంపీటీసీ ల గౌరవ వేతనం విడుదల చేయాలని కోరారు. ఇది ఇలా ఉండగా సామంతకుర్రు గ్రామానికి 1 కోటి 17 లక్షలు, గోడి గ్రామాల గురుకుల పాఠశాలలకు 20 లక్షలు అత్యధిక నిధులు ఇచ్చి ,మిగిలిన 19 గ్రామాలకు నిధులు ఇవ్వలేదని ఇది ఎంతవరకు సమంజసం అని సభలో నిలదీశారు.సభలో ప్రవేశపెట్టే తీర్మానం పై ఎంపీటీసీ సబ్యులు ఎవరు సంతకం చేయమని సభ నుండి బాయ్ కట్ చేసి సమావేశం నుండి వెళ్ళిపోయారు. ఎంపీటీసీ లు సభ నుండి వెళ్ళిపోవడం తో సర్పంచ్ లు వాళ్ళకి మద్దతుగా సమావేశం నుండి బయటకు వచ్చేశారు.కోరం లేకపోవడం తో సమావేశం ఆగిపోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ గౌరీ కుమారి, వైస్ ఎంపీపీ వడ్డీ గంగ, ఎమ్మార్వో ఎం వి వి నరసింహారావు, జడ్పీటీసీ కొనుకు గౌతమి, ఎంపీటీసీ లు కుసుమే కృష్ణమూర్తి,పులుగుగంటి రాజేశ్వరి ,వడ్డీ గంగ ,దొమ్మేటి శ్రీశాంతీ భవాని, గుబ్బల రంగనాథ స్వామి, నిచేనకోల్ల మౌనిక, చికిలే లిల్లీ, వివిధ గ్రామాల సర్పంచ్ లు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్టీ తగ్గింపు పై హర్షం వ్యక్తం చేసిన సర్పంచ్ విజయలక్ష్మి.



**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్:** అల్లవరం మండలం బోడసకుర్రు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పుట్టిన రోజు సందర్భంగా కాకినాడ కిరణ్ కంటి ఆసుపత్రి వారి ద్వారా, ఉచిత ఐ క్యాంపు శిబిరాన్ని గ్రామ సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఉచిత ఐ క్యాంపు ద్వారా గ్రామంలో ప్రజలకు కంటి పరీక్షలు మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందనీ,జీఎస్టీ తగ్గింపు పై పేద ప్రజల్లో ఆనందం నెలకొందనీ సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి అన్నారు.ఈ సందర్భంగా మోదీ ,నిర్మల సీతారామన్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు యాళ్ల వెంకట రామ్మోహనరావు(దొరబాబు), ఉపసర్పంచ్ అడపా వెంకటేశ్వరరావు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు అడపా శ్రీను, మండల అధ్యక్షులు కట్టా నారాయణమూర్తి, బిజెపి జిల్లా కార్యదర్శి సుంకర సాయి, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి మోకా సుబ్బారావు, బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ ఇళ్ల సత్యనారాయణ,టీడీపీ యువత అధ్యక్షులు ముత్యాల బాబీ,సొసైటీ డైరెక్టర్ మొయిల గణపతి,దొమ్మేటి రాధాకృష్ణ,అరవ చంటి, రేకాడి సత్యనారాయణ వర్మ, రొక్కాల నాగేశ్వరరావు,పాలక వర్గ సభ్యులు ఓలేటి పరమేశ్,చింతం శ్రీను,రోళ్ల శ్రీను, పంచాయతీ కార్యదర్శి బి ఆదిశంకరం,కూటమి నాయకులు,ప్రజాప్రతి నిధులు పంచాయతీ సిబ్బంది,సచివాలయం ఉద్యోగులు,హెల్త్ డిపార్ట్ మెంట్,ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలను అన్ని రకాల వసతులతో నిర్మించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించిన కలెక్టర్



**అమలాపురం జిల్లా ప్రతినిధి విశ్వం వాయిస్ న్యూస్ సెప్టెంబర్ 24:** స్థానికంగా పేరూరు నందు ప్రభుత్వ డిగ్రీ కళాశాలను అన్ని రకాల వసతులతో సౌకర్యవంతంగా నిర్మించ డానికి చర్యలు తీసుకుం టున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడిం చారు.. బుధవారం ఈ మేరకు పంచాయతీరాజ్ ఇంజనీర్లు ఈ ఎస్ ఎస్ కంపెనీ ఆర్కిటెక్స్ కార్తీక్ సాయి కాంట్రాక్టర్ యాదగిరి పంచాయతీ రాజ్ డివిజన ల్ ఇంజనీర్ రాజకుమార్ లతో భవన నిర్మాణ అంశాలపై క్షుణ్ణంగా చర్చించి మ్యాపులను భవన నిర్మాణ ప్లాను డ్రాయింగ్ విధానం మ్యాపులు, సమగ్ర ప్రాజెక్ట్ నివేదికలను(డి పి ఆర్) పరిశీలించి ఆమోదం జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్లాన్ చాలా చక్కగా అన్ని వసతులతో రూపొందిం చారని అదే స్థాయిలో డిపిఆర్లు కూడా రూపకల్పన చేయడం జరిగిం దన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ 2 కోట్ల సి ఎస్ ఆర్ నిధుల తో భవన నిర్మాణ అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు.

## తల్లి ఆరోగ్యంగా ఉంటే కుటుంబం సమాజం ఆరోగ్యంగా ఆనందంగా ఉంటుంది



**రావులపాలెం, జిల్లా ప్రతినిధి విశ్వం వాయిస్ సెప్టెంబర్ 24:** తల్లి ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబంతో పాటు సమా జం, ఆరోగ్యంగా ఆనందం గా ఉంటుందని గోపాలపు రం పీహెచ్సీ వైద్యులు డా క్టర్ కే స్వాతి తెలిపారు. బుధవారం స్థానిక మండల పరిధిలోని పొడగట్లపల్లి 2 సచివాలయం నందు స్వస్థ నారీ స్వస్తిక్ పరివార్ అభి యాన్ సందర్భంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని, ఆమె ప్రారంభించి మాట్లాడుతూ. గృహిణి ఆరోగ్యమే కుటుంబ సౌభాగ్యం అన్నారు.కుటుంబ బాధ్యతలు, వ్యక్తిగత ఆశయ సాధనలు, పిల్లల పెంపకం, కెరీర్ బాధ్య తలతో సతమతం అవుతు న్న మహిళలకు తమ వ్యక్తి గత ఆరోగ్యం, ఫిట్నెస్, శ్రేయస్సు పట్ల అలోచించే సమయం చాలా తక్కువగా ఉంటుందన్నారు. మహిళల ఆరోగ్యం, శ్రేయస్సుల పట్ల అవగాహన కల్పించడానికి ఈనెల 17 నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు స్వస్థనారి స్వస్తిక్ పరివార్ అభియాన్ కార్యక్ర మాన్ని ప్రతిష్టాత్మకం గా నిర్వహించి వైద్య సేవల తో పాటు మహిళల ఆరో గ్యం పట్ల అవగాహనను పెంపొంది స్తున్నామన్నారు మహిళా ఆరోగ్యం చాలా సంక్లిష్టతతో కూడి వలు నవాళ్ల మధ్య ఊగిసలాడుతూ ఉంటుంద న్నారు. మహిళలకు కౌమార దశ నుంచి వృద్ధాప్యం వరకు గర్భం దాల్చడం, పిల్లల్ని కనడం, రుతు స్రావ సమస్యలు, పిసిఓఎస్ సమస్యలు జీవితాంతం వెంటాడుతూనే ఉంటా యన్నారు. దీనికి తోడుగా ప్రతి చిన్న సమస్యను బూతద్దంలో చూస్తూ అనవసర ఆందోళన, నిరాశ, ఒత్తిడులు, పని ఆధార ఒత్తిడులు, సామాజిక కట్టుబాట్లకు లోనవుతూ నే ఉంటారన్నారు వీటన్నిం టినీ దృష్టిలో ఉంచుకొని ముఖ్యంగా మహిళలకు అనారోగ్యం, శారీరక సమస్యలు, మానసిక ఉద్రేకాలు, భావోద్వేగ సమస్యలను అదుపులో ఉంచుకోవాలన్నారు కుటుంబ బాధ్యతలు, పని ఒత్తిడులు, పిల్లల పెంపకం బాధ్యతలు, వ్యక్తిగత సమస్యల పట్ల సమతుల్యత సాధించ డానికి తమ ఆరోగ్యాలను సహితం పణంగా పెట్టడం జరు గుతోందన్నారు. మహిళల ఆరోగ్యం ఫిట్నెస్ సాధించుట వల్ల జీవనశైలి వ్యాధుల బారిన పడకుండా ఉండడం, మానసిక శ్రేయస్సు పెరగడం, శారీరక శక్తి జననం, సరైన సమయంలో నిద్ర పోవడం, ఏకాగ్రత పెరగడం, దీర్ఘ కాలిక ఆరోగ్య ప్రయోజనాలు కలగడం, శారీరక వ్యాయా మాలకు సమయం కేటా యించడం లాంటి ఉప యోగాలు కలుగుతాయన్నారు. ఈ కార్యక్ర మంలో ఎమ్మెల్యే హెచ్ పి పి ప్రమీల ఐసిడిఎస్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పనిగంటల పెంపు నిర్ణయం కుటమీ ప్రభుత్వ పతనానికి నిదర్శనం

**కాకినాడ, కలక్టరేట్ :విశ్వం వాయిస్ న్యూస్** రాష్ట్ర కూటమి ప్రభుత్వం పనిగంటల పెంచుతూ చేసిన తీర్మానాన్ని తక్షణం రద్దుచేయాలని, మహిళలచే రాత్రి వేళల్లో పనిచేయించడం మానుకోవాలని, ఏ రంగంలో పనిచేసే కార్మికునికైనా కనీస వేతనం 26వేలు చెల్లించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో కాకినాడ కలక్టరేట్ వద్ద నిరసన శిబిరాన్ని సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషాబాబ్జి ప్రారంభించారు. ఈ శిబిరానికి మద్దతుగా ఐసీసీటీయూ రాష్ట్ర కన్వీనర్ గొడుగు సత్యన్నారాయణ, రైతుకూలి సంఘం నాయకులు వల్లూరి రాజబాబు, లిబరేషన్ నాయకులు నాగేశ్వరరావు, సీపీఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాద్, పౌరసంక్షేమ సంఘం నాయకులు దూసర్లపూడి రమణరాజు, యూటీఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నగేష్, ఐ.ఎన్.టి.యు.సి జిల్లా అధ్యక్షులు తాళ్లూరి రాజు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వానికి పనిగంటల పెంపు నిర్ణయం మరణ శాసనంగా మారుతుందన్నారు. మూడు షిఫ్టులు, రెండు షిఫ్టులుగా మారడంతో ప్రతీ ముగ్గురిలో ఒకరి ఉపాధి పోతుందని, నిరుద్యోగులకు ఉపాధి అనేది కలగా మారిపోతుందని విమర్శించారు. పగలే మహిళలకు రక్షణ కల్పించలేని కూటమి ప్రభుత్వం రాత్రి వేళల్లో మహిళలు



పనిచేయించడం మానుకోవలన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ, అంతర్జాతీయ కార్మిక సంస్థ సంయుక్త సర్వేలో అధిక పనిగంటలవల్ల 30శాతం కార్మికులలో హృద్రోగ మరణాలు పెరుగుతున్నాయని, సుదీర్ఘ పనిగంటల వల్ల కార్మికుల మానశిక సమస్యలు పెరుగుతాయని, సరుకుల క్వాలిటీ పడిపోయి అంతర్జాతీయ పోటీలో నిలబడలేకపోతున్నాయని తెలిపిందన్నారు. కార్మికుల కుటుంబాలు ప్రభుత్వ నిర్ణయంవల్ల చిన్నాభిన్నం అవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. 8 గంటల పని విధానం ఉన్నప్పుడే అనేక పరిశ్రమల్లో 12 గంటలు పనిచేయించడం జరిగిందని, అధికారికంగా 12 గంటలు చేస్తే కార్మికులతో యజమాన్యాలు 14, 16 గంటలు పనిచేయించుకుని బానిసలుగా మారుస్తామని, తక్షణం రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని రద్దుచేయకపోతే పోరాటాలకు కార్మికులు, ఉద్యోగులు సిద్ధపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు సూర్యారావు, సహకార ఉద్యోగుల సంఘం నాయకులు కొలంక రాజు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, కోశాధికారి మలకా రమణ, దారపురెడ్డి క్రాంతి, పలివేల వీరబాబు, జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు మేడిశెట్టి వెంకటరమణ, అర్బన్ హెల్త్ సెంటర్ ఉద్యోగులు నాయుడు, దుర్గాప్రసాద్, రాజబాబు, రాజారావు, ఏపీ మెడికల్ రిప్రజెంటేటివ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చివుకుల వెంకటరావు, రాష్ట్ర కోశాధికారి దుంపలు ప్రసాద్, జిల్లా అధ్యక్షులు స్వామి, జిజిహెచ్ శానిటేషన్ వర్కర్స్ నాయకులు విజయ్ కుమార్, తలుపులమ్మ, లక్ష్మి, శేషు, రమేష్, మెస్ వర్కర్స్ యూనియన్ నాయకులు అనపర్తి ఏడుకొండలు, రూరల్ పారిశ్రమిక కార్మికులు తేజా, అజయ్, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ %ఌ% హెల్పర్స్ యూనియన్ నాయకులు విజయ, వసంత తదితరులు పాల్గొన్నారు

## బెన్నబాబుకు “ఇంటర్నేషనల్ పీస్ ఐకాన్” పురస్కారం




**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం అన్నవరం గ్రామానికి చెందిన ఆర్ఎంపి వైద్యుడు పదిలం బెన్నబాబును “ఇంటర్నేషనల్ పీస్ ఐకాన్” పురస్కారం వరించింది. బెన్నబాబు వృత్తి రీత్యా ఆర్.ఎం.పి. వైద్యునిగా అన్నవరం పరిసర ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందిస్తూనే ప్రవృత్తి రీత్యా మీడియా రంగంలో విలేకరిగా కొనసాగుతూ వైద్య సేవలకు తోడుగా వివిధ సామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతున్నందుకు ఆయన్ని ప్రశంసిస్తూ మరింత ప్రోత్సహించాలని, పదుగురికీ స్ఫూర్తి ప్రదాత కావాలని సంకల్పిస్తూ గ్లోబల్ పీస్ కల్చరల్ అసోసియేషన్ అధినేత డాక్టర్ రాజా యోనాహ్ ఈ పురస్కారానికి ఎంపిక చేసారు. కాకినాడ జేఎన్టీయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సి.ఎస్.ఆర్.కె. ప్రసాద్ తన ఛాంబర్లో ఈ ఇంటర్నేషనల్ పీస్ ఐకాన్ పురస్కారాన్ని బుధవారం బెన్నబాబుకు ప్రధానం చేశారు. జ్ఞాపికను, ప్రశంసా పత్రాన్ని బహకరించారు. 1993 లో కలకత్తాలోని మదర్ థెరీస్సా ఆశ్రమంలో మదర్ థెరీస్సాతో కలిసి కుష్టు వ్యాధిగ్రస్తులకు సేవ చేసిన సందర్భంగా 1993వ సంవత్సరం మే నెలలో మదర్ థెరీస్సా నుంచి పురస్కారాన్ని అందుకున్న పదిలం బెన్నబాబు దశాబ్దాల కాలంగా వైద్య సేవా రంగంలో అనేక సేవలను అందిస్తూ బేసిక్ మెడికల్ ప్రొవైడర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, రాష్ట్ర అనుభవ వైద్య సంఘాల సమాఖ్య పోలిట్ బ్యూరో సభ్యుడు, రాష్ట్ర సమాచార, ప్రచార శాఖ కార్యదర్శిగా, రెడ్ క్రాస్, సెయింట్ జాన్ ఆంబులెన్స్, ఇంటర్నేషనల్ హూమన్ రైట్ క్రైమ్ కంట్రోలు, నేషనల్ యాంటీ కరప్షన్ కమిషన్, క్రైమ్ కంట్రోల్ ఫౌండేషన్ సంస్థల జీవిత కాల సభ్యునిగా కొనసాగుతూ అనేక సామాజిక ప్రజాహిత సేవా కార్యమాలను చేస్తూన్నారు. ఈ క్రమంలో బెన్నబాబుకు పలు పురస్కారాలు వరిస్తూ వస్తున్నాయి. తనను ఈ తాజా పురస్కారానికి ఎంపిక చేసిన గ్లోబల్ పీస్ కల్చరల్ అసోసియేషన్ అధినేత డాక్టర్ రాజా యోనాహ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ పీస్ ఐకాన్ అవార్డు గ్రహీత డాక్టర్ పదిలం బెన్నబాబు మీడియాతో మాట్లాడుతూ తనను వరించిన ఈ తాజా పురస్కారం తనపై మరింత సామాజిక సేవా విధి బాధ్యతను పెంచిందన్నారు.

# మూడో రోజు ఘనంగా మహాశక్తి యాగం.. ’లలిత’ సినిమా పోస్టర్, ఆడియో ఆవిష్కరణ

**కాకినాడ రూరల్:విశ్వం వాయిస్ న్యూస్** “మహాశక్తి యాగం” లో భాగంగా ప్రతీ రోజూ అమ్మవారి ధ్యానంతో భక్తులు పూజలు చేయాలని, అమ్మవారి శక్తిని సాక్షాత్తు పరమాత్ముడే గుర్తించాడని శ్రీ పరిపూర్ణానంద స్వామి వారు అన్నారు. కాకినాడ శ్రీ పీఠంలో జరుగుతున్న “మహాశక్తి యాగం” కార్యక్రమం బుధవారం ఎంతో ఘనంగా జరిగాయి.మూడో రోజు శ్రీపీఠంలో వేంచేసియున్న ఐశ్వర్యంబికా అమ్మవారిని శ్రీ రాజమాతంగిదేవిగా అలంకరించారు.

**‘లలిత’ సినిమా పోస్టర్ ఆవిష్కరణ**

అమ్మవారి విశిష్టతను తెలియజేసేలా ‘లలిత’ అనే సినిమాను త్వరలో తెరకెక్కించనున్నారు. బుధవారం మహాశక్తి యాగం కార్యక్రమంలో భాగంగా వేదికపై లలితా సినిమా పోస్టర్, ఒక పాట ఆవిష్కరణ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పరిపూర్ణానంద స్వామి మాట్లాడుతూ అమ్మవారే ఒక అమ్మాయిగా వస్తే ఎలా వస్తుంది. అమ్మవారి వాహనం అయిన సింహంపై ఆ అమ్మాయి సినిమాలో కనిపిస్తుందన్నారు. ఆ అమ్మాయి ఆత్మాభిమానానికి, ఆత్మ గౌరవానికి చిహ్నం సింహ వాహనం అన్నారు. సినిమాలో హీరో హీరోయిన్ ను ముట్టుకోకుండానే చిత్రం నడుస్తుంది అన్నారు.ఇంతవరకు సినిమా చరిత్రలో ఇటువంటి సినిమా తీయలేదు అన్నారు.ఆ అమ్మాయిని చూస్తుంటే మనకు ప్రతి సీన్లో ఒక అమ్మవారు వస్తుందేమో అనే భయం కలుగుతుందన్నారు. కాస్మిక్ పవర్ క్రియేట్స్ అనే ఒక సంస్థ ద్వారా ఈ సినిమాని రూపొందిస్తున్నారన్నారు. ఇది ఒక సినిమా మాత్రమే కాదు. ఇందులో సిగ్గు ఉంది. నీతి ఉంది.మానము ఉంది. ఈ దేశం యొక్క ఆత్మాభిమానము ఉంది. ఈ జాతి యొక్క ఆత్మ గౌరవము ఉంది. ఈ ధర్మము యొక్క ప్రతిష్ట ఉంది. ఈ ప్రపంచానికి చాటి చెప్పే అత్యద్భుతమైన సందేశము ఉంది అన్నారు.గొప్ప సందేశాత్మకంగా చిత్రీకరణ ఉంటుందన్నారు.పాటలన్నీ నాగరాజు, మణి స్వరపరిచారన్నారు. కర్తృత్వము, భోక్తృత్వము అన్ని ఉన్న



జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు చిత్రాన్ని తీస్తున్నారన్నారు.ఆయన మామూలు కవి కాదు. వేదకవి. ఆయన శతకాలు ఎన్నో రాశారు. అమ్మవారిపై, శివుడిపై నారాయణుడిపై ఇలా అందరిపైనా పారడీలు రాశారన్నారు. ఈ పీఠం చైర్మన్ సుధీర్ రాజు ప్రొడ్యూసర్ గా ఈ సినిమాని ఒక అద్భుతమైన కావ్యం కింద చిత్రీకరించడంలో కృషి చేస్తున్నారన్నారు.

**ఈ సందర్భంగా జొన్నవిత్తుల మాట్లాడుతూ...**

మహాశక్తి యాగం ప్రారంభించినప్పుడు స్వామి వారు నన్ను ఇక్కడికి పిలిచారు. అప్పుడు నేను ఈ వైభవం అంతా చూసి నేను ఒక పద్యం వినిపించాను. అక్కడ ఈ వేదిక పైన ఈ స్వామి వారిని దర్శించి ఈ మహాశక్తి యాగంలో పాల్గొని ఈయన బోధనలు విన్నాను అన్నారు.అందుకే లలిత అనే ఈ సినిమాకి రచన చేశాను. తిన్నమనేని సుధీర్ రాజుకి ఈ కథ చెప్పిన వెంటనే స్పందించి నిర్మాతగా ముందుకు రావడం అభినందనీయమన్నారు. శరవేగంగా నాగరాజు సంగీత సారథ్యంలో ముందుకు రావడం జరిగిందన్నారు.లలిత పారాయణ చేస్తే ఆ ఫలమంతా సిద్ధించేలా చరణాలు రాయండి అని ఆదేశించారన్నారు. స్వామివారి ఆమోద ముద్రతో అద్భుతంగా దాన్ని రికార్డు చేశారు. ఈ పరమ పవిత్రమైన వేదిక పైన ఈ పరమ పవిత్రమైన పర్వ దినాలలో స్వామివారి అమృత హస్తాలతో ఈ పాట ఆవిష్కరణ అయ్యింది అన్నారు.ధర్మం కోసం నిలబడి ధైర్యంగా విమర్శిస్తూ పోరాడటం వంటి సన్నివేశాలు అన్నిటితో ఈ చిత్ర కథని రూపొందించండి అని స్వామి వారు చెప్పారన్నారు. అతి త్వరలోనే చిత్రీకరణకి వెళ్ళబోతున్నాం అన్నారు.ఈ సినిమాకి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ గా కొల్లి రామగోపాల్ చౌదరి గారు వ్యవహరిస్తున్నారన్నారు. కెమెరామన్ గా సురేందర్ రెడ్డి,ఎడిటర్ గా రమేష్ పని చేస్తున్నారని తెలిపారు.

**శ్రీ పీఠం చైర్మన్, సినిమా నిర్మాత పిన్నమనేని సుధీర్ రాజు మాట్లాడుతూ.....**

ఒక మంచి కాన్సెప్ట్ తో సమాజ హితం కోరి అమ్మవారు ఒక శక్తిని ఈ సమాజానికి చూపించాలని ఉద్దేశంతో జొన్నవిత్తుల స్వామీజీ వారికి చెప్పడం జరిగిందన్నారు. అమ్మవారు ప్రతిరూపనైన స్వామీజీ ధైర్యము, ధర్మము, ఆయన సొంతం. ఆయన అడుగుజాలలో ఉన్నాడని నిర్ణయించుకొని మేము కూడా ఈ సినిమాని తీయటానికి ముందుకు వచ్చి, సమాజానికి వేల మంది నుంచి లక్షల కోట్ల మందిలోకి మెసేజ్ వెళ్ళాలని ఉద్దేశంతో దేశ విదేశాల్లో ఉన్నవాళ్ళు కూడా దీన్ని చూసి తరింప చేయాలనే ఒక మంచి ఉద్దేశంతో లలితాదేవి యొక్క సినిమాని తీయడం జరుగుతుందని తెలిపారు.

## దేశవ్యాప్త పరిశుభ్రత కార్యక్రమం. ఏక్ దిన్, ఏక్ గంట,ఏక్ సాథ్ ను అధికారులు విధిగా నిర్వహించాలి....

**.... జిల్లా కలెక్టర్**



**కాకినాడ కలెక్టరేట్:విశ్వం వాయిస్ న్యూస్** జిల్లా, డివిజన్ ,మండల స్థాయిలోని, జిల్లా అధికారులు వారి శాఖ సిబ్బంది ఈనెల 25న ఉదయం 08:00 గంటలకు వారి సంబంధిత కార్యాలయాలలో “ఏక్ దిన్, ఏక్ ఘంటా, ఏక్ సాథ్” దేశవ్యాప్త పరిశుభ్రత కార్యక్రమం విధిగా నిర్వహించాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి ఉత్తర్వులు జారీ చేశారు.

స్వచ్ఛతా హీ సేవా (ఎస్ హెచ్ఎస్ ) 2025 ప్రచారం కింద పౌరులను తమ పరిసరాలను శుభ్రపరచడానికి మరియు పరిశుభ్రత సంస్కృతిని ప్రోత్సహించడానికి గౌరవనీయులైన భారత ప్రధానమంత్రి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని కాకినాడ జిల్లా కలెక్టర్ తెలిపారు. తదనుగుణంగా ఈ నెల 25 న ఉదయం 08:00 గంటలకు “ఏక్ దిన్, ఏక్ ఘంటా, ఏక్ సాథ్ దేశవ్యాప్త పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యాలు క్లీన్‌లినెస్ డ్రైవ్: బహిరంగ ప్రదేశాలలో , స్థానిక పరిశుభ్రత ప్రచార కార్యక్రమాలు నిర్వహించండం, వాటిలో పాల్గొనాలని ఆయన సూచించారు. బాధ్యతాయుతమైన అలవాట్లను అలవర్చు కోవాలన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించండి, వ్యర్థాలను వేరు చేయండి, ఇంట్లో కంపోస్ట్ చేయండి, పారిశుధ్య కార్మికులకు మద్దతు ఇవ్వండి , పారిశుధ్య కార్మికుల కష్టాన్ని గుర్తించి, వారిని అభినందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. స్వచ్ఛతా హీ సేవా పోర్టల్ మరియు అన్ని ప్రజా మాధ్యమాలలో అన్ని కార్యక్రమ వివరాలను అప్లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ అట్టి ఉత్తర్వులలో సూచించారు. జిల్లా, డివిజన్ ,మండల స్థాయిలోని అందరు అధికారులు వారి శాఖ సిబ్బంది 25.09.2025న ఉదయం 08:00 గంటలకు వారి సంబంధిత కార్యాలయాలలో జరిగే “ఏక్ దిన్, ఏక్ ఘంటా, ఏక్ సాథ్” దేశవ్యాప్త పరిశుభ్రత కార్యక్రమంలో తప్పకుండా పాల్గొని, స్వచ్ఛతా హీ సేవా పోర్టల్ మరియు అన్ని ప్రజా మాధ్యమాలలో అన్ని కార్యక్రమ వివరాలను అప్లోడ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని మున్సిపాలిటీలు, అన్ని పంచాయతీలు, విద్యాసంస్థలు, యువజన సంఘాలు , సమాజ సంస్థలు సహా అన్ని రంగాల నుండి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనాలని కాకినాడ జిల్లా కలెక్టర్ ఆ ఉత్తర్వులలో పేర్కొన్నారు

## టిడిఆర్ బాండ్ల కుంభకోణం చేపట్టిన వారిపై చర్యలు చేపట్టాలి....

**శాసనసభలో ప్రస్తావించిన కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు...**



**కాకినాడ సిటీ:విశ్వం వాయిస్ న్యూస్** గత వైసిపి ప్రభుత్వ పాలనలో కాకినాడ నగరం నందు ప్రభుత్వ భూములపై టిడిఆర్ బాండ్ల మంజూరు చేయించి దోచుకున్న వారిపై చర్యలు చేపట్టాలని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు బుధవారం శాసనసభలో ప్రస్తావించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ పాలనలో అప్పటి పాలకులు కాకినాడ నగరంలో ప్రభుత్వ భూములపై టిడిఆర్ బాండ్లు మంజూరు చేయించుకుని కార్పొరేషన్ సొమ్ములను దుర్వినియోగం చేశారని, టిడిఆర్ బాండ్ల కుంభకోణంపై అనేకసార్లు ఫిర్యాదు చేసినప్పటికీ అప్పటి వైసిపి ప్రభుత్వం అధికారులను సస్పెండ్ చేయడం, బదిలీలు చేయడం జరిగింది తప్ప టిడిఆర్ బాండ్లు మంజూరు చేయించుకున్న వారిపై ఎటువంటి చర్యలు చేపట్టలేదని, కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత టిడిఆర్ బాండ్ల కుంభకోణంపై విజిలెన్స్ దర్యాప్తు కూడా చేయడం జరిగిందని, కానీ నేటికీ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి 16 నెలలు కావస్తున్న టిడిఆర్ బాండ్ల కుంభకోణం దోషులపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని, టిడిఆర్ బాండ్ల కుంభకోణంపై సమగ్ర విచారణ చేపట్టి దోషులను శిక్షించాలని పేర్కొన్నారు.

## శాసన మండలిలో మంత్రి లోకేష్ ప్రకటన ప్రకారం మున్సిపల్ అవుట్ సోర్సింగ్ కార్మికులకు తల్లికి వందనంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలి....

.....సిఐటియు డిమాండ్...



**కాకినాడ సిటీ:విశ్వం వాయిస్ న్యూస్** శాసనమండలి లో కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు తల్లికి వందనం, సంక్షేమ పథకాలు అమలు పై జరిగిన చర్చ సందర్భంగా మంత్రి లోకేష్ ప్రకటన ప్రకారం మున్సిపల్ అవుట్ సోర్సింగ్ శానిటేషన్ వర్కర్స్ కి తల్లికి వందనం, సంక్షేమ పథకాలు అమలు చేయాలని సిఐటియు డిమాండ్ చేసింది. జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద మీడియాతో సిఐటియు నగర కో కన్వీనర్ పలివెల వీరబాబు మాట్లాడుతూ జి.ఓ.నెం 26 పేజీ 4 లో పేరా జి లో పేర్కొన్న విధంగా శానిటేషన్ వర్కర్స్ కి మరియు గ్రామీణ ప్రాంతాలలో 10 వేల రూపాయలు లోపు, పట్టణ ప్రాంతాల్లో 12 రూపాయలు లోపు జీతం కలిగిన వారికి తల్లికి వందనం అమలు చేయవచ్చని పేర్కొన్నారని తెలిపారు. దీనిపై కమీషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వారు రాష్ట్రంలో మున్సిపల్ కమిషనర్లు అందరికీ లేఖ రాసారని గుర్తు చేశారు. ఆ సమయంలో కాకినాడ నగర పాలక సంస్థ అధికారులను సిఐటియు సంప్రదించగా ఆనాడు వర్తించదని చెప్పారని తెలిపారు. జిల్లా కలెక్టర్ షన్మోహన్ కు విన్నవించగా 12000 రూ. లోపు జీతాలు గలవారికే తల్లికి వందనం వర్తిస్తుందని ఆనాడు చెప్పారన్నారు. కానీ మంగళవారం శాసనమండలి లో మంత్రివర్యులు లోకేష్ దీనిపై వివరణ ఇస్తూ శానిటేషన్ వర్కర్స్ కి జీతంతో నిమిత్తం లేకుండా తల్లికి వందనం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు ప్రకటించారన్నారు. అంగన్వాడీ, ఆశా వర్కర్స్ విషయంలో కూడా మంత్రివర్గం చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటుందని తెలిపారన్నారు. ఈ నేపథ్యంలో లోకేష్ ప్రకటన ప్రకారం కాకినాడ జిల్లా కలెక్టర్ వారు జోక్యం చేసుకుని, మున్సిపల్ అవుట్ సోర్సింగ్ శానిటేషన్ వర్కర్స్ కి తల్లికి వందనం సంక్షేమ పథకాలు అమలు చేయడానికి నగర పాలక సంస్థ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని సిఐటియు కోరుతుందన్నారు. ఈ సమావేశంలో పలివెల వీరబాబు తో పాటు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, నగర కన్వీనర్ మలక వెంకటరమణ, జిల్లా కమిటీ సభ్యుడు మేడిశెట్టి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## బోట్ క్లబ్ లో రామాయణ పెయింటింగ్స్ ప్రదర్శన....



**కాకినాడ సిటీ:విశ్వం వాయిస్ న్యూస్** స్థానిక బోటు క్లబ్ ఉద్యానవనంలో లయన్స్ క్లబ్ కాకినాడ స్టార్స్ ఆధ్వర్యంలో శ్రీరామ చరిత్ర పెయింటింగ్స్ ప్రదర్శన జరిగింది .ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు ప్రసాద్ నాయుడు మాట్లాడుతూ 24 వేల శ్లోకాలతో కూడిన రామాయణం మన భారతదేశంలో హిందూ ధర్మ చరిత్ర, సంస్కృతి, నడవడిక, నమ్మకాలు, ఆచారాలపై అనితరమైన ప్రభావం కలిగి ఉందన్నారు. అందులోని పాత్రలు ఆదర్శ జీవనానికి ప్రామాణికంగా నిలుస్తాయన్నారు. అటువంటి మహత్తరమైన రామాయణాన్ని ఫోటో ఇమేజ్ తో ఎం .రాజేశ్వరి ఫ్యాబ్రిక్ పై అద్భుతంగా పెయింటింగ్ చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ సంఘ అధ్యక్షులు అడబాల రత్న ప్రసాద్ ,కృష్ణంరాజు, కె. శ్రీరామరాజు, చింతపల్లి సుబ్బారావు, సూర్యనారాయణ తదితర వాకర్స్ పెయింటింగ్స్ ను తిలకించారు.

## ...గత వైసిపి ప్రభుత్వం పాలనలో దేవుని హుండీకే రక్షణ లేదు...

**....మాజీ మేయర్ సుంకర పావని**



**కాకినాడ సిటీ:విశ్వం వాయిస్ న్యూస్** దేశం లోనే ఎంతో పవిత్రంగా భావించే తిరుమల తిరుపతి దేవస్థానం లో దేవునికి కానుకగా భక్తులు వేసిన డబ్బును దోచుకోవటం మహా పాపం. గత వైసీపీ ప్రభుత్వ పాలనలోదొంగతనానికి పాల్పడిన రవి కుమార్ తో పాటు దీని వెనుకున్న వైసీపీ సూత్రధారులను వెంటనే అరెస్టు చెయ్యాలని బ్యానర్, ప్లే కార్డులు ప్రదర్శించి పోస్టర్ల ను పలు సెంటర్లలో అతికించి నిరసన తెలిపిన మాజీ మేయర్ మరియు తెలుగు దేశం పార్టీ రాష్ట్ర నిర్వాహక కార్యదర్శి సుంకర పావని తిరుమల కుమార్.



# బుద్ధవనం లైబ్రరీ టీమ్ మరియు అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ నాటక ప్రదర్శన

**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలంలో గల ఇనుగంటివారి పేట,ముగ్గళ్ల గ్రామాలకు చెందిన బుద్ధవనం లైబ్రరీ టీమ్ మరియు అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో సంఘం శరణం గచ్ఛామి అనే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర కలిగిన గొప్ప నాటక ప్రదర్శన ముగ్గళ్ల గ్రామంలో సెప్టెంబర్ 26న ప్రదర్శించబడుతుందని బుద్ధవనం లైబ్రరీ అధ్యక్షుడు గుడిసే వనరాజు స్వర్ణాంధ్ర ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ నందు జరిగిన మీడియా సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా వనరాజు మాట్లాడుతూ అంబేద్కర్ జీవితంపై స్ఫూర్తివంతంగా జరిగే నాటక ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంటుందని అన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో దృశ్య కావ్యంలా నాటక ప్రదర్శన ఉంటుందని ఈ నాటకంలో పలు దృశ్యాలకు ప్రేక్షకులు కన్నీటిపర్యంతమయ్యే విధంగా ఈ నాటక ప్రదర్శన ఉంటుందని అన్నారు. అంబేద్కర్ బాల్యం విద్యాభ్యాసం,




వివాహం, నిమ్నజాతుల హక్కుల కోసం చేసిన పోరాటాలు, రాజ్యాంగ రచనతో పాటు దేశ సేవలను ఈ నాటకంలో ప్రదర్శిస్తారని వనరాజు అన్నారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర సంఘం శరణం గచ్ఛామి నాటిక 800 ప్రదర్శనలు ఇచ్చిందన్నారు. ఈనాటిక అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ హైదరాబాద్ వారిచే ప్రదర్శించబడుతుందని తెలియజేశారు. ముగ్గళ్ల గ్రామంలో అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ వద్ద గల వాలీబాల్ గ్రౌండ్ నందు సాయంత్రం 6 గంటలకు ఈ నాటక ప్రదర్శన ఏర్పాటు చేయడమైనదని ఆయన అన్నారు. ఈ నాటక ప్రదర్శన పూర్తిగా ఉచితమని మండల వ్యాప్తంగా,జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రజలందరూ తప్పనిసరిగా హాజరై ఈ నాటిక ప్రదర్శనను వీక్షించాలని కోరుతున్నారని అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కొందరివాడు కాదని ఆయన అందరి వాడని చాటి చెప్పేందుకు ఈ నృత్య రూప నాటకాన్ని సినిమా తరహాలో ప్రదర్శించడం జరుగుతుందని అన్నారు. ఈ ప్రదర్శనకు చెందిన మరిన్ని విషయాలు తెలుసుకోవడానికి గోసాల రాజ్ కుమార్ 9966659208 గల ఫోన్ నెంబర్ను సంప్రదించవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇనుగంటివారి పేట,ముగ్గళ్ల గ్రామాల బుద్ధవనం లైబ్రరీ టీమ్ మరియు అంబేద్కర్ యూత్ పాల్గొన్నారు.

## జెడ్పీ హైస్కూల్ కు కంప్యూటర్,ప్రింటరు అందచేత



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక గౌతమ ఘాట్ లోని రాజమండ్రి వర్తకుల స్వచ్ఛంద సేవా సంస్థ చాంబర్ ఆఫ్ కామర్స్ ట్రస్టు ఉచిత సేవా కార్యక్రమాల్లో భాగంగా స్థానిక క్వారీ మార్కెట్ వద్ద ఉన్న జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్ వారి అభ్యర్దన మేరకు విద్యార్థినీ,విద్యార్థుల సులభ విద్యాభ్యాసం నిమిత్తం రూ.50 వేలు విలువ చేసే కంప్యూటర్, ప్రింటరు ప్రధానోపాధ్యాయుడు టి.సూర్యచంద్రరావుకు సోమవారం అందచేశారు. ట్రస్టు ఉపాధ్యక్షులు యియ్యపు మురళీధర్, కోసూరి సుబ్బరాజు,ట్రస్టు గౌరవ సలహాదారు అశోక్ కుమార్ జైన్,గౌరవ కార్యదర్శి బాలనాగు బలేష్ గుప్తా, ట్రస్టు డైరక్టర్లు మండవిల్లి వెంకటరాజు (రాజా),లక్కోజు వీరభద్రరావు(లక్కోజీ) సభ్యులు,సత్యవరపు గోపాలకృష్ణ, శిఘాకొల్లి సీతారామాంజనేయులు చేతుల మీదుగా అందచేసినట్లు గౌరవ కార్యదర్శి బాలనాగు బలేష్ గుప్తా తెలియచేశారు.

## ఆదిత్య కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవం.




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్డులో ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆదిత్య సంస్థల డైరెక్టర్ గంగిరెడ్డి అధ్యక్షత వహించారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ మరియు గతంలో ఆదిత్య డిగ్రీ కాలేజీలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్‌గా పనిచేసిన డా.పి.వెంకట రత్నం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎఫ్.ఎస్.ఎస్ సభ్యులు కె. సుధాకర్ పట్నాయక్, గౌరవ అతిథిగా విచ్చేశారు. డైరెక్టర్ గంగిరెడ్డి తన ప్రసంగంలో ఆదిత్య డిగ్రీ కాలేజీల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ల విజయాలు, సేవలను వివరించారు. ముఖ్య అతిథి డా. వెంకటరత్నం ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సేవా భావాన్ని ప్రశంసించారు. ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా. జి.వి.ఎస్. నాగేశ్వరరావు, పొలుకొండ సాయి, ఎ. సిరిష,డా. బి.హెచ్.వి.రామాదేవి ముఖ్య అతిథిని శాలువా మరియు జ్ఞాపికలతో సన్మానించారు. అలాగే ఎన్ ఎస్ ఎస్ కార్యక్రమాలలో సహాయం చేసినందుకు సుధాకర్ పట్నాయక్ ని కూడా సన్మానించారు.

## దుర్గమ్మ ఆలయంలో పాదరక్షల అపరాధంపై భక్తులు తీవ్ర ఆగ్రహం.

**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** శరన్నవరాత్రులు పురస్కరించుకొని కనకదుర్గ అమ్మవారిని ఒక్కొక్క రోజు ఒక్కొక్క అవతారంలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తూ అత్యంత భక్తి శ్రద్ధలతో విజయవాడ ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. బుధవారం ముగ్గురు వ్యక్తులు పాదరక్షలతో అమ్మవారి ఆలయంలో ప్రవేశించడంతో భవాని భక్తుల మనసులు తీవ్రంగా గాయపడ్డాయి. ఈ విషయాన్ని చరవాణిలో తిలకించిన భవాని భక్తులు తీవ్ర మనోవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంద్రకీలాద్రిపై నిర్లక్ష్యం వహించిన ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకొని, భవిష్యత్తులో ఇటువంటి పరిణామాలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# బాలికా సంరక్షణ పథకం బాండ్లకు నగదు చెల్లించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి

2023 లో మెచ్యూరిటీ అయినా వైసీపీ ప్రభుత్వం గాలికి వదిలేసింది

మనది మంచి ప్రభుత్వం కాబట్టి ఎల్.ఐ.సి.ద్వారా ఇచ్చేలా కృషి చేయాలి

అసెంబ్లీలో రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

హైదరాబాదు ఎల్.ఐ.సి.తో అధికారులు సంప్రదింపులు జరుపుతున్నారు

మంత్రి గుమ్మడి సంధ్యారాణి సమాధానం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** బాలికల నిష్పత్తిని ప్రోత్సహించేందుకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 2005 లో నాటి ప్రభుత్వం కుటుంబంలో ఒక ఆడపిల్ల ఉంటే రూ.లక్ష,ఇద్దరు ఆడపిల్లలు ఉంటే చెరో రూ.30 వేల వంతున రూ.60 వేలు జీవితబీమాసంస్థ(ఎల్.ఐ.సి) బాండ్లు జారీచేసిందని వాటిలో కొన్ని 2023 లో వైసీపీ ప్రభుత్వహయాంలో మెచ్యూర్ అయినా తలిదండ్రులకు నగదు చెల్లించలేదని, తమకు తెలియదని గాలికి వదిలేసిందని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ( వాసు) చెప్పారు. ఇప్పుడు మన ప్రభుత్వం మంచి ప్రభుత్వం కాబట్టి ఆ కుటుంబాలకు ఎల్.ఐ.సి ద్వారా నగదు అందేలా కృషి చేయాలని ఆయన కోరారు.బుధవారం అసెంబ్లీ సమావేశంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ తన నియోజకవర్గంలోని తలిదండ్రులు ఈ సమస్య తన దృష్టికి తీసుకువచ్చారని అందుకనే మంత్రికి తెలియ చేస్తున్నామని చెప్పారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఈ బ్యాండ్లు కలిగి ఉన్నవారిలో ఒక బాలిక ఉన్నవారి సంఖ్య 3,079,ఇద్దరు బాలికలు ఉన్నవారి సంఖ్య 20,947 అని, తన సిటీ నియోజకవర్గంలో ఒక బాలిక ఉన్నవారి సంఖ్య 1,284,ఇద్దరు ఆడపిల్లలు సంఖ్య 2,675 అని సిటీలో మొత్తం 3,959 అని ఆయన చెప్పారు. రాష్ట్ర పునర్విభజన గడువు ముగిసిందని, ఇప్పుడు వారిలో కొందరి బాండ్లు మెచ్యూరిటీ అయ్యాయని వారికి ఎల్.ఐ.సి ద్వారా నగదుఇప్పించేందుకు మన ప్రభుత్వం తరుపున చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు కోరారు. దీనిపై మంత్రి గుమ్మడి సంధ్యారాణి సమాధానం చెబుతూ 2005 కు ముందు చంద్రబాబు నాయుడు సీఎంగా ఉన్న సమయంలో బాలికలు పాఠశాలకు వెళ్ళడాన్ని ప్రోత్సహించాలని స్కూలులో చేరిన ఆడపిల్లకు వెంటనే రూ.500 ఇచ్చేవారని వారికి 18 ఏళ్ళ వయసు వచ్చి ఇంటర్మీడియెట్ పూర్తి చేశాక ఆ కుటుబానికి రూ. 20వేలు అందించాలనే సదుద్దేశంతో ఏర్పాటు చేశారని వివరించారు. తరువాత వచ్చిన ప్రభుత్వం దానిని మార్చి బాలికా సంరక్షణ పథకం బాండ్లను జారీ చేసిందని చెప్పారు. రాష్ట్ర విభజన జరిగినా ఈ పథకానికి మాత్రం విభజన జరగలేదని ఆ ప్రస్తుతం విభజన ఆంధ్రప్రదేశ్ లో వివిధ జిల్లాల వారీగా 4,39,943 మంది ఉన్నారని మంత్రి వివరించారు. ఈ నగదు మొత్తం హైదరాబాద్ ఎల్.ఐ.సి.లో ఉందని, కూటమి ప్రభుత్వం రాగానే అధికారులు నాలుగైదు సార్లు వారితో చర్చించారని ఆమె తెలిపారు. త్వరలో సీఎం చొరవతో మెచ్యూర్ అయిన బాండ్ల నగదు లబ్దిదారులకు అందేలా కృషి చేస్తామని, తాము మరలా వారితో సంప్రదింపులు జరపడానికి సిద్ధమని మంత్రి గుమ్మడి సంధ్యారాణి సమాధానం ఇచ్చారు.దీనిపై ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ గ్ వైసీపీ ప్రభుత్వం ఆ బాండ్ల విషయం గాలికి వదిలేసిందని విమర్శించారు. ఇప్పుడు మంత్రి వాస్తవాలు తెలియచేసినందుకు ధన్యవాదాలు చెబుతూ త్వరలో లబ్దిదారులకు బాండ్ల నగదు అందుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

# మహిళల అభ్యున్నతే కూటమి ధ్యేయం..

**రాజమహేంద్రవరం రూరల్,విశ్వం వాయిస్ న్యూస్:** కుటుంబాన్ని నడిపించేది మహిళలేనని వారు ఆరోగ్య పరంగా ముందుంటే ఆ కుటుంబం అభివృద్ధిలో ఉంటుందని తద్వారా ఆ సమాజం ఉన్నతంగా ఉంటుందని పలువురు నాయకులు పేర్కొన్నారు. రాజమహేంద్రవరం రూరల్ మండలం కాతేరు నాలుగవ సచివాలయం పరిధి అంగన్వాడి కేంద్రం ఆధ్వర్యంలో సామాజిక శ్రీమంతాల కార్యక్రమం బుధవారం నిర్వహించారు. 8వ రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమం లో భాగంగా శ్రీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పరిధిలో గర్భిణీ లకు సాంప్రదాయ బద్ధంగా శ్రీమంతాలు చేసి పౌష్టికాహారం కిట్టు పండ్లు అందజేశారు. అంగన్వాడీ టీచర్లు మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన బిడ్డలు కనేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు గర్భిణీలు ఆరోగ్య పరిరక్షణ కోసం తీసుకోవాల్సిన చర్యలు వారు తినే పౌష్టికాహార ప్రాధాన్యం ప్రసవ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు పై అవగాహన కల్పించారు. ఐసిడిఎస్ సిడిపిఓ జి గౌరమ్మ ఆధ్వర్యంలో ఐసిడిఎస్ సూపర్ సింహాచలం .గుల్జార్ బేగం పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా తిరుమల స్కూలు ప్రతినిధి నున్న కృష్ణ గంగినా



హనుమంతరావు , వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంగిన జాహ్నవి, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ మద్దా మణి, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ యానాపు ఏసు, అచ్చుల విజయకుమార్, ఎస్ ఆనంద్, ఆకుల నర్స వేణి, సోమల స్వామి, బివి రామారావు, తుమ్మల మురళి, వేముల చిన్న, నక్క దుర్గాప్రసాద్ , అంగన్వాడి, ఆశ కార్యకర్తలు, స్థానిక సచివాలయ సిబ్బంది, గ్రామ మహిళా సంఘ సభ్యులు స్థానిక పెద్దలు ప్రజలు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## డ్రగ్స్ రహిత దేశమే ధ్యేయంగా నమో యువ రన్ - బీజేపీ యువ మోర్చా ఆధ్వర్యంలో ర్యాలీ




**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ యువమోర్చా తూర్పు గోదావరి జిల్లా,ఆధ్వర్యం లో నమో యువ రన్ పేరుతో డ్రగ్స్ రహిత దేశమే ధ్యేయంగా ర్యాలీ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ ర్యాలీ లో భారీ ఎత్తున యువకులు, విద్యార్థులు ఈ రన్ లో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ రన్ కు ముఖ్య అతిథిగా రాజమండ్రి అడిషనల్ ఎస్పీ సుబ్బరాజు,బీజేపీ జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్ముల దత్తు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నర్సిపల్లి హారిక, బీజేపీ యువ మొర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు బేతిరెడ్డి ఆదిత్య, రాష్ట్ర కార్యదర్శి కందుకూరి మనోజ్ బాబు, రూరల్ అసెంబ్లీ కో - కన్వీనర్ నాయి బ్రాహ్మణ రాష్ట్ర యానాపు యేసు, బీజేపీ జిల్లా కార్యదర్శిలు స్వామి, సూర్య కిరణ్, బండి సత్యప్రసాద్, రవి శంకర్, ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షులు కాలేపు సత్య సాయి,వీర వీరాంజనేయ లు,యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కండవల్లి సాయి,బీజేపీ అర్బన్, రూరల్ మండల అధ్యక్షులు అధికార లక్ష్మీ,చింతపల్లి సతీష్, షేక్ సాజిద్, రామ కృష్ణ, బీజేపీ నాయకులు అడపా వరప్రసాద్,తగరం సురేష్,టి భారత్ గుప్తా, ఫణి గుప్తా,సిద్ధని వెంకట తదితరులు పాల్గొన్నారు.

## సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం.

సమావేశానికి రాని అధికారులకు షోకాజ్ నోటీస్.




**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** కోరుకొండ మండల సర్వసభ్య సమావేశం మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు వుల్లి సూర్యకుమారి బుజ్జిబాబు ఆధ్వర్యంలో సాదాసీదాగా నిర్వహించారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి పలువురు ప్రజా ప్రతినిధులు విచ్చేసిన, 11శాఖలకు సంబంధించిన అధికారులు రాకపోవడంపై ప్రజా ప్రతినిధులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత మూడు సమావేశాల నుండి పలు శాఖల అధికారులు రాకపోవడంపై ఎంపీడీవో ఉదాసీనతగా వ్యవహరించడం, ఆయా శాఖల అధికారులకు ఆయుధంగా మారింది. ప్రజా ప్రతినిధులతో పాటు ఎంపీడీవో బత్తిన అశోక్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ సమావేశానికి రాని అధికారులకు షోకాజ్ నోటీ జారీ చేస్తామన్నారు. వ్యవసాయ శాఖ, ఐసిడిఎస్, హార్టికల్చర్, హౌసింగ్, ఎన్ఆర్ఈజీఎస్ పలు శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కర్రి నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీ బొరుసు నాగమణి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు, సెక్రటరీలు పాల్గొన్నారు.

## న్యాయమైన డిమాండ్ల సాధనకు సచివాలయ ఉద్యోగుల ఆందోళన

**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ సచివాలయ ఉద్యోగుల జేఏసీ పిలుపు మేరకు ఆంధ్రప్రదేశ్ గ్రామవార్డు సచివాలయ ప్రభుత్వ ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో బుధవారం సీతా నగరం మండలంలో సచివాలయ ఉద్యోగులు నల్ల రిబ్బన్లు ధరించి ఆందోళన కొనసాగించారు.



సచివాలయ ఉద్యోగుల ప్రధాన డిమాండ్లు: ఉద్యోగులను మాతృ శాఖలకు పంపించాలి.జూనియర్ అసిస్టెంట్ స్కేల్ అమలు చేయాలి.నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలి.ప్రభుత్వ సెలవు దినాలలో బలవంతపు పనులు అప్పగించరాదు. ఉద్యోగుల ఇంటింటి సర్వే పేరుతో వేధింపులు నిలిపివేయాలి. ఆత్మగౌరవం కాపాడాలి ఈ కార్యక్రమంలో మండల సచివాలయ ఉద్యోగులు 100% పాల్గొని విజయవంతం చేశారు. జిల్లా కో కన్వీనర్ పి బాలరాజని మాట్లాడుతూ %-% "ఉద్యోగులు తమ విధులను బాధ్యతగా నిర్వహిస్తూనే కేవలం నల్లబ్యాడ్జీలు ధరించి ఆవేదనను ప్రభుత్వానికి తెలియజేస్తున్నామన్నారు. ప్రభుత్వం తమ ఆందోళన గుర్తించ్చిందని, చర్చలు జరపానున్నారని ఆమె అన్నారు. అయినప్పటికీ ఈ ఆందోళన 26వ తేదీ వరకు కొనసాగుతుంది" అని తెలిపారు

## ఘనంగా శ్రీరంగపట్నం త్రిసభ్య కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం.

- త్రిసభ్య కమిటీ సభ్యులకు అభినందనలు, ఘన సత్కారాలు.



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** శ్రీరంగపట్నం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం త్రిసభ్య కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం బొడ్డు వెంకటరమణ చౌదరి, బత్తుల వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం శ్రీరంగపట్నం సొసైటీ త్రిసభ్య కమిటీ అధ్యక్షులు అడపా వీరబాబు, కమిటీ సభ్యులుగా కొయిడాల వెంకటరమణ, దొడ్డి మంగ ఎన్డీఏ ఎన్డీఏ అతిరథ మహానాయకుల మధ్య ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి, రాజమహేంద్రవరం రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, బిజెపి మండల అధ్యక్షులు అడపా సుధీర్, పలువురు ఎన్డీఏ నాయకులు త్రిసభ్య కమిటీ సభ్యులను అభినందిస్తూ, పూలమాలవేసి సాల్వతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా త్రిసభ్య కమిటీ సభ్యులు శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ వెంకటలక్ష్మి దంపతులకు, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, పలువురు ఎన్డీఏ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. రైతుల సహాయ సహకారాలతో నష్టాలలో ఉన్న శ్రీరంగపట్నం సొసైటీని లాభాల బాటలో నడిపించడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎన్డీఏ నాయకులు, వివిధ సొసైటీల అధ్యక్షులు సిబ్బంది, డిసిసి బ్యాంక్ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దేవత పుట్టింటి సారే సమర్పించిన గ్రామ ప్రజలు

**విశ్వం వాయిస్ న్యూస్ కొవ్వూరు** సనాతన ధర్మాన్ని పరిరక్షిస్తూ ఆనాటి ఆచారాలను ఆచరిస్తూ గ్రామం సుభిక్షంగా ఉండాలని సంకల్పంతో గ్రామానికి రక్షగా ఉన్న గ్రామ దేవతలకు పుట్టింటి సారెను అందించే ఆచారానికి ఆరికి రేవుల గ్రామస్తులు శ్రీకారం చుట్టారని గ్రామం అంతా ఏకమై రాజరాజేశ్వరి శ్రీ పాసాలమ్మ అమ్మవారికి సారే అందించడం జరిగిందని ఆలయ కమిటీ సభ్యులు యనమదల సుబ్రహ్మణ్యం అన్నారు. శ్రీ దేవి శరన్నవరాత్రి వేడుకలలో మూడవరోజు శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారు అన్నపూర్ణాదేవిగా భక్తులకు





దర్శనమిచ్చారు. చావా రామకృష్ణ శ్రీనివాస్ దంపతులు, యనమదల సోమరాజు, శాంతి దంపతులు పీటలపై కూర్చొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ శరన్నవరాత్రి వేడుకలను పురస్కరించుకొని ఆరికి రేవుల గ్రామస్తులు మమేకమై శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారికి శ్రీ పాసాలమ్మ అమ్మవారికి ప్రతి ఇంటి నుండి చీర సారే లను అందించారు మేళ తాళాలతో మంగళ వాయిద్యాలతో భవాని దీక్ష మాలదారుల తో 500 మంది ముత్తైదువులు అమ్మవారికి చీర శారీలను అందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు యనమదల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ హైందవ సంస్కృతి ని పరిరక్షించుకోవడం లో భాగంగా గ్రామమంతా ఏకమై గ్రామ దేవతలకు చీరే సారెలను అందించడం జరిగిందన్నారు ఆనాటి సాంస్కృతి ఆచారాలను మరిచిపోతున్న తరుణంలో ఆరికరేవుల గ్రామంలో ఇలాంటి వేడుక చేయడం శుభ సూచకమన్నారు. ప్రతి గ్రామంలో ఇలాంటి వేడుకలు జరపాలని కోరారు.ఈ కార్యక్రమం లో ఆలయాకమిటీ సభ్యులు పోతుల ఎకోనారాయణ,యనమదల సుబ్రహ్మణ్యం, చావా వెంకటరావు, చావా రంగారావు, మద్దిపాటి లక్ష్మీ శ్రీనివాస్, గుత్త వెంకటరమణ, ఆరికరేవుల గ్రామస్తులులు పాల్గొన్నారు.

## మహిళలు ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వద్దు...
## డాక్టర్ వి భవాని...




**మండపేట టౌన్... విశ్వంవాయిస్ న్యూస్...** మహిళలు తమ ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించరాదని డాక్టర్ వి భవాని అన్నారు. మండపేట 15వ వార్డ్ సీతారామ కళ్యాణ మండపం లో బుధవారం స్వస్థ నారీ స్వసక్తి అభియాన్ పరివార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 15 వ వార్డ్ కౌన్సిలర్ గ్రంధి శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ భవాని గర్భిణీ స్త్రీలకు అన్ని వైద్య పరీక్షలు చేసి,తల్లీబిడ్డల ఆరోగ్యం కాపాడుకోవడానికి ముఖ్యమైన సూచనలు ఇచ్చారు. ఆరోగ్యం అనేది ప్రతి కుటుంబానికి ఆస్తి గా పేర్కొన్నారు.ముఖ్యంగా గర్భిణీలు ఐరన్, కాల్షియం టాబ్లెట్లు సమయానికి తీసుకోవాలన్నారు.క్రమంతప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. పోషకాహారం తీసుకోవడం చాలా అవసరమనీ పేర్కొన్నారు. శిశువు పుట్టిన తరువాత తప్పనిసరిగా తల్లిపాలను ఇవ్వాలన్నారు. అది శిశువుకు మొదటి రక్షణ కవచంగా తెలియజేశారు.గర్భిణీ స్త్రీలకు మందులు, పండ్లు, మెడికల్ కిట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, ఏఎన్ఎంలు,ఆశావర్కర్లు,అంగన్ వాడి కార్యకర్తలు,డ్వాక్రా ఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు.

## దశరా శెలవులకు ఊరెళ్తున్నరా.?
## ఈ జాగ్రత్తలు మర్చిపోకండి.

జిల్లా వ్యాప్తంగా పోలీసులు ఆధునిక పరిజ్ఞానంతో ఉచిత సేవలు

లాక్డ్ హౌస్ మోనిటరింగ్ సిస్టంను వినియోగించుకుని భద్రత పొందాలి

రాయవరం ఎస్సై డి సురేష్ బాబు



**రాయవరం,విశ్వంవాయిస్ న్యూస్:** దసరా పండుగ సమీపిస్తుండటంతో మండలం నుండి ఊళ్లకు వెళ్లేందుకు ప్రణాళికలు చేసుకుంటున్న ప్రజలకు రాయవరం ఎస్సై సురేష్ బాబు పలు హెచ్చరికలు జారీచేశారు. ఇంట్లో విలువైన వస్తువులు ఉంచుకొని కుటుంబ సభ్యులు అంతా కలిసి విహార యాత్రలకు, బంధువుల ఇళ్లకు, దైవదర్శనాలకు వెళ్తుండడంతో ఆ వస్తువులకు భద్రత లేకుండా పోతుందని, ఈ సమయంలో దొంగతనాలు జరగడానికి ఎక్కువ అవకాశం ఉంటుంది కనుక పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని సూచించారు. ఇంటి నుండి బయటకు బయలుదేరే ముందు మీ ఆభరణాలు, విలువైన వస్తువులను బ్యాంక్ లాకర్ల లో ఉంచుకోవాలన్నారు, బయటి గేటును లోపలి నుండి లాక్ చేయాలని, గేట్లు తాళం వేసి సాధ్యమైనంతవరకు ఎవరికి( నేరస్థులకు) కనిపించకుండా చూసుకోవలన్నారు. లాక్ చేయబడిన తలుపులను డోర్ కర్టెన్ల తో మూసి ఉంచాలని, ఇంట్లో కొన్ని లైట్లు వెలిగించాలన్నారు. దూరంగా వెళ్ళేముందు ఇంటిని చూసేందుకు స్థానిక పోలీస్ స్టేషన్ లో లేదా విశ్వసనీయ వ్యక్తులు, ఇరుగు పొరుగు వారికి మాత్రమే తెలియజేయాలన్నారు. ప్రయాణ ప్రణాళికలను సోషల్ మీడియాలో లేదా ఇతరులకు వెల్లడి పరచొద్దని వివరించారు, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వ్యాప్తంగా దొంగతనాలను నివారించడానికి, పోలీసులు అందిస్తున్న అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకోవాలని, లాక్డ్ హౌస్ మోనిటరింగ్ సిస్టం ఏర్పాటుకు 9440904843, 9154875500 నెంబర్లను సంప్రదించాలని ఈ సౌకర్యం పూర్తిగా ఉచితమని వివరించారు. రాయవరం మండలంలోని ప్రజలు ఈ ఉచిత పోలీసు సేవలను వినియోగించుకొని తమ విలువైన సామాగ్రిని క్షేమంగా ఉంచుకోవాలని, ఈ సందర్భంగా అనుమానాస్పద వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ కు లేదా 112 నెంబర్ కు డయల్ చేయాలని ఎస్సై సురేష్ బాబు తెలిపారు.

## జాతీయ రహదారిపై ప్రత్యేక నిఘా జిల్లా ఎస్పీ..



**కాకినాడసిటీ : విశ్వం వాయిస్ న్యూస్** జాతీయ రహదారిపై పార్కింగ్ నిషేధంపై జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. నేషనల్ హైవే 16 మీద ఆగి ఉన్న వాహనాల వలన రోడ్డు ప్రమాదాలు జరుగకుండా నివారించడానికి గాను విజయవాడ కు చెందిన కెవై సొల్యూషన్స్ సంస్థతో ప్రత్యేక సాఫ్ట్వేర్ డెవలప్ చేయించి(యాంటీ పార్కింగ్ లేజర్ సిస్టం) ద్వారా జాతీయ రహదారి 16 మీద ఏదైనా వెహికిల్ పార్కింగ్ చేస్తే వెంటనే అయిదుగురు పోలీస్ అధికారులకి సైరన్, ఎస్సెమ్మెస్ ఫోన్ ద్వారా అలెర్ట్ చేయడం జరుగుతుంది.తద్వారా సదరు వాహనాన్ని హైవే మీద నుంచి పక్కకు పెట్టించడం జరుగుతుంది. సదరు వాహనాన్ని హైవే మీద నుంచి తీసే వరకు కూడా ఆ ప్రాంతంలో సైరన్ మోగుతూనే ఉంటుంది.ఎస్పీ బిందుమాధవ్ ప్రత్యేక శ్రద్ధ పెట్టి తయారు చేయించి ప్రస్తుతం గండేపల్లి మండలం తాళ్లూరు గ్రామ పరిధిలో ట్రయిల్ రన్ చేయడం జరిగింది.బుధవారం నుండి ఈ సేవలు అందుబాటులోకి వచ్చాయి. వెనుక నుండి ఆగి ఉన్న వాహనాలను డీ కొట్టి జరిగే ప్రమాదాలు నివారించడానికి పూర్తిగా ఉపయోగ పడుతుంది.

## ప్రపంచ శాంతి అందరి బాధ్యత: జె.ఎన్.టి.యు వీసి ప్రొఫెసర్ సి.ఎస్.ఆర్.కె ప్రసాద్....

**గ్లోబల్ పీస్ %ఒ% కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పీస్ ఐకాన్ 2025 అవార్డ్స్ ప్రదానం...**



**కాకినాడ సిటీ:విశ్వం వాయిస్ న్యూస్** ప్రతి ఒక్కరూ ప్రపంచ శాంతి కోసం అహర్నిశలు కృషి చేయాలని జె.ఎన్.టి.యు ఉప కులపతి ప్రొఫెసర్ సి.ఎస్. ఆర్.కె. ప్రసాద్ అన్నారు. ప్రపంచ శాంతి దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్లోబల్ పీస్ %ఒ% కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పీస్ ఐకాన్ 2025 అవార్డు కార్యక్రమం వీసి ఛాంబర్ లో ఏర్పాటయింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో ప్రస్తుతం ఎక్కడ చూసినా అశాంతి నెలకొని ఉందన్నారు. ఇందుకు మనుషుల్లో మానవత్వం లోపించడమే ప్రధాన కారణంగా ఆయన వెల్లడించారు. మానవత్వం మరిచిపోతే వినాశనం పెరిగిపోతుంది అన్నారు. తద్వారా అశాంతి నెలకొంటుంది అన్నారు. ప్రజలంతా శాంతి సమాధానంతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. గ్లోబల్ పీస్ %ఒ% కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ అద్దంకి రాజా మాట్లాడుతూ ప్రపంచ శాంతి కోసం పాటుపడిన వారిని గుర్తించి వారిని సత్కరించవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అనంతరం ప్రపంచ శాంతి కోసం కృషి చేసిన విశిష్ట వ్యక్తులు డాక్టర్ గీసాల శ్రీనివాస్(రాజు), డాక్టర్ మానికిరెడ్డి సత్యనారాయణ, డాక్టర్ విప్పర్తి ఐజక్ న్యూటన్ పండు, డాక్టర్ చవ్వకుల సూర్య నరేష్ బాబు, గెడ్డం శివ, డాక్టర్ పాడిలం బెన్న బాబు లను జ్ఞాపిక, ప్రశంసపత్రం, మెడల్ నిచ్చి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సామాజిక వేత్త డా.తురగా సూర్యారావు హాజరయ్యారు.

## సైబర్ నేరగాళ్ళ వలలో పడకుండా జాగ్రత్త వహించాలి

పొరపాటున మోసపోతే 1930కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలి

రాయవరం ఎస్సై డి సురేష్ బాబు సూచన



**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్:** మోసపూరిత లోన్ యాప్ లు, గుర్తింపు లేని లింకులను ఓపెన్ చేయడం ద్వారా సైబర్ మోసగాళ్ల వలలో పడి ఇల్లు గుల్ల చేసుకోవద్దని రాయవరం ఎస్సై డి సురేష్ బాబు సూచించారు. రాయవరం మండలం, వెంటూరు గ్రామంలోని ప్రజలకు, బుధవారం సైబర్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమాన్ని ఆయన ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఎస్సై సురేష్ బాబు మాట్లాడుతూ, తెలియని వ్యక్తులు ఎవరైనా కాల్ చేసి ఒటిపి లు అడిగినా, లింక్ లను పంపి క్లిక్ చేయమని ప్రోత్సహించినా అలా చేయొద్దని, ఆన్లైన్ లో జాబ్స్ అని, కొంత డబ్బులు పంపిస్తే మీకు రెట్టింపు డబ్బులు వస్తాయని చెప్పి మోసం చేసే ప్రయత్నం చేస్తారని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏదైనా ప్రోడక్ట్ మీకు లాటరీలో తగిలిందని చార్జెస్ నిమిత్తం డబ్బులు పంపాలని చెప్పిన మీరు నమ్మవద్దని తెలియపరచారు. తెలియక మోసపోయి ఏదైనా సైబర్ నేరం జరిగినట్లయితే వెంటనే 1930కి ఫోన్ చేసి సంబంధిత వివరాలు చెప్పాలని, తద్వారా సైబర్ మోసాలకు అడ్డుకట్ట వేసినట్లుగా ఉంటుందని తెలియపరిచారు. సైబర్ నేరము జరిగిన వెంటనే పోలీస్ స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెంటూరు గ్రామ సర్పంచ్ వాసంశెట్టి వెంకటరావు, వైస్ సర్పంచ్ నున్న కృష్ణ ప్రదీప్, గ్రామ పెద్దలు రిమ్మలపూడి వేణుగోపాల దొర, పంచాయతీ సెక్రటరీ కోటి రామకృష్ణ, దేవల్ల వెంకటరావు,దేవి శ్రీను,రాయవరం పోలీస్ కానిస్టేబుల్ గన్నియ్యా, మహిళ పోలీసులు ఇతర గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## టిడ్కోలో వెలసిన అమ్మవారిని దర్శించుకున్న మాజీ చైర్ పర్సన్ ప్రకాష్...



**మండపేట టౌన్... విశ్వంవాయిస్ న్యూస్...** శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మండపేట పట్టణంలో అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. మూడవ రోజు బుధవారం అమ్మవారు అన్నపూర్ణాదేవి అలంకరణలో దర్శనమిచ్చారు. పట్టణంలోని పలు వీధుల్లో ఏర్పాటు చేసిన మండపాల వద్ద అన్నపూర్ణాదేవి అలంకరణలో ఉన్న అమ్మవారికి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండపేట మున్సిపల్ మాజీ చైర్మన్ చుండ్రు శ్రీ వరప్రకాష్, ఏపీ ఎమ్మార్పీఎస్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు బుంగ సంజయ్ కలిసి గొల్లపుంత రోడ్డులోని టిడ్కో అపార్ట్మెంట్లలో వెలసిన అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు వీరికి ఘన స్వాగతం పలికి సాలువాలతో సత్కరించారు. ప్రకాష్ మాట్లాడుతూ కనక దుర్గమ్మ కరుణకటాక్షాలు ప్రజలపై ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. నవరాత్రి సందర్భంగా అన్నపూర్ణాదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు ధనధాన్యాలతో ప్రజలకు ఐశ్వర్యాన్ని ప్రసాదించి చల్లగా చూడాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## రోడ్డు పనుల్లో అలసత్వం వద్దు...

మున్సిపల్ చైర్ పర్సన్ రాణి...



**మండపేట టౌన్... విశ్వంవాయిస్ న్యూస్...** రోడ్డు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, త్వరగతిన పనులు పూర్తి చేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ దుర్గారాణి అన్నారు. పట్టణంలోని పలు వార్డుల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను బుధవారం పరిశీలించారు. 8వ వార్డులో బీపీఎస్ గ్రాంట్ రూ 4.10 లక్షలతో నిర్మిస్తున్న సీసీ డ్రైన్ పనులను, 19వ వార్డులో రూ 9.40 లక్షలతో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. కాంట్రాక్టర్లకు నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరగా పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమాలలో వైస్ చైర్మన్ వేగుళ్ళ నారయ్య బాబు,కౌన్సిలర్ మందపల్లి రవికుమార్,మున్సిపల్ డిఈ కే శ్రీనివాస్,కొడమంచిలి భాస్కరరావు, మందపల్లి సుధాకర్, దార్ల అబ్రహం అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ వైఫల్యాలని కూటమి ప్రభుత్వంపై నెట్టవద్దు

వైసీపీ నాయకులకు కూటమి నేతలు హెచ్చరిక.

ప్రజలకు జవాబుదారీగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది

నిధులు విడుదల కాకపోవడమే రహదారి నిర్మాణానికి ఆలస్యం



**విశ్వం వాయిస్ న్యూస్– కాజులూరు** ప్రజలకు జవాబుదారీగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని గత ప్రభుత్వ హయాంలో చేసిన తప్పిదాలను కూటమి ప్రభుత్వంపై మోపి ప్రజల్లో మన్ననలు పొందడానికి ప్రయత్నిస్తే చూస్తూ సహించబోమని కాజులూరు మండలానికి చెందిన పలువురు కూటమి నేతలు పలువురు హెచ్చరించారు. ఈ మేరకు మండల కేంద్రమైన కాజులూరులో ఉమ్మడి పార్టీ కార్యాలయం నందు గొల్లపాలెం – కుయ్యేరు రహదారి పనులు నిలిచిపోవడంపై స్థానిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు అన్యం శ్రీరామచంద్రమూర్తి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా పనిచేస్తుందని ఇక్కడ రహదారికి 13 సంవత్సరాలు క్రితమే నాటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి చేతులమీదుగా శంకుస్థాపన చేసి అంచెంచలుగా గత పాలకులు కాలయాపన చేశారని పేర్కొన్నారు. ఈ రహదారి విషయంలో సుమారు 14 కోట్ల రూపాయలు బిల్లులు రాకపోవడంతో రహదారి పనులు కాంట్రాక్టు చేయటానికి ముందుకు రావటం లేదని పేర్కొన్నారు. ఇప్పటికే 2025 –26 ఆర్థిక సంవత్సరానికి ఈ నిధులు వచ్చేలా మంత్రి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. బిజెపి కోనసీమ జిల్లా ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను కూటమి ప్రభుత్వంపై వేసి ప్రజల్లో మన్ననలు పొందటానికి ప్రయత్నం చేస్తున్నారని, గతంలో అభివృద్ధిని మరిచి సంక్షేమపై దృష్టి పెట్టిన నాటి పాలకులు మొత్తం భక్షించి రహదారులకు వచ్చే బిల్లులు సైతం కాంట్రాక్టులకు ఇవ్వకుండా వేరే పథకాలు మళ్లించిన సంఘటనలు లేవా అని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వాన్ని విచ్ఛిన్నం చేయాడానికి ప్రయత్నాలు చేస్తే మీ పప్పులు ఉడకవని , ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సంయుక్త కృషితో జరుగుతున్న రాష్ట్ర అభివృద్ధి ని శంకించడానికి అర్హత లేదని పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ దృష్టిలో పెట్టుకుని నరేంద్ర మోడీ రాష్ట్ర అభివృద్ధికి మరింత కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.ఇప్పటికే గ్రామాల్లో సిసి రోడ్లు నిర్మాణం చేపట్టి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. గతంలో ఐదు ,పది సంవత్సరాలు పాలన చేసిన నేతలు మళ్లీ తమ వారసులను దింపే ఆలోచనలో ప్రజల మధ్య విష ప్రయోగాలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు . గత పాలకులను ఏకరువుపెట్టే రికార్డులు తయారవుతున్నాయని త్వరలో ప్రజల్లోకి తీసుకెళ్ళారు న్నట్లు పేర్కొన్నారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ బాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అంటే అభివృద్ధి సంక్షేమమేనని వాటికి కట్టుబడి ఉందని అందుకనే చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగా రాష్ట్ర ప్రజలు ఎన్నుకున్నారని పేర్కొన్నారు. ఈరహదారి పనిపై మంత్రి సుభాష్ కృషి చేస్తున్నారని, ఇటీవల కాలంలో ఈరహదారిపై కొన్ని దుష్టశక్తులు విషప్రచారం చేయడాన్ని ఆయన తప్పుబట్టారు. ఈ రహదారి విషయంలో ప్రజలయితే ఇబ్బందులు పడుతున్నారని తెలుగుదేశం పార్టీ అభివృద్ధి విషయంలో ముందుంటుందని బిల్లులు లేట్ అయిన కారణంగానే రహదారి పనులు నిలిచిపోయాయని పేర్కొన్నారు. ఈవిషయం మంత్రి సుభాష్ ప్రజలకు తెలిసేలా సమావేశం ఏర్పాటు చేసి చెప్పమన్నట్లు డాక్టర్ బాబు ఈసంధర్భంగా పేర్కొన్నారు. కూటమి నాయకులు దేగల సతీష్ వనుం వీరబ్రహ్మం, దడాల నాగార్జున, తదితరులు రహదారిపై మాట్లాడారు కార్యక్రమంలో జనసేన మండల పార్టీ అధ్యక్షులు బోండా వెంకన్న,యాళ్ల రవి, వెంకట్రావు, అప్పారావు, పలువురు కూటమినేతలు పాల్గొన్నారు.

## దుకాణాలు, సంస్థల (సవరణ) బిల్లు 2025 ఆమోదం శుభపరిణామం

మంత్రిని అభినందించిన కార్మిక సంఘాల సభ్యులు

ఉద్యోగ భద్రతకు కఠిన నిబంధనలు అమలు అభినందనీయం.. మంత్రి వాసంశెట్టి సుభాష్



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ఆమోదం పొందిన దుకాణాలు, సంస్థల (సవరణ) బిల్లు 2025 కార్మికులు, యజమానులకు మంచి జరగనుందని, రోజువారీ పని గంటలు 8 నుండి 10కి పెంచినా, వారానికి 48 గంటలకే పరిమితం చేయడం వల్ల కార్మికులకు వారంలో రెండు రోజుల విశ్రాంతి లభించనుంది. ఓవర్టైమ్ గంటలు 150 నుండి 140కి తగ్గించబడగా, మహిళా కార్మికులకు రాత్రి 8 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు పని చేసే అవకాశం కల్పించడంతో పాటు వారి భద్రతకు అవసరమైన చట్టపరమైన రక్షణలు కూడా ఏర్పాటు చేయడం పట్ల కార్మిక సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. అలాగే, ముందస్తు నోటీసు లేకుండా ఉద్యోగం నుండి తొలగించకుండా కఠిన నిబంధనలు అమలు చేయడం ద్వారా కార్మికుల హక్కులు మరింత బలపరచబడటం తో కూటమి ప్రభుత్వం కార్మికుల పక్షపాతి అని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి వాసం శెట్టి సుభాష్ ని కార్మిక సంఘాలు, సచివాలయంలోని మంత్రి చాంబర్లో కలిసి అభినందనలు తెలిపారు.

## మేమంతా ఒక్కటే రూరల్ ప్రెస్ క్లబ్.
## విభేదాలకు స్వస్తి.



**కాకినాడ రూరల్: విశ్వం వాయిస్ న్యూస్.** అందరూ ఐక్యతతో ముందుకు వెళ్దామని ఉద్దేశంతో ప్రెస్ క్లబ్ కోకినాడ రూరల్ అధ్యక్షుడు సీనియర్ పాత్రికేయులు వివిఎస్ ప్రకాశరావు అధ్యక్షతన యూనియన్ అన్ని ఒకటే అనే ఉద్దేశంతో ఎమ్మెల్యే పంతం నానాజీ ఐకమత్యంగా ఉండాలనే తెలిపిన నేపథ్యంలో బుధవారం మండల అభివృద్ధి కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో పాత్రికేయులు మంతెన శ్రీనివాస్ వర్మ, అనిశెట్టి పరమేష్, పైలా శ్రీను, బి వెంకట్, శ్రీహరి లో యూనియన్ లో కలిసి ప్రకాష్ కు దుస్సాలువ కప్పి ఘనంగా సత్కరించి సన్మానం చేశారు మేమంతా ఒకటే యూనియన్ లో ఉండాలని ఉద్దేశంతో ప్రకాష్ నాయకత్వంలో మేము ముందుకు వెళ్తామని ఇప్పటికే 35 మంది యూనియన్ లో ఉన్నారని మిగిలిన వారు కూడా త్వరలో వస్తారని ప్రకాష్ రావు, మంతెన శ్రీనివాసులులో తెలియజేశారు.

## పశువులకు ఉచిత దానా పంపిణీ



**ఎటపాక విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి జిల్లా ఎటపాక మండలం నెల్లిపాక ప్రాంతీయ పశు వైద్య శాల వరదచేత మేత దొరకని ప్రాంతాల పశువులకు సంబంధించిన రైతులకు గవర్నమెంట్ వారు అందించిన ఉచిత పశువుల దాన బస్తాలను పంపిణీ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో నెల్లిపాక గ్రామ సర్పంచ్ గారైన కోర్స భద్రమ్మ గారు గ్రామ వార్డ్ మెంబర్ అయిన మాణికల వీరస్వామి గారు అలాగే సహాయ సంచాలకులు డాక్టర్ ఉంగరాల వెంకటేశ్వరరావు గారు వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ గారైన క్రీ పుత్ర రత్నం గారు పశుగణ సహాయకులైన తలారి ప్రభాకర రావు గారు , పశు సంవర్ధక సహాయకులైన తెల్లం నాగరాజు గారు మరియు ఎటపాక గ్రామ వివిధ పంచాయతీల రైతులు పాల్గొని ఉచితంగా పంపిణీ చేయబడిన దాన కట్టలను తీసుకువెళ్లడం జరిగినది ఈ విషయమై రైతులు సానుకూలంగా స్పందించి సరైన సమయానికి పశువులకు ఉచిత దాన పంపిణీ చేసిన ప్రభుత్వమునకు గవర్నమెంట్ వారికి ధన్యవాదాలు తెలిపినారు

## వెలుగులో జరిగిన అవినీతిపై విచారణ చేసి, మాకు న్యాయం చేయండి

**చింతూరు ఐటీడీఏ ముందు ఎర్రంపేట డ్వాక్రా గ్రూపు మహిళల ఆందోళన**



చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్: వెలుగులో 2018 లో జరిగిన వెలుగు అవినీతిలో భాగంగా క్రాంతి సేన వివో, కావేరి వివో లాలో కింది నుంచి పై వరకు అధికారుల చేతివాటంతో 35 లక్షల రూపాయలు అవినీతి జరిగిందని దాని వలన ఈ రెండు గ్రూపుల్లో ఉన్న 200 మంది మహిళలు నష్టపోయారని తక్షణమే అధికారులు మీద చర్యలు తీసుకొని, అవినీతికి పాల్పడిన సొమ్మును రికవరీ చేసి, మాకు న్యాయం చేయాలని ఎర్రంపేట గ్రామ మహిళలు ఐటిడిఏ మందు ఆందోళన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కన్నారావు, సిఐటియు నాయకులు వెంకట్, గిరిజన సంఘం నాయకులు సురేష్ లు మహిళలకు మద్దతుగా నిలబడి అధికారులపై చర్యలు తీసుకోవాలని నినదించారు. అధికారులు చేసిన తప్పుకి వెలుగు ద్వారా ఈ మహిళలకి కొత్త లోన్లు ఇవ్వడానికి కూడా ఇప్పుడున్న అధికారులు చొరవ చూపడం లేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. జరిగిన అవినీతిపై ఉన్నత అధికారులకు అనేకసార్లు ఫిర్యాదులు చేసిన ఆడిట్ కమిటీ వేసి ఆడిట్ చేసి అవినీతి జరిగిన మాట వాస్తవం అని తేల్చారని అన్నారు. కానీ ఆరు,ఏడు సంవత్సరాలు కావస్తున్న అవినీతి అధికారులపై సొమ్ము రికవరీ చేయకపోవడం ధర్మర్గం అని అన్నారు. అధికారుల ఒత్తిడి వలన రికవరీ కావలసిన సొమ్మును నీరు కార్చారని విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు తమకు న్యాయం చేసి అవినీతి సొమ్మును రికవరీ చేయాలని, కొత్త లోన్లు సభ్యులకు వచ్చే విధంగా సమస్యను పరిష్కారం మహిళల కోరారు. అనంతరం పిఓ కి వినతి పత్రం ఇచ్చారు. పిఓ మాట్లాడుతూ ఒక నెల రోజుల్లో సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎర్రంపేట మహిళలతోపాటు గ్రామ పూజారి రాజు, నాగార్జున, సుబ్బారావు, సాయి తదితరులు పాల్గొన్నారు.


## వెలుగులో జరిగిన అవినీతిపై విచారణ చేసి, మాకు న్యాయం చేయండి

**చింతూరు ఐటీడీఏ ముందు ఎర్రంపేట డ్వాక్రా గ్రూపు మహిళల ఆందోళన**



**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:** వెలుగులో 2018 లో జరిగిన వెలుగు అవినీతిలో భాగంగా క్రాంతి సేన వివో, కావేరి వివో లాలో కింది నుంచి పై వరకు అధికారుల చేతివాటంతో 35 లక్షల రూపాయలు అవినీతి జరిగిందని దాని వలన ఈ రెండు గ్రూపుల్లో ఉన్న 200 మంది మహిళలు నష్టపోయారని తక్షణమే అధికారులు మీద చర్యలు తీసుకొని, అవినీతికి పాల్పడిన సొమ్మును రికవరీ చేసి, మాకు న్యాయం చేయాలని ఎర్రంపేట గ్రామ మహిళలు ఐటిడిఏ మందు ఆందోళన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కన్నారావు, సిఐటియు నాయకులు వెంకట్, గిరిజన సంఘం నాయకులు సురేష్ లు మహిళలకు మద్దతుగా నిలబడి అధికారులపై చర్యలు తీసుకోవాలని నినదించారు. అధికారులు చేసిన తప్పుకి వెలుగు ద్వారా ఈ మహిళలకి కొత్త లోన్లు ఇవ్వడానికి కూడా ఇప్పుడున్న అధికారులు చొరవ చూపడం లేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. జరిగిన అవినీతిపై ఉన్నత అధికారులకు అనేకసార్లు ఫిర్యాదులు చేసిన ఆడిట్ కమిటీ వేసి ఆడిట్ చేసి అవినీతి జరిగిన మాట వాస్తవం అని తేల్చారని అన్నారు. కానీ ఆరు,ఏడు సంవత్సరాలు కావస్తున్న అవినీతి అధికారులపై సొమ్ము రికవరీ చేయకపోవడం ధర్మర్గం అని అన్నారు. అధికారుల ఒత్తిడి వలన రికవరీ కావలసిన సొమ్మును నీరు కార్చారని విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు తమకు న్యాయం చేసి అవినీతి సొమ్మును రికవరీ చేయాలని, కొత్త లోన్లు సభ్యులకు వచ్చే విధంగా సమస్యను పరిష్కారం మహిళల కోరారు. అనంతరం పిఓ కి వినతి పత్రం ఇచ్చారు. పిఓ మాట్లాడుతూ ఒక నెల రోజుల్లో సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎర్రంపేట మహిళలతోపాటు గ్రామ పూజారి రాజు, నాగార్జున, సుబ్బారావు, సాయి తదితరులు పాల్గొన్నారు.


## హాస్టల్ అవుట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలపైన 29 న ఆందోళన

**రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయండి**

**సీఐటీయూ రంపచోడవరం జిల్లా కమిటి పిలుపు**



**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:** గిరిజన పాఠశాల, కళాశాలలో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని, గత 5 ఏళ్లుగా వర్కర్స్ గురించి ప్రభుత్వాలు, ఐటీడీఎ అధికారులు ఆలోచన చేయడం లేదని,శ్రమకు తగిన వేతనాలు ఇవ్వడం లేదని సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 29 న రంపచోడవరం ఐటీడీఎ కార్యాలయం ముందు జరిగే ధర్నా ను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ పిలుపునిచ్చారు. బుధవారం నాడు చింతూరులో జరిగిన హాస్టల్ అవుట్సోర్సింగ్ వర్కర్ల సమావేశంలో పల్లపు వెంకట్ మాట్లాడుతూ గిరిజన హాస్టల్ వర్కర్ల జీవితాలు దుబ్బరంగా ఉన్నాయని, 12 నుండి 14 గంటలు శ్రమ చేయించుకుంటూ అతి తక్కువ వేతనాలు ఇస్తున్నారని, చనిపోయిన వర్కర్ల స్థానంలో కొత్త వర్కర్ల నియామకం చేపట్టకపోవడంతో పని ఒత్తిడి పెరిగి అనారోగ్యానికి గురై వర్కర్లు మరణిస్తున్నారని, వారంలో ఒక సెలవు ఇవ్వాల్సి ఉండగా వాటిని కూడా ఇచ్చే పరిస్థితి లేదని కనక సమస్యల పరిష్కారం కోసం ఈనెల 29వ తేదీన రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయంలో హాస్టల్ వర్కర్లతో ఆందోళన నిర్వహించడం జరుగుతుందని అన్నారు. సమావేశంలో హాస్టల్ వర్కర్లు దుర్గారావు, వీరయ్య, చంద్రమ్మ, పుల్లమ్మ, ముత్తమ్మ, రమాదేవి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు

## ' నాలా'ఆర్థికప్రయోజనాలనుపంచాయతీలకివ్వాలి



**కాకినాడ రూరల్:విశ్వం వాయిస్ న్యూస్** వ్యవసాయ భూమిని వ్యవసాయేతర ప్రయోజనాల కోసం వినియోగిస్తే విధించే డెవలప్మెంట్ చార్జీల వసూలు బాధ్యతను పట్టణ అభివృద్ధి సంస్థలకు కాకుండా నేరుగా గ్రామపంచాయతీలకు ఇవ్వాలని మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ పేర్కొన్నారు. రమణయ్యపేటలో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఇటీవల జరిగిన రాష్ట్ర మంత్రిమండలి సమావేశంలో 'నాలా' చట్ట ముసాయిదా బిల్లు ఆమోద విషయమై జరిగిన చర్చలో ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ 'నాలా' చట్టం ఆర్థిక ప్రయోజనాలను రాష్ట్రంలోని పంచాయతీలకు అందించాలని సూచించిన విషయం గమనార్హమన్నారు. గ్రామాలలో మౌలిక సదుపాయా లైన తాగునీరు, పారిశుధ్యం, డ్రైల నిర్మాణం, పార్కుల అభివృద్ధి, రోడ్ల నిర్మాణం వంటివి ఆ నిధులతో చేపట్టవచ్చని తద్వారా గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి దోహదపడుతుందని పవన్ సూచించారని అన్నారు. ఇప్పటికే పట్టణ అభివృద్ధి సంస్థలు గ్రామపంచాయతీలలో జరుగుతున్న భవన నిర్మాణ ఫీజులు అన్నిటిని వసూలు చేసి పంచాయతీలకు ఇవ్వాల్సిన వాటానిధులను విడుదల చేయడం లేదన్నారు. ఆ నిధులను గ్రామాలలో కాకుండా నగరాలలో ఏవేవో పనులు చేస్తున్నారన్నారు. గ్రామాలలో ఒకవైపు హేబిటేషన్ విపరీతంగా పెరుగుతున్నా ఆ దిశగా అభివృద్ధి కనబడటం లేదని అడబాల తెలిపారు.

## అలరించిన "నృత్యాంజలి" నృత్య కళాకారులు ...!



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ శ్రీ బాలా త్రిపురసుందరి అమ్మవారి ఆలయంలో దసరా సందర్భంగా రేయింబవళ్ళు నిర్వహిస్తోన్న దేవీ నవరాత్రి ఉత్సవాలు భక్త జన రంజకంగా కొనసాగు తున్నాయి. భక్తి, ఆధ్యాత్మిక కార్యక్రమాలు శోభాయమానంగా నిలుస్తున్నాయి. శ్రీ బాలా త్రిపురసుందరీ దేవి ఆలయం ఉత్సవాలకే కాదు కళా, సాంస్కృతిక కార్యక్రమాలకు సమ ప్రాధాన్యం ఇస్తోంది. ఈ దసరా ఉత్సవాల సందర్భంగా ఆలయ ప్రాంగణంలోని కళా సాంస్కృతిక ప్రదర్శనల వేదిక నిత్యం కళా, సాంస్కృతిక ప్రదర్శనల వాతావరణంతో కళకళలాడుతోంది. కళాభిమనులైన ఆహూతులను కనువిందు చేస్తోంది. దేవీ నవరాత్రి వాత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి ప్రత్యేకంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమం ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేసింది. జిల్లాలోని ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం కత్తిపూడి గ్రామ "నృత్యాంజలి నృత్య విద్యా సంస్థ" నాట్యోపాధ్యాయురాలు శిరీష మార్గ దర్శకత్వంలో చిన్నారులు, యువ కళాకార నృత్య విద్యార్థినిలు ఎనిమిది గానాలకు భరత నాట్యాన్ని రస భరితంగా ప్రదర్శించారు. విద్యార్థనిలు ప్రదర్శించిన సంప్రదాయ నృత్య రూపకాల సుందరమైన హావ భావాలు, శృతి, లయ బద్ధతతో కూడిన నృత్య భంగిమలు ప్రేక్షకులను మైమరపించాయి. మిగతా నృత్య శిక్షణా సంస్థల కళాకారుల అందరి ప్రదర్శనల కన్నా ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నాట్య పిపాసులను సంభ్రమాశ్చర్యాలకు గురి చేసాయి. రస భరితమైన ఈ విద్యార్థినిల నాట్య ప్రతిభను స్వయంగా వీక్షించిన ఆలయ కార్య నిర్వహణ అధికారి ఉండవల్లి వీర్రాజు చౌదరి తన ప్రతిస్పందన తెలుపుతూ "దేవీ నవరాత్రులను పురస్కరించుకుని ప్రతి సంవత్సరం ఆలయంలో భక్తులను ఆకట్టుకునే కళా, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం సత్సంప్రదాయంగా పాటిస్తున్నాం. ఈ ఏటి దసరా కళా, సాంస్కృతిక కార్యక్రమాల్లో ఇప్పటి వరకూ ప్రదర్శించిన నృత్య రూపకాల్లో కత్తిపూడి నృత్యాంజలి విద్యార్థి కళాకారులు ప్రదర్శించిన భరతనాట్యం ఎంతో భక్తిపారవశ్య ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగించిందన్నారు. స్థానిక కళా ప్రదదర్శనా ప్రతిభకు ఆలయ వేదిక ఎల్లప్పుడూ స్వాగతం పలుకుతుందని ప్రకటించారు. భవిష్యత్తులో మరిన్ని మంచి ఆధ్యాత్మిక, కళా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఆలయ సిబ్బంది, భక్తులు అందరూ కళాకారుల నృత్య ప్రదర్శనా ప్రతిభను ప్రశంసించారు. ఈ చిన్నారి విద్యార్థి కళాకారులకు ఘనంగా పౌర సన్మానాలను నిర్వహించారు.

## గొడ్డటిపాలెం గ్రామం లో స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్ శిబిరం....





**కరప :విశ్వం వాయిస్ న్యూస్** అందరికీ ఆరోగ్యం ఉండాలనే ఉద్దేశంతో ప్రధానమంత్రి మోడీ జన్మదిన పుష్కరించుకుని స్వస్థ నారి స్వశక్తి పరివార్ అభయాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కాకినాడ రూరల్ కరప మండలం గొడ్డటి పాలెం సర్పంచ్ గోన అనూష ఆంజనేయులు ఆధ్వర్యంలో కరప పిహెచ్సి డాక్టర్ డాక్టర్ అఫ్రోజ్ మేడం సౌజన్యంతో స్వస్థనారి స్వశక్తి పరివార్ అభయాన్ మెగా మెడికల్ క్యాంపును నిర్వహించారు. ముందుగా ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సర్పంచ్ గోన అనూష ఆంజనేయులు, డాక్టర్ అఫ్రోజ్, పంచాయతీ కార్యదర్శి త్రిపుర శంకర లు మాట్లాడుతూ భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నిర్వహించారని అందులో భాగంగానే ఈరోజు గొడ్డటిపాలెం గ్రామంలో మెగా మెడికల్ క్యాంపును నిర్వహించడం జరిగిందని తెలిపారు, కౌమార బాలికలకు 20 సంవత్సరాల పైబడిన స్త్రీలకు రక్త పరీక్షలు ద్వారా రక్తహీనతను గుర్తించి వారికి అవసరమైన మందులు ఇవ్వడం అలాగే క్యాన్సర్ పరీక్షలు రొమ్ము ,నోరు ,గర్భాశయం క్యాన్సర్ స్క్రీనింగ్ చేసి అవసరమైన వారికి జి జి హెచ్ కి సిఫార్ చేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా వ్యాధులను బీపీ ,షుగర్, సంక్రమించే టీవీ వ్యాధి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సుమారు 200 మంది గ్రామస్తులు కు వివిధ పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిజె హెచ్ నుంచి వైద్యులు డాక్టర్ సుస్మిత రావు, జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి , భోగి రెడ్డి గంగాధర్,జనసేన సీనియర్ నాయకులు నక్క బ్రహ్మాజీ, నీటి సంఘం డైరెక్టర్ కడియాలు సత్యనారాయణ, సొసైటీ డైరెక్టర్ గంజా రాంబాబు, టిడిపి నాయకులు, వార్డ్ నెంబర్ చోడబత్తుల మణికంఠ, కరప పిఎస్సి సూపర్వైజర్లు వైద్య సిబ్బంది, అంగన్వాడీస్, ఆశ వర్కర్లు, కూటమి నాయకులు గ్రామ పెద్దలు, తదితరులుపాల్గొన్నారు.

# ఉప్పాడలో ధర్నా విరమించిన మత్స్యకారులు

రెండు రోజుల పాటు అలుపెరగని పోరాటం

పిఠాపురం ఎమ్మెల్యే, ఏపీ ఉప ముఖ్యమంత్రి రాక కోసం ఎదురుచూస్తున్నామన్న మత్స్యకార మహిళలు

మత్స్యకారుల ఆకలి కేకలు కూటమి ప్రభుత్వానికి కానరావడం లేదంటూ మండిపడుతున్న గంగపుత్రులు...

ఎట్టకేలకు జిల్లా కలెక్టర్ చర్చలతో ధర్నాను విరమించిన మత్స్యకారులు

అక్టోబర్ పదవ తేదీ లోగా ఉప్పాడ మత్స్యకారులతో సమావేశం కానున్న ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్















విశ్వం వాయిస్ న్యూస్ కాకినాడ జిల్లా ప్రతినిధి: ఉప్పాడలో రెండు రోజలుగా మత్స్యకారులు చేస్తున్న ఆందోళనను ఎట్టకేలకు విరమించారు. కాలుష్య కారక పరిశ్రమలను మూసి వేయాలని, ఫార్మా కంపెనీల నుంచి విడుదల అవుతున్న వ్యర్థాలు సముద్రంలో కలవడంతో మత్స్య సంపద దెబ్బతింటోందని రెండ్రోజులుగా మత్స్యకారులు ధర్నా చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. డిమాండ్లను పరిష్కరిస్తామని, ఆయా సంఘాల నాయకులతో కమిటీ ఏర్పాటు చేస్తామని డిప్యూటీ సీఎం హామీ ఇచ్చినట్లు జిల్లా కలెక్టర్ మత్స్యకారులకు తెలిపారు. దీనిపై మత్స్యకార సంఘాల నాయకులు చర్చించుకున్న అనంతరం ఇవాళ సాయంత్రం ధర్నా విరమిస్తున్నట్లు ప్రకటించారు. వచ్చే నెల పదవ తేదీ లోగా సమస్యలను పరిష్కరించాలని లేని పక్షంలో మరోసారి ధర్నాకు దిగుతామని తెలిపారు.

**జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ:**

పారిశ్రామిక కాలుష్యాల వల్ల తమ జీవనోపాధికి ముప్పు వాటిల్లుతుందని గత రెండు రోజులుగా ఉప్పాడ సెంటర్లో చేస్తున్న ఆందోళనలను మత్స్యకారులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇచ్చిన హామీతో బుధవారం సాయంత్రం నుంచి ఆందోళను విరమించినట్లు జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. సముద్ర తీరంలో ఉన్న పరిశ్రమల నుంచి వ్యర్థాలు సముద్రంలో కలవడం వల్ల మత్స్య సంపద నశించి పోవడంతో తమ జీవన ఉపాధి కోల్పోతు న్నామంటూ గత రెండు రోజులుగా ఆందోళన వ్యక్తం చేస్తున్న మత్స్యకారులతో బుధవారం ఉదయం యు.కొత్తపల్లి మండలం ఉప్పాడ సెంటర్లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడారు. మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ దృష్టిలో ఉన్నాయని ఈ సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అంతవరకు సంయమనం పాటించి ప్రభుత్వానికి జిల్లా అధికార యంత్రాంగానికి సహకరించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కోరారు. ఉప్పాడ, మాయాపట్నం, సూరాడపేట, సుబ్బంపేట, కోనపపేట, అమీనాబాద్, మూలపేట, కొత్తపట్నం, పోలవరం, నేమం ఇతర పరిసర ప్రాంతాల నుంచి పాల్గొన్న మత్స్యకారులకు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్..గౌరవ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంపిన సందేశాన్ని చదివి వినిపించారు. ఉప ముఖ్యమంత్రి పంపించిన సందేశంపై మత్స్యకారులు సంతృప్తి వ్యక్తం చేయడంతో బుధవారం సాయంత్రం నుంచి ఆందోళను విరమించారని జిల్లా కలెక్టరు తెలిపారు.

ఈ కార్యక్రమం కాకినాడ ఆర్డీవో ఎస్ మల్లి బాబు, పాడా ఇన్చార్జి పీడీ పి. వేణుగోపాలరావు, ఏఆర్ అదనపు ఎస్పీ శ్రీనివాస, ఏఎస్పీ మానిష్ పాటిల్ దేవరాజ్, యు.కొత్తపల్లి తహసీల్దార్ జి.చిన్నారావు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మోదీ సర్కారుకు చట్టబద్ధత లేదు

పట్నా



ఎన్నికల్లో బీజేపీయే గెలిచేలా వ్యవస్థీకృతంగా జరుగుతున్న ఓట్ల చోరీ కుట్ర బయటపడిందని.. అలా ఏర్పడిన ఈ ప్రభుత్వానికి ఎలాంటి నైతిక, రాజకీయ చట్టబద్ధత లేదని కాంగ్రెస్ పేర్కొంది. ఓట్ల చోరీ వ్యవహారంతో ప్రజాస్వామ్యంపై ప్రజల్లో ఉన్న నమ్మకం సడలిపోతోందని వ్యాఖ్యానించింది. ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) మన ప్రజాస్వామ్యానికి ముప్పు అని.. ఓటర్ల జాబితాల్లో అక్రమాల కోసం బీజేపీ చేస్తున్న మోసమని అభివర్ణించింది. దేశ ప్రజలు దీనంతటినీ గమనించాలని.. ఓటు చోరీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ చేస్తున్న పోరాటంలో కలిసి రావాలని పిలుపునిచ్చింది. 'ఓట్ చోర్.. గద్దీ చోడ్ (ఓట్ల దొంగ.. గద్దె దిగు)' నినాదం ఇప్పుడు బిహార్‌లో ఇంటింటా వినిపిస్తోందని, రేపు దేశవ్యాప్తంగా మారుమోగుతుందని పేర్కొంది. ఈ మేరకు బిహార్‌లోని పాట్నాలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశంలో రెండు తీర్మానాలు చేసింది. కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ఆధ్వర్యంలో జరిగిన ఈ భేటీలో అగ్రనేత రాహుల్ గాంధీ, సీనియర్లు అజయ్ మాకెన్, కేసీ వేణుగోపాల్, జైరామ్ రమేశ్, సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి దామోదర, పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీలో కీలక నిర్ణయాలు తీసుకునే సీడబ్ల్యూసీ సమావేశాలను దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత బిహార్‌లో నిర్వహించడం ఇదే మొదటిసారి.

**రాహుల్‌కు సెల్యూట్ చేస్తున్నాం..**

ఓటు చోరీ వ్యవహారంతో దేశ ప్రజల్లో ప్రజాస్వామ్యంపై నమ్మకం సడలిపోతోందని సీడబ్ల్యూసీ తీర్మానంలో పేర్కొంది. "బీజేపీ గెలిచేలా వ్యవస్థీకృతంగా, క్రమపద్ధతిలో జరుగుతున్న కుట్ర బయటపడింది. ఇలా ఓట్ల చోరీతో ఏర్పడిన ఈ ప్రభుత్వానికి ఎలాంటి నైతిక, రాజకీయ చట్టబద్ధత లేదు. నిరుద్యోగం, రైతుల ఆత్మహత్యలు, ధరల పెరుగుదల, విద్య, వైద్య వ్యవస్థల విధ్వంసం వంటివేవీ బీజేపీకి పట్టవు. ఎందుకంటే తాము ప్రజలకు సేవ చేసి ఓట్లు పొందాల్సిన అవసరం లేదని, ఓట్ల చోరీతో గెలిచేయవచ్చని వారికి తెలుసు. అలాంటి ఓటు చోరీపై ధైర్యంగా పోరాడుతూ, అవకతవకలను బయటపెడుతున్న రాహుల్ గాంధీకి సెల్యూట్ చేస్తున్నాం" అని తెలిపింది. ఇప్పుడు ఓటు చోరీ చేస్తున్నవారు భవిష్యత్తులో ప్రజల గౌరవాన్ని, రాజ్యాంగం కల్పించిన హక్కులనూ చోరీ చేస్తారని విమర్శించింది. సమావేశం అనంతరం జైరామ్ రమేశ్ మీడియాతో మాట్లాడారు. "వచ్చే నెలలో రాహుల్ గాంధీ ఓటుచోరీపై మరిన్ని కీలక అంశాలను బయటపెడతారు. ఎన్డీయే ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి. తెలంగాణలో సీడబ్ల్యూసీ భేటీ నిర్వహించిన ఐదు నెలల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఇప్పుడు రెండు నెలల్లో బిహార్‌లో మహాఘట్‌బంధన్ కూటమి అధికారంలోకి రావడం ఖాయం" అని పేర్కొన్నారు.

**మోదీ 'కౌగిలింతల దౌత్యం' బెడిసికొట్టింది**

గత పదేళ్లలో భారత విదేశాంగ విధానం కుప్పకూలిపోయిందని.. మోదీ 'కౌగిలింత దౌత్యం' బెడిసికొట్టిందని కాంగ్రెస్ విమర్శించింది. దౌత్యపరంగా మన దేశం ఒంటరిదైపోయిందని, జాతీయ ప్రయోజనాలను కాపాడుకోలేని దుస్థితిలో పడిందని తీర్మానంలో ఆరోపించింది. "ఎన్డీయే ప్రభుత్వం అటు అమెరికా, ఇటు చైనాల మధ్య ఊగిసలాడుతూ తెలివితక్కువగా వ్యవహరించింది. మిత్రదేశం అంటూనే భారత్‌పై ట్రంప్ భారీగా టారిఫలు విధించారు. హెచ్1బీ వీసాల విధానాన్ని కఠినతరం చేశారు. దీనికి ప్రతిగా మోదీ ప్రభుత్వం చైనా వైపు మళ్లింది. ఇది మరింత ప్రమాదకరం. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌కు చైనా ఆయుధాలు అందించింది" అని పేర్కొంది. అమెరికా జబ్బు కంటే..చైనా పేరిట వేస్తున్న మందు మరింత ప్రమాదకరమని అభివర్ణించింది.

**మోదీ ప్రభుత్వ పతనానికి నాంది: ఖర్గే**

బిహార్‌లో జరగనున్న ఎన్నికలు భవిష్యత్తులో కేంద్రంలో మోదీ అవినీతి ప్రభుత్వ పతనానికి నాంది పలకనున్నాయని ఖర్గే పేర్కొన్నారు. ఓట్ల చోరీ, ఆర్థిక వ్యవస్థ మందగమనం, నిరుద్యోగం, సామాజిక విభజన, స్వతంత్ర రాజ్యాంగ వ్యవస్థలను బలహీనం చేయడం వంటివాటితో దేశం అల్లకల్లోలం అవుతోందని ఆరోపించారు. అయితే, బిహార్‌లో మిత్రపక్షాలపై పెత్తనం చేసేందుకే పాట్నాలో సీడబ్ల్యూసీ భేటీ నిర్వహించారని కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్, బీజేపీ ఎంపీ రవిశంకర్ ప్రసాద్ ఆరోపించారు. దీనిని కాంగ్రెస్ సీనియర్ నేత పవన్ ఖేరా ఖండించారు.

**ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ తరహాలో ఈబీసీలకు చట్టం: రాహుల్**

బీసీల్లో మరింత వెనుకబడిన కులాల (ఈబీసీ) వారి కోసం.. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ చట్టం తరహాలో ప్రత్యేక చట్టం తెస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. బిహార్‌లోని పాట్నాలో సీడబ్ల్యూసీ భేటీ అనంతరం 'ఈబీసీలకు న్యాయ సంకల్పం' పేరిట నిర్వహించిన కార్యక్రమంలో రాహుల్ మాట్లాడారు. బిహార్ జనాభాలో ఎక్కువశాతం ఉన్న ఈబీసీల కోసం 10 ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని ప్రకటించారు. ఈబీసీ అట్రాసిటీస్ చట్టం తెస్తామని, స్థానిక ఎన్నికల్లో వారి రిజర్వేషన్లను 30శాతానికి పెంచుతామని, ప్రభుత్వ కాంట్రాక్టుల్లోనూ రిజర్వేషన్ ఇస్తామని హామీ ఇచ్చారు.

# ప్రయాణం... భారమే




**ముంబై :** అమెరికాలో ఉద్యోగం సాధించి స్థిరపడాలనే ఎందరో భారతీయ నిపుణుల ఆశలకు ట్రంప్ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త నిబంధన గట్టి దెబ్బ కొట్టింది. హెచ్-1బీ వీసా కోసం కొత్తగా దరఖాస్తు చేసుకునేవారు ఏకంగా లక్ష డాలర్లు (సుమారు 88 లక్షల రూపాయలు) ఫీజుగా చెల్లించాలన్న నిబంధన ఇప్పుడు పెను సవాలుగా మారింది. దీంతో అమెరికాలో ఉద్యోగం అత్యంత ఖరీదైన వ్యవహారంగా మారడంతో, నైపుణ్యం కలిగిన భారతీయులు ఇతర దేశాల వైపు చూస్తున్నారు. మెరుగైన అవకాశాలు, సులభమైన వీసా నిబంధనలు అందిస్తున్న పలు దేశాలు వారికి ఆశాకిరణంగా కనిపిస్తున్నాయి.ప్రస్తుతం భారతీయ నిపుణులకు అత్యంత ఆకర్షణీయమైన దేశంగా కెనడా నిలుస్తోంది. అక్కడి ఫెడరల్ స్కిల్డ్ వర్కర్ ప్రోగ్రామ్ ద్వారా విదేశీ నిపుణులు సులభంగా వర్క్ వీసా పొందవచ్చు. ముఖ్యంగా ఐటీ రంగంలో విస్తృత అవకాశాలు ఉండటం, శాశ్వత నివాసం (పీఆర్) ప్రక్రియ కూడా సులభతరం కావడంతో చాలామంది కెనడాను ఎంచుకుంటున్నారు.యూరప్‌లో ఆర్థికశక్తిగా పేరొందిన జర్మనీ కూడా నిపుణులకు మంచి గమ్యస్థానంగా ఉంది. ముఖ్యంగా తయారీ, ఇంజినీరింగ్ రంగాల్లో ఇక్కడ ఉద్యోగాలు పుష్కలంగా ఉన్నాయి. జాబ్ సీకర్ వీసాతో ఆరు నెలల పాటు అక్కడే ఉండి ఉద్యోగం వెతుక్కునే సౌలభ్యం ఉంది. ఉద్యోగం లభించ గానే దాన్ని వర్క్ పర్మిట్‌గా మార్చుకోవచ్చు. యూరోపియన్ యూనియన్ బ్లూ కార్డ్ ప్రోగ్రామ్ కూడా జర్మనీలో పనిచేయడానికి మార్గం సుగమం చేస్తోంది.ఆసియాలోనే మంచి అవకాశాలు కోరుకునే వారికి సింగపూర్ సరైన ఎంపిక. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ), బ్యాంకింగ్, మార్కెటింగ్ రంగాల్లో నైపుణ్యం ఉన్నవారికి 'ఎంప్లాయ్‌మెంట్ పాస్ (ఈపీ)' ద్వారా వీసా ప్రక్రియ వేగంగా పూర్తవుతుంది. ఇక్కడ జీతాలు కూడా చాలా ఆకర్షణీయంగా ఉండటం మరో ప్రత్యేకత.మధ్యప్రాచ్యంలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) భారతీయులకు మరో గొప్ప అవకాశం. ఇక్కడ వీసా ప్రక్రియ చాలా సులభం, పైగా ఆదాయపు పన్ను లేకపోవడం అతిపెద్ద ప్రయోజనం. ఐటీ, హెల్త్‌కేర్, హాస్పిటాలిటీ, నిర్మాణ రంగాల్లో ఉద్యోగాలు అధికం. భారతదేశానికి దగ్గరగా ఉండటం, పన్ను రహిత జీతం వంటి కారణాలతో యూఏఈ వైపు మొగ్గు చూపుతున్నారు.అదేవిధంగా, ఆస్ట్రేలియా కూడా మెరుగైన జీవన ప్రమాణాలు, అనుకూలమైన పని వాతావరణంతో నిపుణులను ఆకర్షిస్తోంది. జనరల్ స్కిల్డ్ మైగ్రేషన్ (జీఎస్ఎం) ప్రోగ్రామ్ ద్వారా నైపుణ్యం కలిగిన వారికి మార్గం సులభం. ఐటీ, ఇంజినీరింగ్, హెల్త్‌కేర్, విద్య వంటి రంగాల్లో డిమాండ్ ఎక్కువగా ఉంది. మొత్తంగా, అమెరికా కొత్త నిబంధనల నేపథ్యంలో భారత నిపుణులు తమ కెరీర్ ప్రణాళికలను మార్చుకుంటూ, స్వాగతం పలుకుతున్న ఇతర దేశాల్లో తమ భవిష్యత్తును వెతుక్కుంటున్నారు.

**ప్రయాణం...భారమే**

మెరికా అధ్యక్షుడు భారత్ తమ మిత్ర దేశం, నరేంద్రమయోదీ తన మిత్రుడు అంటూనే దెబ్బమీద దెబ్బ కొడుతున్నాడు. ఇప్పటికే టారిఫ్‌లు విధించారు. తాజాగా హెచ్?1బీ వీసాలో లాటరీ సిస్టం రద్దు చేశారు. అమెరికా వెళ్లేవారు లక్ష డాలర్లు చెల్లించాలని నిబంధన విధించారు. తాజాగా అమెరికా విమాన ప్రయాణ చార్జీలు కూడా పెంచేశారు. అమెరికా నుంచి ఇండియాకు విమాన ప్రయాణం ఎప్పుడూ ఆసక్తికరం, కానీ ధరలు సీజన్, బుకింగ్ సమయం, ఎయిర్‌లైన్ మీద ఆధారపడి మారతాయి. 2025 సెప్టెంబర్?అక్టోబర్ మధ్య ?ఇఅమెరికా నుంచి ఇండియాకు రౌండ్?ట్రిప్ టికెట్లు సగటున 500 నుంచి 800 డాలర్ల మధ్య ఉన్నాయి. ఒక్కో వై టికెట్లు 300 నుంచి 400 నుండి మొదలవుతాయి. డల్లాస్ నుండి ఇండియాకు ధరలు 495?670 (సెప్టెంబర్ 20, 2025 డేటా). ఇదే డల్లాస్ టు ఇండియా (2 రోజుల క్రితం) రూ.49,500 నుంచి రూ.60 వేలు. న్యూయార్క్ టు ముంబై 584 (కువైట్ ఎయిర్‌వేస్, అక్టోబర్ 7?14). వాషింగ్టన్ టు ఢిల్లీ రూ.339 నుంచి (ఎయిర్ ఇండియా, ఒక్కో వై). ఆఫ్?పీక్ సీజన్ (సెప్టెంబర్)లో ధరలు తక్కువగా ఉంటాయి, అయితే పీక్ సీజన్ (డిసెంబర్)లో 1,300 డాలర్ల వరకు పెరుగుతాయి. ఇండియా నుండి అమెరికాకు వెనక్కి వస్తే, టికెట్లు రూ41 వేలు(490 డాలర్లు) నుంచి?మొదలవుతాయి. డల్లాస్ ధరలు గత రెండు రోజుల్లో స్థిరంగా ఉన్నాయి, కానీ డిమాండ్‌తో మారే అవకాశం ఉంది.

**ఈ ఏడాది ధరల ట్రెండ్స్..**

ఫ్లైట్ ధరలు సీజన్, ఫెస్టివల్స్, వీకెండ్స్‌పై ఆధారపడతాయి. 2025 ట్రెండ్స్ సెప్టెంబర్ (495?777) డాలర్లు, జనవరి, ఫిబ్రవరి (20% తక్కువ). డల్లాస్ నుండి ఇప్పుడు 495?670 డాలర్ల రేంజ్‌లో ఉంది. డిసెంబర్ (1,347 డాలర్లు సగటు), సమ్మర్, ఫెస్టివల్స్ (దీపావళి, హోలీ). డల్లాస్ ధరలు డిసెంబర్‌లో రూ.75,000 (900 డాలర్లు) వరకు పెరిగే అవకాశం. మంగళవారం, బుధవారం ఫ్లైట్స్ 20% చౌక. డల్లాస్ నుండి వీకెండ్ టికెట్లు 50? 100 డాలర్లు ఎక్కువ. గూగుల్ ఫ్లైట్స్ ప్రకారం, ధరలు టేకాఫ్‌కు ముందు 45 సార్లు మారతాయి. డల్లాస్ ధరలు రెండు రోజుల క్రితం రూ.49,500? రూ.60 వేలు నుంచి స్థిరంగా 590? 715 డాలర్ల రేంజ్‌లో ఉన్నాయి. 2025లో ఫ్లైట్ ధరలు 2?3% పెరిగే అవకాశం.

## సింగిల్ మార్కెట్లపై ఆధారపడటం తగ్గించాలి

ప్రపంచ దేశాలపై సుంకాలతో అమెరికా విరుచుకుపడుతుండటం, మార్కెట్లు అనిశ్చితులకు గురవుతున్న వేళ భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. సరఫరా గొలుసును సుస్థిరపరచుకోవడం ద్వారా సింగిల్ మార్కెట్, ఒకే సరఫరాదారుపై ఆధారపడటం తగ్గించుకోవాలని గ్లోబల్ సౌత్ దేశాలకు విజ్ఞప్తి చేశారు. ఐరాస సాధారణ సభ 80వ సెషన్‌లో భాగంగా భావసారూప్యత కలిగిన దక్షిణాది దేశాల ఉన్నత స్థాయి సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు. "పెరుగుతున్న అనిశ్చితులు, ప్రపంచ పరిస్థితులు ఆందోళన కలిగిస్తున్న సమయంలో మనం సమావేశం అయ్యాం. ముఖ్యంగా గ్లోబల్ సౌత్ దేశాలు అనేక సవాళ్లు ఎదుర్కొంటున్నాయి. మహమ్మారి నుంచి తేరుకోక ముందే ఉక్రెయిన్, గాజా యుద్ధాలు మొదలు ప్రతికూల వాతావరణ సంఘటనలు, అస్థిర వాణిజ్యం.. పెట్టుబడుల ప్రవాహం, వడ్డీ రేట్లలో అనిశ్చితితోపాటు సుస్థిరాభివృద్ధి లక్ష్యాల అజెండాలో గణనీయ క్షీణత కనిపించడం వంటి సమస్యలు ఎదుర్కొంటున్నాం" అని జైశంకర్ పేర్కొన్నారు. ఈ స్థాయిలో ఆందోళనలు, ప్రమాదాలు ముంచుకొస్తున్న నేపథ్యంలో గ్లోబల్ సౌత్ దేశాలు బహుపాక్షికత వైపు చూడడం సహజమేనని అన్నారు. దురదృష్టవశాత్తు ఇక్కడ కూడా నిరాశాజనకంగా కనిపిస్తోందని, బహుపాక్షికత అనే భావనపై దాడులు, అంతర్జాతీయ సంస్థలు అసమర్థంగా మారడం లేదా వనరుల కొరతను ఎదుర్కోవడం సమస్యలను మరింత పెంచుతున్నాయన్నారు. సంస్కరణల ఆలస్యంతో మూల్యం చెల్లించడం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ వ్యవస్థలో తగిన ప్రాధాన్యం కోసం గ్లోబల్ సౌత్ దేశాలు కలిసి పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. స్వేచ్ఛాయుత ఆర్థిక పద్ధతులను అనుసరించడంతోపాటు దక్షిణాది వాణిజ్యాన్ని (%హశీబ్ష్త్ర-చాశీబ్ష్త్ర తీుసవ%) పెంచుకోవడం, సాంకేతిక సహకారం అందించుకోవడం వంటివి ఎంతో ముఖ్యమని జైశంకర్ స్పష్టం చేశారు.

## రష్యా 'పేపర్ టైగర్' కాదు.. 'బేర్'
## ట్రంప్‌నకు క్రెమ్లిన్ కౌంటర్



ఉక్రెయిన్‌పై సుదీర్ఘకాలంగా యుద్ధం చేస్తున్న రష్యా ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై క్రెమ్లిన్ స్పందించింది. ఈ సందర్భంగా రష్యా 'పేపర్ టైగర్'గా (పైకి బలంగా కనిపించినప్పటికీ బలహీనంగా ఉందని) మారిందని ట్రంప్ వ్యాఖ్యలకు దీటుగా బదులిచ్చింది. మాస్కో 'బేర్' అని.. 'పేపర్ బేర్' ఉండదంటూ వ్యాఖ్యానించింది. "రష్యా పులి కాదు.. బేర్‌తో ఎక్కువ సంబంధం ఉంది. పేపర్ బేర్ మనుగడలో లేదు. రష్యా ఆర్థికంగా బలంగా ఉంది. ఉక్రెయిన్‌లో తమ బలగాలు పైచేయి సాధిస్తున్నాయి" అని క్రెమ్లిన్ అధికార ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ వెల్లడించారు. నష్టాన్ని తగ్గించేందుకు అత్యంత జాగ్రత్తగా ముందుకు సాగుతున్నాయన్నారు. ఈ క్రమంలో తమ సైన్యం సామర్థ్యాలను తక్కువ అంచనా వేయొద్దని, వ్యూహాలకు అనుగుణంగా నడుచుకుంటున్నాయని చెప్పారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించే శాంతి ఒప్పందానికి తన వంతు ప్రయత్నాలు చేసిన ట్రంప్.. తాజాగా స్వరం మార్చినట్లు కనిపించింది. ఐరాస సాధారణ సభ సమావేశాల సందర్భంగా ట్రంప్‌తో జెలెన్స్కీ భేటీ అయ్యారు. అనంతరం ట్రూత్ సోషల్‌లో అమెరికా అధ్యక్షుడు స్పందిస్తూ.. మూడున్నరేళ్లుగా సాగుతున్న యుద్ధం రష్యాను ఓ 'పేపర్ టైగర్'గా మార్చేసిందన్నారు. గతంలో కోల్పోయిన భూభాగాన్ని ఉక్రెయిన్ తిరిగి పొందగలదన్నారు. యుద్ధం వల్ల రష్యాకు భారీగా ఖర్చవుతోందని, చమురు విక్రయంతో నిధులు సమకూర్చుకోవడం మాస్కోకు కష్టంగా మారిందన్నారు.

## భగ్గుమన్న లద్దాఖ్

లేహ్

లద్దాఖ్‌లో ఆందోళనకారులు రెచ్చిపోయారు. కేంద్ర పాలిత ప్రాంతమైన లద్దాఖ్‌కు రాష్ట్ర హోదా కల్పించడంతో పాటు ఆరో షెడ్యూల్‌లో చేర్చాలన్న డిమాండ్లతో ప్రారంభించిన నిరసనలు హింసాత్మకంగా మారాయి. బుధవారం లేహ్ నగరంలో ఆందోళనకారులు విధ్వంసం సృష్టించారు. స్థానిక బీజేపీ కార్యాలయానికి నిప్పుపెట్టారు. పోలీసులతోనూ ఘర్షణకు దిగారు. వారిపై రాళ్లు రువ్వారు. దీంతో ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు బాష్ప వాయువును ప్రయోగించారు. లాఠీచార్జి చేశారు. ఈ హింసాత్మక ఘటనల్లో నలుగురు మరణించగా, 22 మంది పోలీసులు సహా 70 మందికిపైగా గాయపడినట్లు అధికారులు తెలిపారు. నిరసనలు హింసగా మారడంతో కేంద్ర ప్రభుత్వం లేహ్‌లో ఆంక్షలు విధించింది. నిరసనలు, ఎక్కువ మంది గుమిగూడడంపై తక్షణమే నిషేధం విధిస్తున్నట్లు ప్రకటించింది. జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పించే ఆర్టికల్ 370ని ఎన్డీయే ప్రభుత్వం 2019, ఆగస్టు 5న రద్దు చేసింది. ఆ రాష్ట్రాన్ని జమ్మూకశ్మీర్, లద్దాఖ్ కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించింది. ఆ తర్వాత జమ్మూకశ్మీరు, లద్దాఖ్‌లకు రాష్ట్ర హోదా కల్పించాలన్న డిమాండ్లు వచ్చాయి. లద్దాఖ్‌ను రాజ్యాంగంలోని ఆరో షెడ్యూల్ పరిధిలో చేర్చాలని స్థానికులు ఆందోళన చేస్తున్నారు. ఈ డిమాండ్లతో పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ నేతృత్వంలో 15 మంది నిరాహార దీక్ష ప్రారంభించారు. వారిలో ఇద్దరి ఆరోగ్యం క్షీణించడంతో బలవంతంగా ఆస్పత్రికి తరలించారు. ఈ క్రమంలో వాంగ్‌చుక్ మంగళవారం తన నిరశనను విరమించారు. హింసకు పాల్పడవద్దని ఆందోళనకారులకు విజ్ఞప్తి చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో 'లేహ్ అపెక్స్ బాడీ (ఎల్ఏబీ)'కి చెందిన యువజన విభాగం ఆందోళనలకు పిలుపునిచ్చింది. బుధవారం కొందరు నిరసనకారులు పోలీసులపైకి రాళ్లు విసరడంతో హింస మొదలైంది. నిరసనకారులు బీజేపీ కార్యాలయానికి, సెక్రటేరియట్ భవనానికి నిప్పు పెట్టారు. ప్రజల డిమాండ్లపై చర్చించేందుకు అక్టోబరు 6న సమావేశానికి రావాలంటూ కేంద్రం లద్దాఖ్ ప్రతినిధులను ఆహ్వానించిన సమయంలో ఈ హింస చోటుచేసుకోవడం గమనార్హం. కాగా, లద్దాఖ్‌లో హింసకు కారణం పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ అని కేంద్ర హోం శాఖ ఆరోపించింది. "అరబ్ ప్రజాస్వామ్య ఉద్యమాలు, నేపాల్‌లో జెన్-జీ ఉద్యమాలను ప్రస్తావిస్తూ వాంగ్‌చుక్ రెచ్చగొట్టే ప్రకటనలు చేశారు. ఆ ప్రకటనలతో రెచ్చిపోయిన అల్లరిమూకలు హింసకు పాల్పడ్డారు" అని పేర్కొంది.

**రాజ్యాంగ భద్రతల కోసం..!**

కేంద్ర ప్రభుత్వ ప్రత్యక్ష పాలనను లద్దాఖ్ ప్రజలు మూడేళ్లుగా నిరసిస్తున్నారు. తమ భూమి, సంస్కృతి, వనరుల పరిరక్షణ కోసం రాజ్యాంగ భద్రత ఉండాలని డిమాండ్ చేస్తున్నారు. రాష్ట్ర హోదాతో పాటు లద్దాఖ్‌ను ఆరో షెడ్యూల్‌లో చేర్చాలని కోరుతున్నారు. అలాగే లేహ్, కార్గిల్‌కు వేర్వేరు లోక్‌సభ స్థానాలు ఉండాలని, లద్దాఖ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని కూడా డిమాండ్ చేస్తున్నారు. వాంగ్‌చుక్ పదేపదే నిరాహార దీక్షలకు దిగడంతో లద్దాఖ్ ప్రజల ఉద్యమం వెలుగులోకి వచ్చింది. తాజాగా ఆయన ఈ నెల 10 నుంచి 35 రోజుల పాటు నిరాహార దీక్ష చేస్తానని ప్రకటించారు. కానీ, ఆందోళనలు హింసాత్మకం కావడంతో మంగళవారం దీక్షను విరమించారు.


# బిజినెస్

## ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లలో జీఎస్టీ తగ్గింపులను పర్యవేక్షిస్తున్న కేంద్రం



జీఎస్టీ సంస్కరణలకు సంబంధించి అన్ని రకాల నిత్యావసరాలు, వస్తువులు మొదలుకొని బైకులు, కార్ల వరకు ధరలు తగ్గాయి. అయితే, ఈ తగ్గింపు ప్రయోజనాలను ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లు కస్టమర్లకు బదిలీ చేయడం లేదని ఫిర్యాదులు వెల్లువెత్తాయి. వాటిపై స్పందించిన కేంద్ర ప్రభుత్వం ధరల మార్పులకు సంబంధించి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరుగుతోందని, వచ్చిన ఫిర్యాదులను తక్షణం స్పందించడం వీలవదు. సెప్టెంబర్ 30 నాటికి క్షేత్ర స్థాయిలో జీఎస్టీ పన్ను రేట్ల తగ్గింపు అమలు గురించి నివేదిక వస్తుందని వివరణ ఇచ్చింది. ఇటువంటి ఫిర్యాదులపై మొండిగా స్పందించకూడదని కోరుకుంటున్నామని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఫిర్యాదుల కోసం యాంటీ-ప్రాఫిటీరింగ్ మెకానిజం ప్రారంభించబడనప్పటికీ, ప్రభుత్వం ధరలను ప్రత్యేకంగా పర్యవేక్షిస్తోంది. చాలా కంపెనీలు స్వయంగా ముందుకు వచ్చి ధరలను తగ్గించాయని, పన్ను తగ్గింపు ప్రయోజనాలను అందజేస్తున్నాయని ఆర్థిక మంత్రిత్వ శాఖ వివరణ ఇచ్చింది. కాగా, ఈ నెల ప్రారంభంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆధ్వర్యంలోని కౌన్సిల్ జీఎస్టీ చట్టంలో శ్లాబుల సంఖ్యను రెండుకు తగ్గించింది. దీంతో ప్రస్తుతం అన్ని రకాల వస్తువులు, సేవలపై 5 శాతం, 18 శాతం పన్నులు అమలవుతాయి. లగ్జరీ, పొగాకు, అల్కాహాల్‌పై అత్యధికంగా 40 శాతం పన్ను విధించిన సంగతి తెలిసిందే.

## దిగుమతులను తగ్గించి, ఎగుమతులను పెంచాలి



ఎగుమతులను పెంచి, దిగుమతులను తగ్గించుకోవడం జాతీయవాదానికి అత్యంత ముఖ్యమని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. మంగళవారం ఓ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన.. జ్ఞానం, పరిశోధనలో ముందుకు సాగే ఏ దేశమైనా 'విశ్వగురు'గా నిలుస్తుంది. విద్య, ఆవిష్కరణలను దేశ అభివృద్ధితో అనుసంధానించాల్సిన అవసరం ఉందన్నారు. భారత్‌ను విశ్వగురువుగా మార్చడానికి అతి ముఖ్యమైనది విజ్ఞానం. ప్రపంచంలో అభివృద్ధి చెందుతున్న ప్రతి దేశం జ్ఞానం, పరిశోధన కారణంగానే ఎదుగుతున్నాయి.రక్షణ, వ్యవసాయం, సమాచార సాంకేతిక రంగాలలో అనేక పరిశోధనలు జరుగుతున్నాయి. గతంలో సైనికులు, ట్యాంకులతో యుద్ధాలు జరిగేవని, ఇప్పుడు డ్రోన్లు, క్షిపణులను ఉపయోగిస్తున్నారని చెప్పారు. ఇది ప్రపంచ డైనమిక్స్‌లో జ్ఞానం ఆధారిత వ్యూహాల వైపు మార్పును సూచిస్తుందని అన్నారు. మనం ఇప్పటికే ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థికవ్యవస్థగా మారాం. ప్రపంచంలో మూడవ అతిపెద్దదిగా మార్చాలనే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ లక్ష్యాన్ని సాధించాలంటే విజ్ఞానం, పరిశోధనలపై దృష్టి సారించాలి. వాటిని అభివృద్ధి చేస్తూనే, అందరి జీవితాలకు అన్వయించేలా విద్యనందించాలి. యువత భవిష్యత్తు దేశ భవిష్యత్తుతో ముడిపడి ఉంది. మనం దిగుమతి చేసుకునే వస్తువులు... వాటిపై పరిశోధనలు నిర్వహించడం, దిగుమతులను తగ్గించడం, ఎగుమతులను పెంచాలని గడ్కరీ పేర్కొన్నారు.

# ఒకే రోజు భారీగా పెరిగిన పసిడి ధర!



ఫెడ్ వడ్డీ రేట్ల తగ్గింపు, ప్రపంచ సంకేతాల మధ్య బంగారం, వెండి ధరలు పెరుగుతూనే ఉన్నాయి. దేశ రాజధాని ఢిల్లీ నగరంలో బంగారం ధర మంగళవారం ఒకే రోజు రూ.2,700 పెరిగి తులానికి రూ.1,18,900 చేరి సరికొత్త గరిష్ట స్థాయికి చేరుకుంది. మరో వైపు యూఎస్ హెచ్1బీ వీసా ఫీజు పెరుగుదల కారణంగా రూపాయి కొత్త కనిష్ఠానికి చేరుకుంది. 22 క్యారెట్ల బంగారం ధర సైతం రూ.2,650 పెరిగి 10 గ్రాములకు రూ.1,18,300 జీవితకాల గరిష్టానికి చేరుకుంది. అదే సమయంలో వెండి సైతం భారీగా పెరిగింది. రూ.3,220 పెరిగి కిలోకు రూ.1,39,600 చేరి ఆల్‌టైమ్ గరిష్ఠ స్థాయికి చేరిందని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ తెలిపింది. యూఎస్ డాలర్‌తో పోలిస్తూ రూపాయి పతనం కావడంతో బంగారం, వెండి ధరలు పెరిగాయని వ్యాపారులు పేర్కొంటున్నారు. డాలర్‌తో పోలిస్తే మంగళవారం రూపాయి 47 పైసలు తగ్గి 88.75 వద్ద కనిష్టానికి చేరుకుంది. హెచ్1బీ వీసాల ఫీజులు భారీగా పెరగడంతో విదేశీ మూలధనం ఉపసంహరించుకుంటున్నారని.. ఇది భారత ఐటీ సేవల ఎగుమతులకు పెద్ద దెబ్బగా నిపుణులు భావిస్తున్నారు. ఇదిలా ఉండగా.. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో అక్టోబర్‌లో డెలివరీ కోసం గోల్డ్ ఫ్యూచర్స్ రూ.520 పెరిగి 10 గ్రాములకు రూ.1,12,750 వద్ద ఆల్ టైమ్ గరిష్ఠ స్థాయికి పెరిగింది. అదే సమయంలో డిసెంబర్ కాంట్రాక్ట్ రూ.530 పెరిగి 10 గ్రాములకు రూ.1,13,750కి చేరుకుంది. ఇది సరికొత్త రికార్డు ధర. ఇక వెండి ధరలు సైతం పెరుగుతూ సరికొత్త జీవనకాల గరిష్ఠానికి పెరిగాయి. డిసెంబర్ డెలివరీ కోసం వెండి ఫ్యూచర్స్ రూ.461 పెరిగి కిలోకు రూ.1,34,016 పెరిగి రికార్డు స్థాయికి చేరుకున్నాయి. వచ్చే ఏడాది మార్చిలో డెలివరీ చేయాల్సిన వెండి ఫ్యూచర్స్ వీజశలో రూ.508 పెరిగి కిలోకు రూ.1,35,397 వద్ద ఆల్ టైమ్ హైకి చేరుకున్నాయి. బులియన్ మార్కెట్‌లో ర్యాలీకి అనేక కారణాలున్నాయని విశ్లేషకులు పేర్కొంటున్నారు. యూఎస్ ఫెడ్ రిజర్వ్ వడ్డీ రేట్లలో కోత ఒకటి. రాబోయే రోజుల్లో మరింత కోత విధించే అవకాశం ఉందని అంచనాలున్నాయి. అదే సమయంలో భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు సైతం ఓ కారణం కాగా.. వివిధ దేశాల సెంట్రల్ బ్యాంకులు సైతం పెద్ద ఎత్తున బంగారం కొంటుండడం కూడా కారణం. బంగారం, వెండి ధరలు తగ్గే సంకేతాలు కనిపించడం లేదని.. బంగారం, వెండి ధరలు కొత్త రికార్డులను చేరుకున్నాయని మెహతా ఈక్విటీస్ లిమిటెడ్ కమోడిటీస్ వైస్ ప్రెసిడెంట్ రాహుల్ కలాంత్రి తెలిపారు. ఫెడ్ రిజర్వ్ వడ్డీ రేట్లలో 25 బేసిస్ పాయింట్ కోత విధించడం.. ఈ సంవత్సరం చివరినాటికి మరింత కోతలు విధించే అవకాశం ఉందన్న అంచనాలు సెంటిమెంట్‌ను బలపరిచాయని కలాంత్రి పేర్కొన్నారు. ప్రపంచ మార్కెట్లలో స్పాట్ గోల్డ్ ఔన్సుకు ఒకశాతం కంటే ఎక్కువ పెరిగి 3,791.10 డాలర్ల వద్ద రికార్డు స్థాయికి చేరుకుంది. స్పాట్ వెండి ఔన్సుకు 0.57 శాతం పెరిగి 44.32 డాలర్ల వద్ద ట్రేడవుతున్నది. హైదరాబాద్‌లో ధరల విషయానికి వస్తే 24 క్యారెట్ల పసిడి రూ.1,15,690 ఉండగా.. 22 క్యారెట్ల పుత్తడి రూ.1,06,050 ధర పలుకుతున్నది. ఇక వెండి రూ.1.50లక్షల వద్ద కొనసాగుతున్నది.

# త్వరలో 350సీసీ సామర్థ్యంతో ట్రయంఫ్ బైకులు




ఇటీవల భారత ప్రభుత్వం జీఎస్టీ సంస్కరణల్లో భాగంగా 350సీసీ బైకులపై పన్ను రేట్లను తగ్గించింది. ఇదే సమయంలో ఆపైన సీసీ సామర్థ్యం ఉన్న బైకులు లగ్జరీ విభాగం కింద 40 శాతం పన్ను విధించింది.దీంతో ప్రముఖ టూవీలర్ తయారీ కంపెనీలు ట్రయంఫ్, కేటీఎం అధిక పన్ను సమస్యను ఎదుర్కొంటున్నాయి. అయితే, ఈ బ్రాండ్ బైకులను భారత మార్కెట్లోకి అందిస్తున్న బజాజ్ పెంచిన పన్ను భారాన్ని తాము భరిస్తామని వెల్లడించింది. అయితే, భవిష్యత్తులో ఈ సమస్యను పరిష్కరించేందుకు బజాజ్ పెద్ద ప్రణాళికలు కలిగి ఉన్నట్టు సమాచారం. కొత్త జీఎస్టీ రేట్ల గురించి ప్రకటన వెలువడిన తర్వాత, బజాజ్ భారత మార్కెట్లో ట్రయంఫ్‌కు చెందిన 400 మోడళ్ల బైకుల 399సీసీ ఇంజిన్‌లో చిన్న వెర్షన్ తీసుకురావాలని భావిస్తున్నట్టు తెలుస్తోంది. జీఎస్టీ పన్నుల ఆధారంగా వీటిని 350సీసీ పరిధిలోకి వచ్చేలా రూపొందించే అవకాశం ఉంది. కొత్త ఇంజిన్ చిన్న బోర్‌తో పనిచేస్తుంది. 40 శాతానికి, 18 శాతానికి మధ్య వ్యత్యాసం అధికంగా ఉండటంతో 350సీసీ కేటగిరీకి సరిపోయేలా కొత్త స్కేల్డ్-డౌన్ ఇంజిన్‌ను అభివృద్ధి చేస్తున్నారు. ప్రస్తుతం 399సీసీ బైకు 40హెచ్‌పీ, 37.5 టార్క్‌తో పనిచేస్తుండగా, కొత్తగా రూపొందించే బైకులో పవర్‌ను 3-5 హెచ్‌పీ తగ్గించవచ్చు. అయితే, టీ4 మోడల్ బైక్ ఇప్పటికే 31హెచ్‌పీ, 36 టార్క్‌తో ఉంది. కాబట్టి ఈ బైక్ ఇంజిన్ సమార్థ్యాన్ని ఎంత మేరకు తగ్గిస్తారనేది ఆసక్తికరం. అధిక పన్నుల సవాళ్లను అధిగమించేందుకు, ఇప్పటికే ఈ కేటగిరీలో అధిక మార్కెట్ వాటా ఉన్న రాయల్ ఎన్‌ఫీల్డ్‌తో పోటీకి కూడా అవకాశం ఉండటంతో బజాజ్ ఆ దిశగా మార్పులు చేయనుంది. ట్రయంఫ్‌తో పాటు కేటీఎం బైకుల్లోనూ ఇదే తరహా మార్పులకు బజాజ్ సిద్ధమవుతోంది.

# ఆస్ట్రేలియాపై వైభవ్ విధ్వంసం.. అత్యధిక సిక్సర్లతో 'ఆల్‌టైమ్ రికార్డు'

# స్పోర్ట్స్

ఐపీఎల్‌లో రెండో వేగవంతమైన శతకంతో చరిత్ర సృష్టించిన వైభవ్ సూర్యవంశీ అంతర్జాతీయంగానూ అదరగొడుతున్నాడు. అండర్ -19 విభాగంలో రెచ్చిపోయి ఆడుతున్న ఈ యంగ్‌స్టర్ మరో రికార్డు బద్దలు కొట్టాడు. ఆస్ట్రేలియాతో జరుగుతున్న యూత్ వన్డేలో మెరుపు హాఫ్ సెంచరీ బాదిన వైభవ్.. అత్యధిక సిక్సర్లతో మరో ఫీట్ సాధించాడు. మాజీ టీమిండియా ప్లేయర్ ఉన్ముక్త్ చంద్ పేరిట ఉన్న రికార్డును తన పేరిట రాసుకున్నాడీ చిచ్చరపిడుగు. ఆస్ట్రేలియా పర్యటనలో తనదైన స్టయిల్లో విధ్వంస రచన చేస్తున్నాడు 14 ఏళ్ల వైభవ్. ఐపీఎల్ 18వ సీజన్ ఫామ్ కొనసాగిస్తూ .. ఇప్పటికే ఈ సిరీస్‌లో రెండు మ్యాచుల్లో 40 ప్లస్ స్కోర్‌తో మెరిశాడు. ఈసారి అతడు ఆసీస్ బౌలర్లకు చుక్కలు చూపిస్తూ అర్ధ శతకంతో చెలరేగాడు.

తుఫాన్ ఇన్నింగ్స్ ఆడిన వైభవ్ 4 ఫోర్లు, 6 సిక్సర్లతో వీరంగం సృష్టించి కంగారూ జట్టుపై మొదటి హాఫ్ సెంచరీ నమోదు చేశాడు. అంతేకాదు యూత్ వన్డేల్లో 41 సిక్సర్లతో ఉన్ముక్త్ చంద్ నెలకొల్పిన ఆల్‌టైమ్ రికార్డును బ్రేక్ చేశాడు. ఉన్ముక్త్ 21 ఇన్నింగ్స్‌ల్లో 38 సిక్సర్లు బాదితే.. ఈ లెఫ్ట్ హ్యాండర్ మాత్రం కేవలం 10 ఇన్నింగ్స్‌ల్లోనే 41 సిక్సర్లు కొట్టాడు. ఆకాశమే హద్దుగా విరుచుకుపడిన ఈ యంగ్ గన్ 70 రన్స్ కొట్టడంతో ప్రత్యర్థికి భారత్ భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది.

**35 బంతుల్లోనే వంద**



పన్నెండేళ్లకే రంజీల్లో అరంగేట్రం చేసిన వైభవ్‌ను మెగా వేలలో రాజస్థాన్ రాయల్స్ సొంతం చేసుకుంది. రూ.1.5 కోట్లకు రాజస్థాన్ శిబిరంలో చేరిన ఈ కుర్రాడు తన బ్యాటింగ్‌ను సానబెట్టుకున్నాడు. కెప్టెన్ సంజూ శాంసన్ గాయపడడంతో లక్నోతో మ్యాచ్‌లో వైభవ్‌కు ఓపెనర్‌గా అవకాశం వచ్చింది. తొలి పోరులోనే 35 పరుగులతో ఆకట్టుకున్న ఈ చిచ్చరపిడుగు.. ఆ తర్వాత గుజరాత్ టైటాన్స్‌పై సెంచరీతో గర్జించాడు. ఐపీఎల్ హిస్టరీలోనే రెండో వేగవంతమైన శతకం నమోదు చేశాడు. బౌలర్ మారినా బంతి గమ్యం స్టాండ్స్‌లోకే అన్నట్టు చెలరేగిన వైభవ్.. 35 బంతుల్లోనే వందతో జైపూర్ ప్రేక్షకులకు సెల్యూట్ చేశాడు. అతడి విధ్వంసక ఇన్నింగ్స్‌లో 7 ఫోర్లు, 11 సిక్సర్లు ఉండడం విశేషం.

## అమెరికా క్రికెట్ సభ్యత్వంపై సస్పెన్షన్ విధించిన ఐసీసీ



**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ క్రికెట్ మండలి కీలక నిర్ణయం తీసుకున్నది. అమెరికా క్రికెట్ సభ్యత్వాన్ని సస్పెన్షన్‌లో పెట్టింది. తక్షణమే తన నిర్ణయాన్ని అమలులోకి తెచ్చింది. గత ఏడాది కాలం నుంచి స్టేక్‌హోల్డర్స్‌తో నిర్వహించిన సమీక్ష ఆధారంగా ఐసీసీ ఈ నిర్ణయం తీసుకున్నది. ఐసీసీ సభ్య దేశంగా యూఎస్ఏ క్రికెట్ వరుసగా ఉల్లంఘనలకు పాల్పడుతున్నట్లు ఐసీసీ తన స్టేట్మెంట్‌లో పేర్కొన్నది. 2028లో లాస్ ఏంజిల్స్‌లో జరగనున్న ఒలింపిక్స్‌లో క్రికెట్‌కు ప్రవేశం కల్పించాలన్న ఉద్దేశంతో ఐసీసీ ఉన్నది. కానీ ఐసీసీ నియమావళిని అమెరికా క్రికెట్ సంఘం పదేపదే ఉల్లంఘిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో యూఎస్ఏ క్రికెట్‌పై సస్పెన్షన్ విధిస్తున్నట్లు ఐసీసీ చెప్పింది. బోర్డు సభ్యుల మీటింగ్‌లో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. క్రికెట్ ఆట దీర్ఘకాలిక ప్రయోజనాల కోసం ఈ నిర్ణయం తప్పలేదని ఐసీసీ పేర్కొన్నది. అయితే ఐసీసీ ఈవెంట్లలో అమెరికా జాతీయ జట్టు పాల్గొనే హక్కు ఉన్నట్లు ఐసీసీ బోర్డు చెప్పింది.

## నిప్పులు చెరిగిన భారత బౌలర్లు.. బ్యాటింగ్‌లో తడబడినా..!



ఆస్ట్రేలియా-ఏతో జరుగుతున్న రెండో అనధికారిక టెస్ట్ మ్యాచ్‌లో భారత-ఏ బౌలర్లు చెలరేగిపోయారు. అంతకుముందు బ్యాటింగ్‌లో తడబడినా, బౌలింగ్‌లో మాత్రం చెలరేగిపోయారు. తొలి ఇన్నింగ్స్‌లో 194 పరుగులకే ఆలౌటై, ప్రత్యర్థికి 226 పరుగుల భారీ ఆధిక్యాన్ని కట్టబెట్టినా.. రెండో ఇన్నింగ్స్‌లో ఆసీస్‌కు చుక్కలు చూపించారు. రెండో రోజు చివర్లో బౌలింగ్‌కు దిగి కేవలం 7.5 ఓవర్లలో ముగ్గురు ఆసీస్ బ్యాటర్లను పెవిలియన్‌కు పంపారు. 3 పరుగుల వద్దనే ఓపెనర్ల పని పట్టి, మరో 13 పరుగుల తర్వాత నాలుగో నంబర్ ఆటగాడిని ఔట్ చేశారు. ఫామ్‌లో ఉన్న సామ్ కొన్‌స్టాస్‌ను (3) గుర్నూర్ బ్రార్.. మరో ఓపెనర్ క్యాంప్‌బెల్ కెల్లావేను (0) సిరాజ్ ఒలివర్ పీక్‌ను (1) మానవ్ సుతార్ ఔట్ చేశారు. ఫలితంగా ఆసీస్ రెండో రోజు ఆట ముగిసే సమయానికి 16 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం కలుపుకొని ఆ జట్టు లీడ్ 242 పరుగులుగా ఉంది. కెప్టెన్ నాథన్ మెక్‌స్వీని (11) క్రీజ్‌లో ఉన్నాడు. అంతకుముందు భారత్ తొలి ఇన్నింగ్స్‌లో తడబడింది. ఆసీస్ సాధించిన 420 పరుగుల భారీ స్కోర్‌కు బదులిచ్చే క్రమంలో 194 పరుగులకే ఆలౌటైంది. సాయి సుదర్శన్ (%ఖుఱ ాబుసష్త్రుతీయిఖఅ%) (75) ఒక్కడే ఒంటరిపోరాటం చేశాడు. ఎన్ జగదీసన్ (38), ఆయుశ్ బదోని (21), ప్రసిద్ధ్ కృష్ణ (16 రిటైర్డ్ హర్ట్), కేఎల్ రాహుల్(%ఖూ ఝప్త్రబశ్రీ%) (11) రెండంకెల స్కోర్లు చేశారు. ?ఆసీస్ బౌలర్లలో థార్న్‌టన్ 4 వికెట్లు తీసి టీమిండియాను దెబ్బకొట్టాడు. మర్ఫీ 2, సదర్‌ల్యాండ్, రొచ్చిక్కియోలీ, కన్నోల్లీ తలో వికెట్ తీశారు. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆసీస్.. మెక్‌స్వీనీ (74), జాక్ ఎడ్వర్డ్స్ (88), మర్ఫీ (76) అర్ధ సెంచరీలతో రాణించడంతో భారీ స్కోర్ చేసింది. భారత బౌలర్లలో మానవ్ సుతార్ 5 వికెట్ల ప్రదర్శన నమోదు చేశాడు. గుర్నూర్ బ్రార్ 3, సిరాజ్, ప్రసిద్ధ్ తలో వికెట్ తీశారు. కాగా, రెండు మ్యాచ్‌ల అనధికారిక టెస్ట్ సిరీస్, 3 మ్యాచ్‌ల అనధికారిక? వన్డే సిరీస్‌ల కోసం ఆస్ట్రేలియా-ఏ జట్టు భారత్‌లో పర్యటిస్తుంది. ఈ పర్యటనలో ఇదివరకే తొలి టెస్ట్ మ్యాచ్ పూర్తి కాగా.. ఆ మ్యాచ్ డ్రాగా ముగిసింది.

# నాగార్జున 100వ సినిమా డైరెక్టర్ ఇతడే.. అప్పుడే రిలీజ్ ప్లాన్ కూడా..?



ఈ ఏడాది కుబేర, కూలీ సినిమాలతో సూపర్ హిట్స్ అందుకున్నాడు టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగార్జున. నాగ్ ఇటీవలే కూలీ సినిమాతో సిల్వర్ స్క్రీన్‌పై మెరిసిన విషయం తెలిసిందే. ఇక నాగార్జున కెరీర్‌లో ల్యాండ్ మార్క్ సినిమాగా నిలిచిపోయే 100వ ప్రాజెక్ట్‌పై కొత్త అప్‌డేట్ ఎప్పుడెప్పుడొస్తుందా..? అని మూవీ లవర్స్‌తోపాటు అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. వారి కోసం నాగ్ వందో సినిమాకు సంబంధించిన క్రేజీ వార్త ఒకటి తెరపైకి వచ్చింది. ఈ చిత్రాన్ని తమిళ దర్శకుడు రా కార్తీక్ (%=ఝ ఖుతీష్ట్రఱఎ%) డైరెక్ట్ చేయబోతున్నాడట. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన చేయబోతున్నారని ఇన్‌సైడ్ టాక్. అంతేకాదు ఈ మూవీని నాగార్జున 2026 మే నెలలో సమ్మర్ కానుకగా అభిమానుల ముందుకు తీసుకురావాలని ఫిక్స్ అయినట్టు సమాచారం. రాబోయే రోజుల్లో నాగ్ 100 సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలపై స్పష్టత రానుంది. యూనిక్ స్టోరీ టెల్లింగ్, థ్రిల్లింగ్ కథనాలతో తనదైన మార్క్ చూపించే రా కార్తీక్ నాగార్జున కెరీర్ మైల్‌స్టోన్ సినిమాకు దర్శకత్వం వహించబోతున్నాడన్న వార్త ఇప్పుడు ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. ఇంతకీ రా కార్తీక్ నాగ్ కోసం ఎలాంటి కథను సిద్ధం చేశాడు. కూలీలో తొలిసారి నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో నటించిన నాగార్జున మరి రా కార్తీక్‌తో ఎలాంటి కథ చేయబోతున్నాడన్నది అందరిలో ఉత్కంఠ నెలకొంది.

# ఆ మాట నేనెప్పుడూ అనలేదు




మలయాళ యంగ్ బ్యూటీ కళ్యాణి ప్రియదర్శన్ ఇటీవల 'కొత్త లోకా' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ నిర్మాణంలో వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తోంది. సూపర్ హిట్‌గా నిలవడంతో పాటు కళ్యాణి మొట్టమొదటి ఫీమేల్ సూపర్ హీరోగా పేరు దక్కించుకుంది. అలాగే భారీ కలెక్షన్లు రాబడుతూ థియేటర్స్‌లో సక్సెస్‌ఫుల్‌గా కొనసాగుతోంది. ఈక్రమంలో.. కళ్యాణి ప్రియదర్శన్ వరుస ఇంటర్వ్యూలో పాల్గొంటూ పలు కామెంట్స్ చేస్తోంది. ఇక ఇటీవల ఆమె "ఎంతో ఆస్తి ఉన్నప్పటికీ జీవితం విలువ తెలియాలన్న ఉద్దేశ్యంతో మా తల్లిదండ్రులు తనను తన తమ్ముడిని చిన్నతనంలో వియత్నాంలోని ఓ అనాథాశ్రమంలో ఉంచారని.. అక్కడ అనాథ పిల్లలతో కలిసి ఉంటూ వాళ్లు తినే ఆహారమే తిన్నామని అనడం గమనార్హం. నేలపైనే పడుకున్నాం. ఆ అనుభవం జీవితం విలువ ఏంటో నేర్పించింది అని చెప్పుకొచ్చినట్లు తెలుస్తోంది. ఇక ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ అవుతున్నాయి. ఈ విషయం కాస్త కళ్యాణి ప్రియదర్శన్ కంట పడటంతో ఈ అమ్మడు స్పందించి ట్విస్ట్ ఇచ్చింది. ఈ విషయంపై క్లారిటీ ఇస్తూ కీలక విజ్ఞప్తి చేసింది. "ఈ మాట నేనెప్పుడూ అనలేదు. దయచేసి ఇలాంటి అసత్య ప్రచారాలు చేయడం ఆపండి. అసలు నేను అన్నానా లేదా? అనే విషయం తెలుసుకోకుండా తప్పుడు వార్తలు సృష్టిస్తున్నారు. ఇవన్నీ ఫేక్ నమ్మకండి. దయచేసి మీడియా వారు వార్తలు రాసేముందు నిజమా కాదా? అని ధృవీకరించుకోండి. ఈ తప్పుడు వార్తల వల్ల నా కుటుంబ సభ్యులు బాధపడుతున్నారు" అని చెప్పుకొచ్చింది.

# మిరాయ్ టీం సంచలన నిర్ణయం



పవన్ కళ్యాణ్ అభిమానులకు శుభవార్త. 'పవర్ స్టార్' నటించిన 'ఓజీ' సినిమా విడుదల నేపథ్యంలో, తేజ సజ్జా నటించిన 'మిరాయ్' సినిమా నిర్మాణ బృందం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతున్న 'మిరాయ్' సినిమాను గురువారం నాడు ప్రదర్శించకుండా, ఆ స్క్రీన్లను పవన్ కళ్యాణ్ 'ఓజీ' సినిమాకు కేటాయించారు. ఇది తెలుగు చలనచిత్ర పరిశ్రమలో ఆరోగ్యకరమైన పోటీకి ఉదాహరణగా నిలుస్తోంది. సెప్టెంబర్ 12న విడుదలైన 'మిరాయ్', ఇప్పటికీ అనేక థియేటర్లలో హౌస్‌ఫుల్ కలెక్షన్లతో దూసుకుపోతోంది. ఈ సినిమా ఇప్పటికే రూ. 150 కోట్ల మార్క్‌ను దాటే దిశగా సాగుతోంది. పవన్ కళ్యాణ్ 'ఓజీ' విడుదల రోజు అయిన గురువారం నాడు, తమ సినిమాను ప్రదర్శించకుండా అన్ని థియేటర్ల స్క్రీన్లను 'ఓజీ' సినిమాకు కేటాయించాలని 'మిరాయ్' టీం నిర్ణయించుకుంది. శుక్రవారం నుంచి యథావిధిగా 'మిరాయ్' ప్రదర్శనలు కొనసాగుతాయి. పవన్ కళ్యాణ్ మీద గౌరవంతో తీసుకున్న ఈ నిర్ణయంపై 'మిరాయ్' టీంకు సినీ వర్గాల నుంచి, ప్రేక్షకుల నుంచి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. సాధారణంగా, పెద్ద సినిమాలు విడుదలైనప్పుడు చిన్న సినిమాల ప్రదర్శనలు నిలిచిపోవడం సహజం. కానీ, మంచి వసూళ్లు సాధిస్తున్న ఒక సినిమా స్వచ్ఛందంగా మరో సినిమా కోసం వైదొలగడం ఒక అరుదైన, ప్రశంసనీయమైన చర్య. ఇది సినిమా పరిశ్రమలో మంచి వాతావరణాన్ని ప్రోత్సహిస్తుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. 'మిరాయ్' సినిమా విజయవంతంగా నడుస్తున్న ఈ సమయంలో, ప్రేక్షకులను మరింత ఆకట్టుకోవడానికి ఇటీవలే 'వైబ్ ఉంది' అనే పాటను కూడా సినిమాలో జతచేశారు. ఈ కొత్త పాటతో సినిమాకు మరింత బలం చేకూరిందని చెప్పవచ్చు.



# బన్నీ మాత్రమే నన్ను ఎంకరేజ్ చేశాడు



తమన్నా.. దాదాపు ఇరవై ఏళ్లుగా సినిమాలు చేస్తూనే ఉంది. కుర్రహీరోయిన్లు వస్తున్నా వాళ్లకి పోటీగా హీరోయిన్, స్పెషల్ సాంగ్స్ చేస్తూ రెండు చేతులా సంపాదిస్తోంది. అయితే తాను ఇప్పుడు ఇలా ఉండటానికి అల్లు అర్జున్ కూడా ఓ కారణం అని చెప్పుకొచ్చింది. రీసెంట్‌గా 'డూ యూ వాన్నా పార్ట్‌నర్' అనే వెబ్ సిరీస్?లో లీడ్ రోల్ చేసింది. దీని ప్రమోషన్స్ కోసం ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ బన్నీ గురించి ఆసక్తికర విషయాన్ని చెప్పుకొచ్చింది. 'అప్పట్లో తెలుగు, తమిళంలో అన్ని రకాల కమర్షియల్ సినిమాలు చేశాను. ప్రతి దానిలోనూ నాలుగైదు సాంగ్స్ ఉండేవి. కానీ అల్లు అర్జున్ మాత్రమే 'బద్రీనాథ్' కోసం నేను కూడా తనతో పాటు సరిసమానంగా డ్యాన్స్ చేయాలని ప్రోత్సాహించాడు. ఫ్లోర్ మూమెంట్స్ నేను కూడా చేస్తానని చెప్పి దర్శకుడిని ఒప్పించి తొలి అవకాశమిచ్చాడు. ఈ మూవీ రిలీజైన తర్వాత నాకు డ్యాన్స్ చేసే ఛాన్సులు చాలా వచ్చాయి. స్పెషల్ నంబర్స్‌కి పాపులర్ అయ్యాను' అని తమన్నా చెప్పుకొచ్చింది. తమన్నా చెప్పింది చూస్తుంటే నిజమే అనిపిస్తుంది. ఎందుకంటే గత కొన్నేళ్లలో బాలీవుడ్?లో హిట్ స్పెషల్ సాంగ్స్ ఈమె కనిపించింది. 'ఆజ్ కీ రాత్', నషా, స్పింగ్ జరా, గఫూర్.. ఇలా తదితర పాటల్లో ఓవైపు గ్లామర్ చూపిస్తూ మరోవైపు తన అందచందాలతో అందరినీ మంత్రముగ్ధుల్ని చేసింది. అలానే అ?ల్లు అర్జున్ ఇప్పుడు పాన్ ఇండియా స్టార్ కావడం చూస్తుంటే చాలా ఆనందంగా ఉందని చెప్పింది.
తమన్నా వ్యక్తిగత విషయానికొస్తే ప్రస్తుతం ఈమె వయసు 35 ఏళ్లు. వయసు పెరుగుతున్నా సరే ఈమెకు అవకాశాలు వరసగా వస్తూనే ఉన్నాయి. అలానే మొన్నమొన్నటివరకు నటుడు విజయ్ వర్మతో డేటింగ్ చేసింది. పెళ్లి కూడా చేసుకుంటారేమోనని అందరూ అనుకున్నారు. కానీ వీళ్లిద్దరూ బ్రేకప్ చెప్పేసుకున్నారు.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com